

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-9-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 239 పేజీలు: 8+16 వెల: 6.50



'ముడా' స్కాంపై విచారణకు ప్రత్యేక కోర్టు ఆదేశం

పూరీ జగన్నాథ ఆలయంలో నెయ్యి నాణ్యతపై పరిశీలన 5


## తెలంగాణలో కొత్త ఇంధన పాలసీ

35 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం



**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణలో త్వరలోనే కొత్త నూతన ఇంధన విధానం అమల్లోకి రానుంది. దీనికి సంబంధించి ఇప్పటికే కసరత్తు దాదాపు పూర్తికావచ్చింది. రాష్ట్రంలో పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుకు జాతీయ జల విద్యుత్ సంస్థ సహకరించేందుకు ముందుకు వచ్చినట్లు ఇంధన శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.
ఇదే సమయంలో రాష్ట్రంలో హరిత ఇంధన ఉత్పత్తికి అపార అవకాశాలు ఉన్నాయని ఇటీవల ఇంధన శాఖ చేపట్టిన అధ్యనం ద్వారా వెల్లడైంది. రాష్ట్రాల వారీగా సౌర, పవన విద్యుత్‌తో పాటు, పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టుల ద్వారాను ఉత్పత్తి సామర్థ్యాఇన్న పరిశీలించి ఎంఎస్ఆర్ఈ కీలక వివరాలు సేకరించింది. ఈ అధ్యయనం ప్రకారం తెలంగాణలో రోజు వారీ 35100 మెగావాట్ల హరిత ఇంధనం ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉన్నప్పటికీ, ప్రస్తుతం స్థాపిత విద్యుత్ ప్లాంట్ల ద్వారా కేవలం 6,200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని అందులో వెల్లడించింది. దేశంలో 2030 నాటికి హరిత ఇంధన సామర్థ్యాన్ని 500 గిగావాట్లకు చేరువ చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పత్తి పెంపు కోం పలు కేంద్ర పథకాలు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం సాధారణంగా రోజువారీ విద్యుత్ డిమాండ్ 15,747 మెగావాట్లుగా ఉంది. హరిత ఇంధనాన్ని పూర్తిగా వినియోగించినట్లయితే ఈ డిమాండ్ కంటే రెట్టింపు స్థాయిలో విద్యుత్ ఉత్పత్త చేయవచ్చని అంచనా. 2024-25 ఆర్థిక సంవత్సరంలో హరిత ఇంధన ఉత్పత్తిని పెంచే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలను అందిస్తోంది.

# మరో 35 వేల ఉద్యోగాలు

### విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ప్రభుత్వ బాధ్యత

### వచ్చే యేడాది నుంచి డిగ్రీ, ఇంజినీరింగ్‌లో ఇంటర్న్‌షిప్

### 38 కాలేజీల్లో స్కిల్ ప్రోగ్రాం ప్రారంభించిన సిఎం రేవంత్

### రూ.2.5 కోట్ల చెక్ అందించిన ఎక్విప్ సంస్థ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు25:** ప్రపంచానికి నైపుణ్యమున్న యువతను అందించాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చటంతో పాటు... నైపుణ్యాల అభివృద్ధి చిరునామాగా తీర్చిదిద్దుతామని అన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగపడే సాంకేతిక నైపుణ్యాలు నేర్పించే గమ్యస్థానంగా హైదరాబాద్‌ను విశ్వవేదికపై నిలబెట్టేందుకు అందరి సహకారం కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. తెలంగాణలో గత పదేండ్లలో నిరుద్యోగం పెరిగిందని, గత పదేండ్లలో నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభించలేదని అన్నారు. టిఎస్పీఎస్సీ వెబ్‌సైట్లోనే 30లక్షల మంది నమోదు చేసుకున్నారని, రాష్ట్రంలో దాదాపు 50లక్షల మంది నిరుద్యోగులు వీధన పడే పరిస్థితి వచ్చిందన్నారు.అందుకే రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్య తీవ్రతను ప్రజా ప్రభుత్వం గుర్తించిందని,తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చామన్నారు. డిఎస్సీ,గ్రూప్1,గ్రూప్2, గ్రూప్3 తదితర ఉద్యోగాలన్నీ కలిపి మరో 35వేల ఖాళీల భర్తీ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతుందని చెప్పారు. రాబోయే రెండు,మూడు నెలల్లో మరో 35వేల ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని చెప్పారు. బుధవారం మాసబ్ ట్యాంక్ జెఎన్టీయు ఆడిటోరియంలో రాష్ట్రంలోని 38 కాలేజీల్లో బిఎఫ్ఎస్ఐ నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యమున్న యువతను తయారు చేసి... ఉపాధికి భద్రత కల్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే బిఎఫ్ఎస్ఐ ప్రతినిధులతో చర్చలు జరిపామని,వారు ఇచ్చిన ప్రతిపాదనలతో ఈ >>2



బుధవారం హైదరాబాద్‌లోని జెఎన్‌టియు ఆడిటోరియంలో విద్యార్థుల ఎక్విప్ స్కిల్ పోర్టల్‌ను ఆవిష్కరించిన సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి శ్రీధర్‌బాబు

## దసరాకు 'ఇందిరమ్మ' కమిటీలు

### విధివిధానాలు రూపొందించండి: సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు25:** దసరా పండుగ నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. గ్రామ,వార్డు,మండల, పట్టణ, నియోజక వర్గ,జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటుకు విధివిధానాలు ఒకటి,రెండు రోజుల్లో రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని ముఖ్యమంత్రి >>2



బుధవారం అమెరికాలోని లాస్ వేగాస్ కన్వెన్షన్ సెంటర్‌లో అంతర్జాతీయ మైన్ ఎక్స్‌పో-2024లో పారిశ్రామిక వేత్తలతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

## నాలుగో నగరానికి చేయూత ఇవ్వండి

### అమెరికా పారిశ్రామికవేత్తలు, వాణిజ్య సంస్థలను కోరిన డి.సిఎం భట్టి

### అంతర్జాతీయ మైన్ ఎక్స్‌పో-2024ను సందర్శించిన డిప్యూటీ సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు25:** రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో,ఫోర్త్ సిటీ నిర్మాణంలో,ఎదుగుదలలో పాలుపంచుకోవాలని అమెరికన్ పరిశ్రమలు, వ్యాపార సంస్థలకు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం,ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. అమెరికాలోని లాస్ వేగాస్ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రారంభమైన అంతర్జాతీయ మైన్ ఎక్స్‌పో-2024 ప్రదర్శనలో ఆయన పాల్గొన్నారు. అనంతరం పలు అమెరికన్ కంపెనీల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. అ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత దేశంలో పరిశ్రమల స్థాపనకు,పెట్టుబడులకు, వ్యాపారాలకు హైదరాబాద్ అత్యంత అనువైన ప్రాంతమని, తెలంగాణ ఆర్థిక ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ఖనిజ పరిశ్రమాభివృద్ధికి దోహదపడాలని,దీనికి అనుబంధ పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఖనిజాలను రక్షణతో మంచి >>7



## పార్కుల కబ్జాపై సమగ్ర సర్వే

### అధికారులకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశం

**హైదరాబాద్, సెప్టెంబరు 25,ప్రభాతవార్త:** ప్రభుత్వ భూములే కాదు..పార్కు స్థలాలను కాపాడే పనిలో హైడ్రా నిమగ్నమైంది. అమీన్‌పూర్ పున్సిపాలిటీ పరిధిలోని హెచ్ఎండీఏ అనుమతులిచ్చిన లేఅవుట్లలో పార్కుల కబ్జాపై ఫిర్యాదులు అందడంతో సమగ్ర సర్వేకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశించారు. ఈక్రమంలోనే అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 152,153, హుడాఅనుమతి పొందిన వెంకటరమణా కాలనీలో పార్కుల స్థలాల కబ్జాపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించింది. బుధవారం సర్వే నిర్వహించింది. హైడ్రా అధికారులతో పాటు >>2

## పాలమూరు - రంగారెడ్డి నాలుగేళ్లలో రెడీ

### రూ.27,500 కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకూ నీళ్లివ్వని గత ప్రభుత్వం

### ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టుల పూర్తితో 12 లక్షల ఎకరాలకు నీళ్లిస్తాం: భారీ నీటిపారుదల మంత్రి ఉత్తమ్



బుధవారం వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి శంకసముద్రాన్ని పరిశీలిస్తున్న మంత్రులు ఉత్తమ్, జూపల్లి తదితరులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** గత ప్రభుత్వ హయాంలో పాలమూరు - రంగారెడ్డిపై రూ. 27,500కోట్లు ఖర్చుచేసి ఒక ఎకరాకు సైతం నీళ్లు ఇవ్వలేదని, పాలమూరు - రంగారెడ్డికి నీటి వాటాను సైతం సాధించలేకపోయారని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. దశాబ్దాలుగా వెనుకబడిన వలసలకు పేరుగాంచిన ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులన్నింటిని ఈ శాసనసభ కాలంలోనే పూర్తి చేసి రూ.12 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని చెప్పారు. ఒకరోజు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టు పరిశీలన, సమీక్షల >>2



## ఖజానాపై అంత భారం లెక్కలేదా?

### కాళేశ్వరం అకౌంట్స్ అధికారులపై జస్టిస్ పిసి ఘోష్ ఆగ్రహం

### ప్రాజెక్టు వైఫల్యాలకు ఎవరు బాధ్యత వహిస్తారని జస్టిస్ ప్రశ్న

**హైదరాబాద్, సెప్టెంబరు 25,ప్రభాతవార్త:** కాళేశ్వరం వైఫల్యాలకు ఎవరు బాధ్యత వహిస్తారు ఖజాపై అంతభారం పడుతుంటే పట్టింపు లేదా అంటూ జస్టిస్ పిసిఘోష్ అకౌంట్స్ అధికారులను గద్దించారు. కాళేశ్వరం కార్పొరేషన్ జనరల్ అకౌంట్స్ అధికారులు జస్టిస్ పిసిఘోష్ కమీషన్ బహిరంగ విచారణకు హాజరై అత్యంత చతురతో కూడిన సమాధానాలు ఇచ్చారు. కాళేశ్వరం కార్పొరేషన్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకట అప్పారావు,ఇరిగేషన్ డిపార్టుమెంట్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ పద్మావతి, డైరెక్టర్ ఆఫ్ వర్క్స్ అకౌంట్ చీఫ్ ఫణి భూషణ్ శర్మను జస్టిస్ పిసిఘోష్ ప్రశ్నించారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఎలా లోన్ తీసుకొంటుందని వెంకట అప్పారావును పద్మావతిని జస్టిస్ అడుగా చీఫ్ సెక్రటరీ ఆదేశాలకు అనుగుణంగా కార్పొరేషన్ బోర్డు ఆమోదంతో లోన్‌లు తీసుకుంటామని సమాధానం ఇచ్చారు. తీసుకున్నారుణాలతో ఏవైనా ఆస్తులును సృష్టించారా అని జస్టిస్ అడిగిన ప్రశ్నంకు ఏలాంటిఆదాయం ఇప్పటి వరకురాలేదని ఆస్తులు సృష్టించలేదని సమాధానంఇచ్చారు. నిధుల సేకరణ, బిల్లుల చెల్లింపులు, కాళేశ్వరం ప్రాజెక్టు బడ్జెట్ ప్రిపరేషన్ అంశాలపై అధికారులను ప్రశ్నించారు. కాలేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు, సిబ్బందిజీతాలు ఎవరు చెల్లిస్తారని ప్రశ్నించగా చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకట అప్పారావు కాళేశ్వరం కార్పొరేషన్ కు అప్పుల రూపంలో వచ్చి నిధులు బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లుగా >>2


షాద్‌నగర్‌లో హైడ్రా తరహా కూల్చివేతలు 3




## బ్యాంకులు లబోదిబో!

### హైడ్రా కూల్చివేతలతో వందల కోట్ల రుణాలు ఆవిరి!

### వసూలు కావాల్సిన బకాయిలు రూ. రెండు వేల కోట్లు పైనే

### ముందు ముందు బ్యాంకులకు మరింత నష్టం వాటిల్లే అవకాశం

### కేంద్రం, ఆర్‌బిఐకి లేఖ రాయనున్న యాజమాన్యాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** హెచ్ఎండిఎ పరిధిలో చెరువులు, నాలాలను ఆక్రమించి చేబట్టిన నిర్మాణలను కొత్తగా ఏర్పాటైన హైడ్రా వరుసగా కూల్చి వేస్తుండడం జాతీయ, ప్రైవేటు బ్యాంకులను గుండెలు బాదుకునేలా చేయసాగాయి. హైడ్రా కూలుస్తున్న నిర్మాణాలలో అనేక భవనాలకు జాతీయ, ప్రైవేటు బ్యాంకులు, ఆర్థిక సంస్థలు వందల కోట్ల రూపాయల రుణాలు ఇవ్వడం, ఈ రుణాల తాలూకు కిస్తుల్లో అనేకం సవ్యంగా వసూలు అవుతుండగా, రుణాలు ఎగ్గొటిన ఆస్తులను ఆ యా బ్యాంకులు, ప్రైవేటు సంస్థలు జప్తు చేసి, తమ స్వాధీనంలో వుంచుకోగా ఇప్పుడు వున్నట్లుండి ఇవన్నీ నేలమట్టం కావడం బ్యాంకింగ్ రంగాన్ని ఒక్కసారిగా షాక్‌కు గురిచేయసాగింది. కూల్చివేసిన నిర్మాణాలకు ఆయా బ్యాంకులు, ప్రైవేటు సంస్థలు ఇచ్చిన రుణాల వసూళ్లు ఇక అంతే సంగతులని, వాటి యజమానులు నయాపైసా కూడా చెల్లించే పరిస్థితుల్లో లేరని బ్యాంకింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో హైడ్రా కూల్చివేసిన నిర్మాణాల వల్ల తమకు జరిగిన రుణాల తాలూకు న ష్టాల వివరాలను బ్యాంకింగ్ విజిలెన్స్ విభాగం ఆరా తీయసాగింది. విశ్వసనీయ సమాచారం మేరకు ఈ నష్టం రెండు వేల కోట్ల రూపాయల పైమాటేనని తెలుస్తోంది. హైడ్రా కూల్చివేతలు రానున్న రోజుల్లో కూడా కొనసాగనుండడంతో ఈ నష్టం మరింత పెరిగే వీలుందని తెలుస్తోంది. హైడ్రా... ఇప్పుడు తెలంగాణలో ఎక్కడ చూసినా దీని పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఎవరిని కలిసినా దీని గురించే చర్చ జరుగుతోంది. చెరువులు, నాలాల ఆక్రమ ణలకు పూర్వ వైభవం తెచ్చేందుకు అక్కడి నిర్మాణలను కూల్చివేస్తున్న హైడ్రా ఈ క్రమంలో వందల సంఖ్యలో భవనాలను నేలమట్టం >>2

## చెరువునే మింగిన తిమింగలాలు!

### వెయ్యి కోట్ల శిఖం భూమికి రెక్కలు

### నీరు నిలిచిన చోటే భారీ భవనాలు

### మోటార్లతో నీటిని తోడుతూ నిర్మాణాలు

### పది నుంచి 20 కోట్లకు అమ్మకాలు

### హైకోర్టుకు స్థలమిచ్చిన చోటే అక్రమాలు

### అక్రమార్కులతో అంటకాగుతున్న అధికారులు



చెరువు శిఖం స్థలంలో నింపిన మట్టిపై విల్లాలు నిర్మిస్తున్న దృశ్యం

**ప్రభాతవార్త, సైబరాబాద్ ప్రతినిధి:** చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు చెరువు పేరు చెప్పి విల్లాలు, అపార్టుమెంట్లు అమ్ముకుంటూ చివరకు ఆ చెరువునే దిగమింగుతున్నారు రెండు బడా నిర్మాణ సంస్థల అధిపతులు.. దత్తత పేరుతో చెరువును ధారాదత్తం చేసుకొని తమ వ్యాపారానికి కాసులు కురిపించే కల్పవృక్షంగా మార్చుకున్నారు.. ఒకటికాదు రెండుకాదు దాదాపు వెయ్యికోట్ల రూపాయల విలువైన 20 ఎకరాల శిఖం భూమిని దిగమింగి చెరువులోనే విల్లాలు, అపార్టుమెంట్లు నిర్మిస్తున్నారు.. ఇన్ని అక్రమాలు చేస్తున్నవారితో ఇరిగేషన్‌శాఖ అధికారులు అంటకాగుతుండగా ప్రేమావతిపేట పెద్దచెరువులో తవ్వేకొద్దీ కొత్తనిజాలు బయటకు వస్తున్నాయి. హైదరాబాద్ నగరంలోనే అత్యంత >>2



నిర్మాణాలు చేపడుతుండగా వస్తున్న నీటిని చెరువులోకి వదులుతున్న వైనం

# చెరువునే మింగిన తిమింగలాలు!

>> సుందరమైనదిగా పేరొందిన దుర్గం చెరువుకే తలదన్నేలా ఉన్న ఈచెరువుకు అందమే శాపంగా పరిణమించింది. మూడువైపులా కొండగుట్టలు వున్నవి చెట్లతో అలరారే ఈచెరువును సైతం వదలని అక్రమార్కులు దాని ఉనికికే లేకుండా చేస్తున్నారు. రాజేంద్రనగర్ మండలంలోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీని ఆనుకొని 98 ఎకరాల విస్తీర్ణంతో ఉన్న ప్రేమావతిపేట పెద్దచెరువు తిమింగళాలంటి రెండు బడా నిర్మాణ సంస్థలు బలితీసుకుంటున్నాయి. దత్తత పేరిట నిర్మాణ సంస్థలకే అక్రమంగా చెరువునుఅప్పగించి గతప్రభుత్వం చేతులుదులుపుకుంటే అప్పటి తప్పులకు తమదా బాధ్యత అన్నట్లుగా ఇప్పటి అధికారులు మాట్లాడుతున్నారు. చెరువునోట్లో మట్టిగొట్టి ఇక్కడచేసిన లేఅవుట్లకు అనుకూలంగానే కోఆర్డినేట్లను మార్చి తామూసైతం తప్పువేమి తినలేదని నిరూపించుకున్నారు. ఈచెరువ పక్కనేవున్న వంద ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ హైకోర్టు నిర్మాణానికి కేటాయించగా మరికొన్ని రోజుల్లో హైకోర్టు సాక్షిగానే ఈచెరువు అంతర్ధానమయ్యే పరిస్థితి నెలకొంది.

**బడాబాబులకోసం ప్రభుత్వ భూమినే బలిచేశారు**

చెరువుకు పడమటివైపు ప్రేమావతిపేట సర్వేనెంబరు 91లో 320 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా సదరు స్థలాన్ని గతంలో ప్రభుత్వం (గ్రేహౌండ్స్)వారి శిక్షణకోసం అప్పగించింది. ఇక్కడే తమ హస్తలాఘవం చూపించిన ఇరిగేషన్ శాఖ అధికారులు కోఆర్డినేట్లను పూర్తిగా ప్రభుత్వభూమిలోకే జరిపి తూర్పువైపు ఉన్న శిఖం భూమికి పచ్చజెండా ఊపారు. వీరి అండతోనే సదరు బడా నిర్మాణసంస్థలు చెరువులోనే లక్షలది క్యూబిక్‌మీటర్ల మట్టినింపి దానిపైనే విల్లాలు, అపార్టుమెంట్లు నిర్మిస్తున్నారు. చెరువుపేరు చెప్పి 21 అంతస్తుల్లో 14టవర్ల అపార్ట్‌మెంట్లు వందకు పైగా విల్లాల నిర్మిస్తూ వేలకోట్ల వ్యాపారం చేసుకుంటున్న రియల్టర్లు చివరకు చెరువును సైతం వదలకుండా అందులోనే అతిపెద్ద విల్లాలను నిర్మిస్తున్నారు. ఇరిగేషన్‌శాఖ మ్యాపుల ఆధారంగానే హైడ్రా అధికారులు చెరువుల్లో నిర్మాణాలను తొలగిస్తుండగా వారిని తప్పుదోవపట్టించేందుకే ఈనెల 3వ తేదీన హెచ్ఎండిఏ వెబ్‌సైట్‌లో ఇరిగేషన్‌శాఖ తాము ఇష్టానుసారంగా తయారుచేసుకున్న ఎఫ్‌టిఎల్ మ్యాప్‌ను అప్‌లోడ్ చేసింది. పడమటివైపు ఉన్న ప్రభుత్వ భూమిలో పూర్తిగా కొండగుట్టలుండగా దాన్నికూడా లెక్కచెయ్యకుండా ఎఫ్‌టిఎల్ పేరిట చెరువునే గుట్టలెక్కించడం గమనార్హం.

**చెరువంతా మాకే సొంతం..!**

చెరువుకు మూడువైపులా కొండగుట్టలు ఒకవైపే పట్టాభూమి ఉండడంతో దాన్ని దక్కించుకొని రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న బడాబాబులు చెరువు అందాలను చూపించి పది నుండి ఇరవై కోట్లకు విల్లాలు, రెండు కోట్లకు అపార్ట్‌మెంట్లు అమ్ముకుంటున్నారు. చెరువుకు తూర్పువైపు జాతీయ రహదారి మధ్యనున్న ప్రాంతంలో గేటెడ్ కమ్యూనిటీ నిర్మాణాలు చేపడుతుండడంతో చెరువుకు ప్రజలతో పూర్తిగా సంబంధాలు తెగిపోయాయి. తమ వెంచర్‌లో విల్లాలు, అపార్ట్‌మెంట్లు కొనుక్కున్న వారికి తప్ప ఇతరులెవరికీ కనీసం చెరువును దూరంనుంచైనా చూసే పరిస్థితి లేకుండా చేశారు. కనీసం 20 అడుగుల లోతువరకు నీరుండే చోటనే చెరువుకు అడ్డంగా బండ్‌కట్టి అక్కడినుండి కేవలం బఫర్‌జోన్ తప్ప ఎఫ్‌టిఎల్ ఏమాత్రం లేనట్లుగా ఇరిగేషన్‌శాఖ సహాయంతో అక్రమాలను సక్రమం చేసుకున్నారు.

**తప్పు మాదికాదు: ఇరిగేషన్ ఇఇ**

ఈచెరువుకు సంబంధించి 2014లోనే రెవెన్యూ అధికారులు సర్వేచేసి అప్పటి ఇరిగేషన్ అధికారులకు సమర్పించారని దాని ఆధారంగానే ప్రస్తుతం ఎఫ్‌టిఎల్ మ్యాపు ఉన్నదని ఇరిగేషన్ నార్త్‌ట్యాంక్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ ప్రభాతవార్త ప్రతినిధితో తెలిపారు. ఇంతకీ అప్పటి అధికారుల సంతకంతోవున్న మ్యాపును హెచ్ఎండిఏ అధికారిక వెబ్‌సైట్‌లో పెట్టకుండా నెలరోజుల క్రితం మీరు సంతకం చేసిన మ్యాపును ఎలా అప్‌లోడ్ చేశారని ప్రశ్నించగా సమాధానం దాటవేశారు. మరోమారు సర్వేచేసి అక్రమాలు ఏమైనావుంటే తెలుస్తాయని ఈ అధికారి సెలవిచ్చారు. మరోవైపు ఇక్కడ చెరువు శిఖం స్థలంలో విల్లాల అమ్మకాలు నిర్మాణాలు నిరాటంకంగా కొనసాగుతున్నాయి. ఇన్ని అక్రమాలు జరుగుతున్నా ఇప్పటికీ ఇరిగేషన్‌శాఖ అధికారులు సదరు అక్రమ నిర్మాణ సంస్థలనే వెనకేసుకొస్తుండడంతో ప్రస్తుతానికి వాటి పేర్లను వెల్లడించకున్నా రీసర్వే జరిగిన మరుక్షణం అన్నిపేర్లూ బయటకు వస్తాయి.

## వారం - వర్జ్యం

తేది : 26-09-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం, భాద్రపదమాసం, దక్షిణాయనం, వర్షఋతువు, కృష్ణపక్షం,
నవమి మ.12.26,
పునర్వసు రా.11.33
వర్జ్యం : ఉ.8.09-9.52
దు.10.07-10.55,
(2) మ.2.57-3.45
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలకు శ్రీకారంచుడతారు. శుభవార్తలు.

**వృషభం :** సంతానంనకు నూతన ఉద్యోగ, విద్యావకాశాలు దక్కుతాయి. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలు నత్తనడకన సాగుతాయి. స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కర్కాటకం :** ఉద్యోగాలలో అదనపు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**సింహం:** శ్రమకు తగిన ఫలితం కష్టమే. బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు.

**కన్య:** స్థిరాస్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెట్టినా జీవిత భాగస్వామి సాయంతో పూర్తిచేస్తారు.

**తుల :** సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది. ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు.

**వృశ్చికం:** సంతానం నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. పేర్లు భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** విద్యార్థులకు సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు. ఇంటా బయటా మీదే పైచేయిగా వుండును.

**మకరం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుతుంది. వివాహ యత్నాలు కొంతవరకు కలిసివస్తాయి.

**కుంభం:** నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. అనుకున్న పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**మీనం :** కుటుంబంలో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. మాట పట్టింపులు ఏర్పడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బ్యాంకులు లబోదిబో!

>> చేయసాగింది. రాబోయే రోజుల్లో వీటి సంఖ్య మరింతగా పెరిగే వీలుంది. అయితే హైడ్రా కూల్చివేసిన అనేక భవనాలకు జాతీయ, ప్రైవేటు బ్యాంకులతో పాటు ప్రైవేటు సంస్థలు వందల కోట్ల రూపాయలను రుణాలుగా ఇచ్చాయి. ఈ రుణాలు ఇచ్చే క్రమంలో బ్యాంకులు, ఆర్థిక సంస్థల తనిఖీ బృందాలు అన్ని కోణాల్లో పరిశీలన చేసి, ప్రభుత్వ విభాగాల రికార్డులను ఒకటికి పదిమార్లు చూశారు. ఇందులో రిజిస్ట్రేషన్ పత్రాలు, మున్సిపాలిటీ ఇచ్చే ఇంటి నంబర్, ఇంటి పన్ను, ఈసీ, భూమి పత్రాల మదర్ డాక్యుమెంట్లు ఇలా అనేక వాటిని చూశాకే రుణాల మంజూరు జరిగాయి. ఇందులో అనేక భవనాలకు ఐదు నుంచి పదేళ్ల క్రితమే రుణాలు మంజూరవగా మరికొన్నింటికి ఇటీవలే ఒకే అయ్యాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి రుణాలు పొందిన వ్యక్తులు వీటి ద్వారా తమ ఇళ్లను నిర్మించుకుని అక్కడే నివసిస్తూ కొన్ని పోర్షన్లను అద్దెకు ఇచ్చి కిస్తులు చెల్లిస్తున్నారు. ఇదే సమయంలో కిస్తులు చెల్లించని వ్యక్తుల భవనాలను బ్యాంకులు, ఆర్థిక సంస్థలు జప్తు చేసి వాటిని తమ ఆధువులో తీసుకున్నాయి. ఇందులో కొన్నింటిని వేల ం వేయగా వేరే వ్యక్తులు కొనుగోలు చేశారు. ఇలా ఏళ్ల తరబడి సాగుతున్న రుణాల మంజూరు, కిస్తుల వసూళ్లు, ఆస్తుల జప్తు హైడ్రా కూల్చివేతలతో ఒక్కసారిగా కుదే లయ్యాయి. హైడ్రా కూల్చివేసిన భవనాలలో బహుళ అంతస్తుల భవనాలు కూడా అనేకం వున్నాయి. ఇక మెజారిటీ భవనాలకు బ్యాంకులు లేదా ప్రైవేటు ఆర్థిక సంస్థ లు రుణాలు ఇవ్వగా ఇప్పుడు వీటిని హైడ్రా కూల్చి వేయడంతో రుణాలను ఎలా వసూలు చేయాలో తెలియక వాటి యాజమాన్యాలు లబోదిబోమంటున్నాయి. మా మూలుగా అయితే బ్యాంకులు, ప్రైవేటు ఆర్థిక సంస్థలు ఇళ్ల నిర్మాణాలకు రుణాలు ఇచ్చే సమయంలో పత్రాలను తమ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకుంటాయి. రుణాలు తిరిగి చెల్లించిన తరువాత తిరిగి సంబంధిత వ్యక్తుల పేరిట తిరిగి రిజిస్ట్రేషన్ చేస్తాయి. కొన్నిసార్లు రుణాల మంజూరు సమయంలో ఎవరో ఒకరు గ్యారంటీగా వుంటా రు. హైడ్రా కూల్చివేసిన భవనాలలో చాలా వాటికి ఎవరూ గ్యారంటర్లుగా లేరని తెలుస్తోంది. మెజారిటీ భవనాలకు రుణాల మంజూరు సమయంలో వాటి పత్రాలను బ్యాంకులు, ప్రైవేటు ఆర్థిక సంస్థలు తమ పేరిట రిజిస్ట్రేషన్ మాత్రమే చేయించుకున్నాయి. ఇప్పుడు ఇవన్నీ నేలమట్టం కావడం, ఈ భవనాలున్న ప్రాంతం చెరువులు, నాలాల పరిధుల్లో వున్నాయని హైడ్రా చెబుతుండడం బ్యాంకులు, ఆర్థిక సంస్థల యాజమాన్యాలకు గుండెలో రాయి పడినట్లయ్యింది. ఈ భూములన్నీ ప్రభుత్వానికి చె ందినవని, ఇక్కడ భవిష్యత్తులో కూడా ఎవరు ఎలాంటి నిర్మాణాలు సాగించేందుకు వీల్లేదని హైడ్రా బోర్డులు పెడుతుండడంతో రుణాలు ఇచ్చిన సంస్థలకు ఎటూ పాలు పోవడం లేదు.

ఇదిలావుండగా హైడ్రా కూల్చివేసిన భవనాలకు మంజూరైన రెండు వేల కోట్ల రూపాయలకు పైగా రుణాల వసూళ్లపై బ్యాంకులు, ప్రైవేటు ఆర్థిక సంస్థలు ఆశలు వ దులుకోవాలని బ్యాంకింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితులు దేశంలో ఇంతకు ముందు ఎక్కడా తలెత్తలేదని వారంటున్నారు. రుణాలు తీసుకున్న వారు వాటిని చెల్లించకుంటే వారి పేరిట వున్న ఇంటిని జప్తు చేసి వేలం వేసే అధికారం బ్యాంకులకు వుంది. ఇప్పుడు ఆ ఇళ్లే లేకుంటే, అక్కడి స్థలాలు ప్రభుత్వానివద ని అధికారులు చెబుతుంటే ఏం చేయాలనేది బ్యాంకుల యాజమాన్యాలకు పాలుపోవడం లేదు. దీనిపై కేంద్రంతో పాటు ఆర్‌బిఐకి బ్యాంకులు, ఆర్థిక సంస్థల యాజ మాన్యాలు లేఖ రాయాలని భావిస్తున్నాయి. రుణాలు ఇచ్చే ముందు ప్రభుత్వ విభాగాలు మంజూరు చేసిన అన్ని పత్రాలను చూశామని, ఇప్పుడు ఇవన్నీ తప్పుడువంటే ఎలా అని బ్యాంకుల యాజమాన్యాలు ప్రశ్నించసాగాయి. ఇదే విషయాన్ని వారు కేంద్రంతో పాటు ఆర్‌బిఐకి వివరించనున్నాయి. హైడ్రా కూల్చివేసిన భవనాలకు ఇచ్చిన రుణాల విషయంలో ఎలా వ్యవహరించాలనే దానిపై ఆర్‌బిఐ సూచనల మేరకు నడచుకోవాలని భావిస్తున్నాయి.



హర్యానాలోని సోనిపట్‌లో బుధవారం జరిగిన సభలో అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

# పాలమూరు - రంగారెడ్డి నాలుగేళ్లలో రెడీ

>> నిమిత్తం రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆర్థిక నీటిపారుదల శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు, జిల్లా ప్రజాప్రతినిధులతో కలిసి పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు పరిధిలోకి వచ్చే మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని ఉదండాపూర్ రిజర్వాయర్‌ను సందర్శించారు. ముందుగా ఉదండాపూర్ రిజర్వాయర్ పనులను తనిఖీ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని ప్రాజెక్టులను వేగవంతం చేయాలన్నదే ప్రభుత్వ ఏకైక లక్ష్యమని అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని మంగళవారం ఉదండాపూర్ రిజర్వాయర్ కింద ఆర్అండ్ఆర్ రూ.45 కోట్లను విడుదల చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్లతో పాటు కోయిల్‌సాగర్ అన్ని ప్రాజెక్టులను నూటికి నూరుశాతం పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రులు ఉదండాపూర్ ఆర్అండ్ఆర్ కేంద్రంలో రూ. 12 కోట్ల 97 లక్షల వ్యయంతో నిర్మించనున్న 4.2 కి.మీ. రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడి నుంచి వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి శంకర సముద్ర రిజర్వాయర్‌ను ముందుగా శంకర సముద్ర గేట్లను, నీటి సామర్థ్యాన్ని పరిశీలించారు. అనంతరం జోగుళాంబ గద్వాల జిల్లా గట్టు ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును పరిశీలించారు. అనంతరం నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం వట్టెం రిజర్వాయర్‌ను పరిశీలించి నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షించారు. కాగా ఉదండాపూర్‌లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, పరిహారం డబ్బులు పెంచి ఇస్తామని అప్పటి వరకు పనులు ప్రారంభించమని చెప్పి మాట తప్పారని ఆందోళనకు దిగారు.

# మరో 35 వేల ఉద్యోగాలు

>> వినూత్న కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు డిగ్రీలో చేరిన పదివేల మంది డిగ్రీ విద్యార్థులు తమ పట్టా పొందే నాటికి నైపుణ్యాన్ని నేర్చుకునేలా ఈ ప్రోగ్రాం రూపకల్పన చేసినట్లు చెప్పారు. ఈ శిక్షణ పొందిన విద్యార్థులకు బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీస్, ఇన్సూరెన్స్ రంగంలో ఉద్యోగాలకు ఢోకా ఉండదని అన్నారు. అవసరమైన నిధులను ఇచ్చేందుకు ముందుకు వచ్చిన ఎక్విప్‌సంస్థను, ఈ కోర్సు సిలబస్‌ను రూపొందించిన బిఆర్‌ఎస్‌ఎఫ్ ప్రతినిధులను ముఖ్యమంత్రి అభినందించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రతిభ ఉన్నా, నైపుణ్యం లేకపోతే యువతకు ఉద్యోగ అవకాశాలు దక్కవని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో ఏటా మూడు లక్షల మంది విద్యార్థులు డిగ్రీ పట్టాలు పొంది కాలేజీల నుంచి బయటకు వస్తున్నారని, కానీ ఇండస్ట్రీ అవసరాలకు సంబంధించిన నైపుణ్యం లేకపోవడంతో ఉద్యోగాలు పొందలేకపోతున్నారని అన్నారు. అటు పరిశ్రమలకు తమ సాంకేతిక నైపుణ్యం ఉన్న ఉద్యోగుల కొరతను ఎదుర్కొంటున్నాయని అన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని అన్నారు. అందులో భాగంగానే యువతకు నైపుణ్య శిక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. డిగ్రీలు, ఇంజనీరింగ్ విద్యార్థులకు వచ్చే ఏడాది నుంచి ఇంటర్న్‌షిప్ కూడా ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జీ కూడా సమకూరుతుందని అన్నారు. డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బిఎఫ్ఎస్ఐ) రంగాల్లో ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా వినూత్న కోర్సుకు శ్రీకారం చుట్టినట్లు వివరించారు. నాలెడ్జ్, కమ్యూనికేషన్ ఉంటేనే మంచి ఉద్యోగాలు వస్తాయని చదివిన డిగ్రీకి, మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌కు గ్యాప్ ఉంటోందని సిఎం అన్నారు. బిఎఫ్ఎస్ఐకు అవసరమైన స్కిల్స్ నేర్పేందుకు ఈ కోర్సు ప్రారంభిస్తున్నామని చెప్పారు. పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యాలు అందించే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. గత పదేండ్లలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేనందుకు రాష్ట్రంలో కొంత మంది యువత గంజాయి, డ్రగ్స్ లాంటి వ్యసనాలకు బానిసయ్యారని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల పట్టుబడిన డ్రగ్ పెడలర్స్‌లో ఇంజనీరింగ్ స్టూడెంట్స్ ఉండటం ఆందోళన కలిగించిందని అన్నారు. డ్రగ్స్, గంజాయి నియంత్రించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఇంజనీరింగ్ విద్యార్థులు జాబ్ సిల్స్ నేర్చుకోవడం లేదని, కొన్ని కళాశాలలో అధ్యాపకులు, వసతుల, కనీస ప్రమాణాలు ఉండటం లేదని సిఎం అన్నారు. కళాశాలు ఇలాగే కొనసాగితే గుర్తింపు రద్దు చేసేందుకు వెనుకాడమని హెచ్చరించారు. టాటా టెక్నాలజీస్ సహకారంతో ఐటీఐలను అప్‌గ్రేడ్ చేసి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నామని, ఇప్పటికే మల్లేపల్లి ఐటిఐలో పైలెట్ ప్రాజెక్టు అమలు చేసినట్లు చెప్పారు. దీంతో ఐటిఐ చదివిన ప్రతి విద్యార్థికి ఉద్యోగం లభిస్తుందని అన్నారు. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలోని అన్ని ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తామని అన్నారు. త్వరలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేసి, తెలంగాణను దేశానికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామన్నారు. బిఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రాం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎక్విప్‌సంస్థ రూ.2.5 కోట్ల చెక్కును ముఖ్యమంత్రికి అందించింది. విద్యార్థుల డేటాతో రూపొందించిన ఎక్విప్ స్కిల్ పోర్టల్‌ను ఈ వేదికపై ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి, బిఎఫ్ఎస్ఐ కన్సార్టియం ప్రతినిధులు మమతారెడ్డి, రమేష్ ఖాజా, ఎక్విప్ సంస్థ ప్రతినిధులు హేమంత్ గుప్తా, జి.సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వే

>> ఈసర్వేలో రెవెన్యూ అధికారులు, హెచ్ఎండీఏ మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. కబ్జా చేశారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులతోపాటు ఫిర్యాదు చేసిన కాలనీ వాసులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. హెచ్ఎండీఏ అనుమతి పొంది లేఅవుట్ పార్కు స్థలాలతో పాటు తమ ఇంటి స్థలాలను కబ్జాకు గురయ్యాయని సంబంధిత శాఖల అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసినా కనీసం స్పందించడం లేదని తెలిపారు.

**బాధితులతో హైడ్రా కమిషనర్ సమావేశం..**

ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలను తొలగించే క్రమంలో ఇటీవల అమీన్‌పూర్ ప్రాంతంలో కూల్చివేతలు చేపట్టిన విషయం విధితమే. ఈనేపథ్యంలో బాధితులతోపాటు ప్లాట్ చేసి అమ్మేసిన రియల్ వ్యాపారులను కూడా హైడ్రా కార్యాలయానికి పిలిచి కమిషనర్ మాట్లాడారు. వెంకటరమణాకాలనీ, చక్రపురి కాలనీ, ఆర్టీసి కాలనీ, గోల్డెన్ కేఫ్ కాలనీవాసులు ఒకరి లేఅవుట్‌లోకి మరొకరు వచ్చినట్లు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో వారిని నేరుగా విచారించారు. ఒకదానికి ఒకటి లింక్‌గా ఫిర్యాదులు అందడంతో సమగ్ర సర్వే చేసి 15రోజుల్లో తెల్చుతామని రంగనాథ్ చెప్పడంతో పిర్యాదు దారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

**మరో 169మంది సిబ్బంది కేటాయింపు**

చెరువులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణే లక్ష్యంగా ఏర్పాటైన హైడ్రాకు 169మంది సిబ్బందిని కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నలుగురు అదనపు కమిషనర్లు, ఐదుగురు డిసిపిలు, 16మంది ఎస్సైలు, 60మంది పోలీస్ కానిస్టేబుల్, 12మంది స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు, 10మంది అసిస్టెంట్ ఇంజీనర్లను డిప్యూటేషన్‌పై హైడ్రా కోసం పనిచేయనున్నారు. ప్రభుత్వం అదనపు సిబ్బంది కేటాయించడంతో హైడ్రా మరింత దూకుడుగా పనిచేయనుంది.

# 'ఇందిరమ్మ' కమిటీలు

>> అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ప్రధానమంత్రి అవాస్ యోజన నుంచి ఇతర రాష్ట్రాలు లక్షల సంఖ్యలో గృహాలు మంజూరు చేయించుకుంటే ఈ విషయంలో తెలంగాణ వెనుకబడి ఉందని, ఈ దఫా కేంద్రం మంజూరు చేసే గృహాల్లో గరిష్ట సంఖ్యలో రాష్ట్రానికి ఇళ్లు సాధించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సిఎంఎవై కింద రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన బకాయిలు రాబట్టాలని సిఎం సూచించారు. కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సమాచారం వెంటనే ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో డాటాను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సిఎం అన్నారు. పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తే ఇంజినీరింగ్ సిబ్బంది సమస్య ఎదురయ్యే పరిస్థితి ఉంటుందని అధికారులు తెలపగా, అవసరమైతే ఔట్‌సోర్సింగ్ పద్ధతిన నియామకాలు చేపట్టాలని ముఖ్యమంత్రి అన్నారు.

రాజీవ్ స్వగృహాలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లు, ఇళ్లు వేలం వేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఏళ్ల తరబడి వృథాగా ఉంచడం సరి కాదని, వెంటనే వేలానికి రంగం సిద్ధం చేయాలన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తయినా వాటిని ఎందుకు అప్పగించలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అర్హులకు ఆ ఇళ్లను అప్పగించాలన్నారు. హైదరాబాద్ నగరంలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లకు మౌలిక వసతులు కల్పించి, వాటికి అర్హులైన లబ్దిదారులకు అప్పగించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సిఎం కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాశ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అంత భారం లెక్కలేదా?

>> ఉంటాయని వాటి వడ్డీ ఆధారంగా వచ్చే నిధులతో సిబ్బంది జీతాలు, ఆఫీసు నిర్వహణ ఖర్చుల చెల్లింపులు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులుగా ఉండి రుణాలమీద వచ్చే వడ్డీ నిధులతో జీతాలు తీసుకొంటారా అని జస్టిస్ ప్రశ్నించగా కార్పొరేషన్‌లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందితో పాటు ఇతర శాఖల నుంచి డిప్యూటేషన్‌పై వచ్చి పనిచేసేవారు ఉంటారని వారికి జీతాలు ఇవ్వడానికి వీటిని ఉపయోగిస్తామని తెలిపారు. అప్పు తెచ్చి నిధులు జీతాలకు ఉపయోగించడం ఎవరి ఆదేశాలతో చేస్తున్నారని అడిగారు. చీఫ్‌సెక్రటరీ, కార్పొరేషన్ బోర్డు ఆమోదంతో అని వారు తెలిపారు. కార్పొరేషన్ తీసుకొన్న రుణాలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తారని అకౌంట్ అధికారుల తెలిపారు. బిల్లుల చెల్లింపులు నిబంధనల ప్రకారం చేశారా? ప్రతి సంవత్సరం కార్పొరేషన్ ట్రేడింగ్ బ్యాలెన్స్ అకౌంట్ తనిఖీచేస్తారా అనే ప్రశ్నించారు. ఆడిట్‌రిపోర్టుఆధారంగాకాగ్ నివేదిక ఇచ్చిందని అధికారులు తెలిపారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఫైనాన్సియల్ డిసిప్లేన్, ఫైనాన్స్ స్థితి విషయంలో పలు ప్రశ్నలకు సమాధానం చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ పద్మావతి సమధానం తెలియదు, చెప్పలేను, సంబంధంలేదు అని చెప్పడంతో ఆమెపై జస్టిస్ అసహనం వ్యక్తపరిచారు. కాళేశ్వరం బిల్లుల చెల్లింపులపై కాగ్ నివేదికతో అంగీకరిస్తారా అని అడుగగా పద్ధతి ప్రకారం అంతా జరిగాయని అకౌంట్స్ అధికారులు సమర్థించుకున్నారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 25/09/2024
M.R.P. ₹.2/-

THE GOVERNMENT OF BODOLAND
Results of 25/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 609896
2nd Prize Rs.7000/- 40043
3rd Prize Rs.3500/-
11844 24895 48818 49346 53874
55772 70784 86815 90203 97448
4th Prize Rs.200/-
0513 2649 3176 3529 4221
6154 6915 8834 9003 9014
5th Prize Rs.100/-
1490 1821 2456 3423 3792
4976 5153 7903 8926 9662
6th Prize Rs.50/-
0344 1812 3472 5348 7156 8332
0372 1884 3494 5397 7347 8412
0490 1950 3499 5604 7353 8445
0634 1983 3517 5731 7372 8509
0689 1994 3518 5757 7468 8529
0711 2053 4003 5942 7560 8551
0718 2504 4041 6045 7650 8578
0894 2831 4059 6107 7679 8766
1003 2857 4270 6231 7722 8770
1050 2991 4274 6469 7777 8891
1081 3009 4323 6697 7789 9242
1090 3060 4377 6724 7800 9247
1326 3082 4460 6811 7915 9326
1370 3145 4530 6828 7916 9633
1562 3181 4579 6935 7995 9686
1699 3420 5007 7035 7998
1714 3456 5250 7058 8053

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 722320
2nd Prize Rs.7000/- 37343
3rd Prize Rs.3500/-
15878 20397 30373 38497 68721
71453 77019 80401 82435 88420
4th Prize Rs.200/-
0315 0983 1965 3514 5100
6478 6561 7438 8870 8936
5th Prize Rs.100/-
1272 2530 3365 3537 3789
5814 6312 6615 7871 9561
6th Prize Rs.50/-
0063 1661 3193 5051 6853 8504
0273 1939 3209 5154 6927 8905
0337 1969 3383 5170 6999 8957
0418 2028 3472 5273 7254 9036
0477 2209 3502 5308 7267 9039
0622 2255 3503 5311 7351 9092
0633 2295 3599 5440 7403 9095
0773 2303 3679 5471 7451 9142
0955 2307 4101 5504 7610 9254
1045 2312 4331 5545 7736 9356
1079 2321 4345 5576 8131 9402
1127 2351 4410 5597 8239 9553
1274 2577 4503 5754 8244 9593
1305 2833 4544 5795 8252 9717
1358 2922 4552 5998 8312 9832
1412 3103 4866 6550 8364
1475 3148 4930 6618 8428

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 661149
2nd Prize Rs.7000/- 40353
3rd Prize Rs.3500/-
03339 13132 43302 47897 67594
72141 72419 74094 76782 82164
4th Prize Rs.200/-
1292 1319 1523 1690 1925
3343 4384 5123 7299 9456
5th Prize Rs.100/-
0400 0736 5427 5479 5616
6417 7551 7928 8100 9308
6th Prize Rs.50/-
0085 1500 3143 5092 6098 8076
0101 1732 3325 5120 6330 8154
0146 1791 3344 5197 6581 8307
0197 1858 3403 5361 6668 8477
0214 1922 3419 5374 6763 8520
0340 1943 3567 5423 6887 8577
0371 2016 3578 5451 6930 8625
0377 2110 3669 5626 7267 8706
0738 2182 3719 5792 7300 8850
1028 2271 4303 5799 7310 8958
1123 2475 4305 5832 7346 9517
1168 2561 4335 5867 7432 9581
1202 2577 4520 5889 7521 9840
1263 2592 4600 5944 7549 9945
1289 2669 4785 5970 7596 9971
1439 2721 4862 6006 7727
1472 3101 5072 6086 7808

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 574151
2nd Prize Rs.7000/- 80708
3rd Prize Rs.3500/-
08324 12221 16061 16618 22679
23443 41910 71187 74360 76420
4th Prize Rs.200/-
0646 1277 1339 1657 2518
3046 4846 5541 7586 7753
5th Prize Rs.100/-
0134 0496 0914 1439 1477
5435 7080 8405 9071 9661
6th Prize Rs.50/-
0027 1598 3758 5733 7277 8796
0048 1778 3763 6073 7321 8839
0076 1820 3772 6077 7666 8843
0098 1858 3915 6146 7701 8856
0160 2116 4028 6158 7769 8898
0350 2187 4096 6321 7910 9007
0366 2215 4194 6446 7926 9012
0483 2288 4366 6758 7959 9481
0690 2396 4494 6773 7984 9578
0759 2660 4529 6777 8089 9652
0795 2703 4770 6853 8150 9725
0904 2723 4843 6950 8195 9741
1019 2966 4859 6969 8334 9802
1042 3125 4952 7108 8434 9832
1111 3129 5215 7203 8488 9862
1140 3361 5419 7243 8590
1389 3580 5660 7264 8614

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 629641
2nd Prize Rs.7000/- 97984
3rd Prize Rs.3500/-
04477 08348 43693 45248 58818
65072 71627 72295 76216 95627
4th Prize Rs.200/-
2537 3462 4101 4262 4696
5493 5509 5745 8572 9628
5th Prize Rs.100/-
0716 1051 1593 1766 3123
4289 4892 4940 5004 9079
6th Prize Rs.50/-
0311 1867 3860 5540 7124 8963
0316 2052 4046 5578 7269 9015
0526 2434 4141 5601 7483 9115
0557 2559 4174 5702 7676 9148
0598 2626 4181 5770 7789 9155
0791 2632 4286 6337 7842 9182
0992 2810 4389 6347 7914 9218
1005 2902 4410 6421 8055 9335
1043 2988 4534 6531 8209 9338
1110 3195 4551 6576 8233 9421
1210 3273 4626 6652 8245 9613
1221 3286 4662 6668 8509 9728
1239 3330 4724 6720 8731 9739
1564 3564 4770 6748 8778 9922
1634 3734 4839 6758 8897 9977
1700 3789 4885 6854 8919
1800 3791 5284 6883 8959

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 721602
2nd Prize Rs.7000/- 63108
3rd Prize Rs.3500/-
06181 14254 24028 27908 43800
67317 78654 84615 88281 99934
4th Prize Rs.200/-
1266 2510 3006 4273 4349
5043 5631 6725 6998 8395
5th Prize Rs.100/-
2128 2350 2860 3037 3356
5073 5777 6121 7187 8493
6th Prize Rs.50/-
0169 2143 3765 4838 6758 8487
0510 2344 3768 4930 6896 8509
0627 2406 3779 5050 6912 8526
0766 2497 3816 5104 7030 8662
0850 2515 3851 5157 7050 8678
0909 2749 3895 5220 7149 8727
0987 2845 3987 5310 7273 8826
1016 2942 3999 5446 7375 9089
1138 3102 4126 5565 7440 9136
1223 3214 4182 5587 7458 9216
1234 3230 4226 5702 7600 9360
1463 3361 4232 5882 7802 9374
1822 3365 4352 5924 8066 9547
1825 3386 4360 6023 8248 9595
1864 3491 4491 6097 8258 9863
1892 3606 4666 6145 8384
1913 3717 4825 6511 8406

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 768884
2nd Prize Rs.7000/- 82422
3rd Prize Rs.3500/-
03379 07652 11346 15138 19907
28307 36999 64951 75106 91665
4th Prize Rs.200/-
1071 1189 1322 2915 3287
5291 5689 6035 9513 9827
5th Prize Rs.100/-
0169 3023 3080 3364 5238
7489 7703 7725 8063 9712
6th Prize Rs.50/-
0178 2190 4296 5480 7315 8777
0249 2315 4417 5481 7350 8840
0255 2460 4528 5503 7369 8842
0370 2492 4626 5523 7377 8870
0395 2591 4648 5682 7405 8993
0850 2917 4671 5754 7420 9250
0918 2927 4682 5765 7437 9375
0977 2960 4695 5826 7471 9639
1009 3011 4763 5828 7683 9722
1055 3027 4978 5876 7763 9778
1173 3029 5052 6077 7963 9817
1194 3034 5065 6388 7967 9829
1215 3641 5332 6478 8133 9916
1481 3785 5342 6981 8261 9943
1615 4121 5429 6982 8436 9947
2069 4141 5435 7198 8491
2141 4277 5477 7273 8708

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 867363
2nd Prize Rs.7000/- 01889
3rd Prize Rs.3500/-
18304 26662 46627 49731 75359
80907 84737 91496 94874 96888
4th Prize Rs.200/-
0634 1311 2506 3000 3694
3769 4095 4958 5161 6615
5th Prize Rs.100/-
0175 0177 1343 2967 3413
4206 5204 6541 9724 9947
6th Prize Rs.50/-
0065 1420 3488 5034 6150 8606
0086 1870 3810 5045 6248 8612
0151 1901 3820 5078 6326 8773
0225 1910 3852 5100 6338 8835
0314 1981 3987 5229 6384 8865
0463 1984 4005 5237 7009 9151
0515 2092 4032 5292 7081 9153
0574 2480 4146 5305 7187 9222
0720 2701 4333 5421 7320 9305
0818 2709 4359 5479 7331 9378
0862 2820 4456 5580 7457 9485
0904 2822 4612 5620 7475 9618
0943 2824 4659 5791 7625 9672
1006 2954 4762 5830 7903 9776
1331 3158 4881 5942 8445 9968
1351 3213 4971 6071 8496
1401 3305 4981 6119 8591

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 637488
2nd Prize Rs.7000/- 34274
3rd Prize Rs.3500/-
02710 06488 26193 41225 44857
47468 56565 86493 86534 89128
4th Prize Rs.200/-
0293 0652 1621 2337 2735
4815 5841 7268 7447 8982
5th Prize Rs.100/-
0485 1060 1330 1827 2248
4608 7181 7905 8717 9443
6th Prize Rs.50/-
0009 1178 3537 4986 6778 8187
0043 1181 3538 5007 6885 8199
0100 1296 3632 5208 6978 8203
0191 1325 3700 5248 7065 8229
0350 1426 3734 5295 7161 8364
0399 1506 3945 5393 7175 8519
0410 1984 4168 5473 7249 8657
0448 2171 4211 5507 7306 8665
0501 2529 4337 5538 7320 8728
0508 2593 4504 5540 7344 8822
0587 2681 4509 5829 7454 9037
0655 2762 4627 5890 7588 9226
0750 2968 4660 5947 7907 9537
0864 2986 4782 6136 7963 9574
0962 3305 4811 6164 8011 9806
1049 3443 4871 6224 8035
1100 3482 4950 6505 8175

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 598297
2nd Prize Rs.7000/- 24982
3rd Prize Rs.3500/-
05154 06087 08205 14097 22962
28366 37311 48877 93592 97895
4th Prize Rs.200/-
0788 1925 3969 4318 5717
6619 6969 8141 8405 9187
5th Prize Rs.100/-
0259 1660 1881 2488 3153
3322 3736 4458 6024 6435
6th Prize Rs.50/-
0015 1612 2800 4924 7247 8789
0158 1682 2827 4955 7275 8806
0174 1753 3069 5095 7399 8861
0195 1809 3089 5284 7473 8864
0294 1836 3519 5388 7650 8922
0370 1970 3555 5446 7798 8933
0455 2020 3618 5453 7815 9052
0746 2043 3734 5518 7883 9297
0987 2105 3829 5672 7913 9525
1044 2117 3834 5776 8021 9592
1045 2306 4133 5959 8109 9684
1060 2352 4170 6347 8166 9761
1061 2394 4340 6605 8271 9781
1240 2529 4385 6841 8484 9939
1356 2549 4417 7013 8602 9959
1439 2553 4564 7124 8603
1546 2797 4587 7231 8634

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 527306
2nd Prize Rs.7000/- 38102
3rd Prize Rs.3500/-
16682 38677 49456 51278 62155
62380 73223 73831 84826 95612
4th Prize Rs.200/-
0438 2029 2696 3868 4267
4642 5734 6051 6345 7607
5th Prize Rs.100/-
0857 1780 2592 3210 4897
5390 6767 6781 8496 8819
6th Prize Rs.50/-
0431 1852 3905 5149 7390 8393
0471 1999 3929 5163 7522 8405
0502 2108 4064 5425 7603 8477
0567 2187 4090 5471 7627 8585
0658 2218 4151 5561 7646 8754
0873 2559 4240 5605 7749 8916
0901 2692 4320 5655 7755 8953
0966 2763 4451 5705 7849 8984
1120 2788 4455 5776 7890 9155
1227 2852 4494 5815 8037 9359
1277 3114 4499 6136 8120 9361
1498 3297 4568 6299 8145 9515
1559 3363 4605 6424 8215 9758
1584 3618 4770 6545 8247 9827
1642 3781 4829 6743 8298 9830
1706 3852 4843 6887 8329
1773 3864 5044 7354 8392

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 859140
2nd Prize Rs.7000/- 72484
3rd Prize Rs.3500/-
15134 26380 37530 48197 48578
59502 61481 83333 94430 94757
4th Prize Rs.200/-
1099 3358 3481 3974 5549
5760 6004 6591 8154 8960
5th Prize Rs.100/-
1276 1541 2188 3522 5586
8392 8797 8921 9716 9722
6th Prize Rs.50/-
0018 1691 3841 5524 6872 8513
0171 2137 3852 5546 6898 8518
0347 2325 4087 5849 6968 8595
0356 2364 4246 5850 7341 8735
0375 2801 4252 5864 7527 8863
0389 2898 4418 6145 7539 9037
0392 2959 4562 6148 7607 9038
0421 3081 4650 6275 7611 9284
0573 3118 4687 6298 7831 9401
0947 3231 4708 6335 8048 9422
1110 3242 4714 6356 8090 9433
1182 3348 4856 6364 8175 9468
1192 3537 4887 6433 8218 9658
1425 3618 5085 6557 8272 9946
1437 3706 5259 6657 8332 9995
1464 3717 5296 6756 8488
1484 3752 5299 6766 8506

# షాద్‌నగర్‌లో హైడ్రా తరహా కూల్చివేతలు

## రంగంలోకి దిగిన ఆర్‌అండ్‌బి, రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త,సెప్టెంబరు 25:** హైడ్రా తరహా కూల్చివేతలు రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో సంచలనంగా మారింది. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ చొరవతో మండల పరిధి లోని వీరమోని చెరువు (కానుగ చెరువు) అలుగు పారే నీటికి విముక్తి లభిం చింది. లింగారెడ్డి గూడ గ్రామానికి చెందిన వీరమోని చెరువు అలుగు ప్రవాహానికి అడ్డంగా కట్టిన గోడలను బుధవారం స్థానిక అధికారులు బద్దలు కొట్టారు. ఇరిగేషన్ శాఖ అధికారి సురేష్, డిఈ కరుణ, ఆర్ అండ్ బి డిఈ రవీందర్, రెవెన్యూ శాఖ తహసీల్దార్ పార్థసారథి, పోలీసు శాఖ ఎస్ఐ రామచంద్రయ్య, ఇతర సిబ్బంది కలిసి వీరమోని చెరువు అలుగు నీటికి విడుదల ప్రసాదించారు.

లింగారెడ్డిగూడ గ్రామ శివారులోని వీరమోని చెరువు అలుగు నీరు ప్రవహిస్తున్న స్థలాలలకు అడ్డంగా ఓ వ్యక్తి పెద్దఎత్తున ప్రహరీగోడలు నిర్మించారు. దీంతో నీరు ప్రహరీగోడ చుట్టూ నిలిచిపోయింది. ఎంతో కాలంగా ఈ నీటిని విముక్తి ప్రసాదిం చాలని, సాగునీటి రంగాన్ని పరిరక్షించాలని గ్రామస్థులు కూడా ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలో దీనిని అడ్డుకోబోయిన మాజీ ఎంపీటీసీ బీష్వ రామకృష్ణపై సైతం గత ప్రభుత్వంలో సదరు స్థల యజమాని కేసు నమోదు చేయించారు. ఆ తర్వాత ఈ భూమి వైపు చూడడానికి అందరూ భయపడ్డారు. అయితే తాజాగా రాష్ట్ర స్థాయిలో హైడ్రా పనులు వేగవంతంగా జరుగుతున్న తరుణంలో లింగారెడ్డిగూడ గ్రామానికి చెందిన ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు బీష్వ కిష్టయ్య, బక్కని నర్సింహులు ఒక అడుగు ముందుకేసి అలుగునీటికి అడ్డంగా నిర్మించిన ప్రహరీగోడలపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ఫిర్యాదు చేశారు. సెప్టెంబరు 2వ తేదీన సదరు సంఘటన స్థలాన్ని గ్రామ యువ నాయకుడు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శంకర్ ఈ స్థలాన్ని పరిశీలించారు. వెంటనే అధికారులతో మాట్లాడి దీనిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో పై స్థాయిలో కొంతమంది పెద్దలు ఎమ్మెల్యే శంకర్‌తో ఇది కూల్చవద్దని ఒత్తిడి చేసినప్పటికీ ఆయన వినిపించుకోలేదు. ప్రజలకు ఉపయోగకరమైన సాగునీటి రంగాన్ని నిర్వీర్యం చేయడం తగదని మొండికేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులతో సదరు స్థల యజమానికి నోటీసులు ఇప్పించి ఆ తర్వాత చట్టప్రకారం ఆర్ అండ్ బి పరిధిలోకి వచ్చే కొంత స్థలాన్ని ఆక్రమించి ప్రహరీగోడ కూడా కట్టడం అదేవిధంగా అలుగునీటికి అడ్డంగా నిర్మించడం లాంటి విషయాలను తెలుసుకొని వాటిని బుధవారం పూర్తిగా కూల్చివేశారు.


రంగంలోకి వివిధ శాఖల అధికారులు, జేసీబీతో నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

**హైడ్రా తరహాలోనే షాద్‌నగర్‌లో అలజడి**

ప్రస్తుతం హైడ్రా తరహాలోనే షాద్‌నగర్ పట్టణ కేంద్రం లో వీరమోని చెరువు అలుగు నీటికి అడ్డంగా కట్టిన ప్రహరీగోడలను అధికారులు బద్దలు కొట్టడంతో సంచలనం రేకెత్తించింది. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే శంకర్ ఆక్రమాలపై హైడ్రా తరహాలో తాను కూడా స్పందిస్తానని మీడియా సమావేశంలో చెప్పారు. అంతే కాదు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రత్యేక అనుమతి తీసుకుంటానని అప్పట్లో చెప్పారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం జిల్లాలో అన్నిచోట్ల తమకు అనుకూలంగా అక్రమాలపై స్పందించాలని ముఖ్యమంత్రి పిలుపు ఇవ్వడం, లింగారెడ్డిగూడ గ్రామస్థుల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదు రావడం, అధికారులు వెంటనే రంగంలోకి దిగి గోడలను బద్దలు కొట్టి నీటిని విడుదల చేయడం చకచకా జరిగిపోయాయి. ఇప్పుడు హైడ్రా తరహాలో జరుగుతున్న ఈ అలజడి చూసి శభాష్ అంటున్నారు. ఇంకా ఎక్కడెక్కడ కూల్చివేతలు జరుగుతాయో తెలియాల్సి ఉంది. కొందరు అనేక చెరువులు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేసిన వారి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

## ఆదిలాబాద్‌లో 900 కిలోల గంజాయి పట్టివేత

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** ఒడిషా నుంచి కంటైనర్‌లో గంజాయిని మహారాష్ట్రకు తరలిస్తుండగా ఆదిలాబాద్ జిల్లా పోలీసులు సినీ పక్కీలో చేజింగ్ చేసి 900 కిలోల గంజాయిని పట్టుకున్నారు. గంజాయిని కంటైనర్‌లో ఒడిషా నుంచి ఎపి మీదుగా తెలంగాణ నుంచి మహారాష్ట్రకు స్మగ్లర్లు తరలిస్తుండగా ఆదిలాబాద్‌లోని లక్ష్మీపూర్ చెక్‌పోస్టు వద్ద పక్కా సమాచారంతో జిల్లా పోలీసులు బుధవారం ఉదయం కొన్ని కిలోమీటర్ల దూరం వరకు జీపులు, మోటార్‌సైకిళ్లపై వెంటాడి పట్టుకున్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ రెండు కోట్ల 25 లక్షల రూపాయలుగా పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా కంటైనర్ డ్రైవర్ వసీం, క్లీనర్ అర్బాన్‌లను పోలీసులు అరెస్టు చేశారు. వీరిద్దరు ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారుగా తేలింది. వీరి వద్ద రెండు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. ఈ ఘటనకు సంబంధించి యుపి, మహారాష్ట్ర, ఒడిషాకు చెందిన ఎనిమిది మంది గంజాయి స్మగ్లర్లపై ఆదిలాబాద్‌జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సరుకును మహారాష్ట్రలోని స్మగ్లర్లకు అందజేసేందుకు వీరు కంటైనర్‌లో తరలిస్తున్నారు. ఈ కేసులో యుపి, ఒడిషా చెందిన స్మగ్లర్ల పాత్ర, మహారాష్ట్రకు చెందిన నేరగాళ్ల పాత్రపై విచారణ జరుగుతుందని పోలీసులు తెలిపారు.

ఢిల్లీ లిక్కర్ స్కాం..

## సిబిఐ కోర్టుకు వర్చువల్‌గా హాజరైన కవిత

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితురాలిగా వున్న బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవిత బుధవారం నాడు వర్చువల్‌గా ఢిల్లీ సిబిఐ కోర్టు విచారణకు హాజరయ్యారు. లిక్కర్ స్కాం కేసులో సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌పై బుధవారం నాడు ఢిల్లీలోని సిబిఐ కోర్టులో విచారణ జరిగింది. ఈ విచారణకు కవిత వర్చువల్‌గా హాజరుకాగా ఢిల్లీ మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాతో పాటు ఈ కేసుకు చెందిన మరికొందరు నిందితులు నేరుగా కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భ ంగా నిందితుల తరపు న్యాయవాదులు కోర్టులో తమ వాదనలు వినిపిస్తూ సిబిఐ తరపున అందజేసిన ప్రతులు సరిగ్గా లేవని తెలిపారు. దీనిపై స్పందించిన న్యాయ మూర్తి కావేరి బవేజ సరైన ప్రతులు అందజేయాలని సిబిఐ అధికారులను ఆదేశించారు. దీనిపై తదుపరి విచారణను అక్టోబర్ నాలుగవ తేదీకి వాయిదా వేసింది. కాగా లిక్కర్ స్కాం కేసులో గత ఆగస్టు నెల 27వ తేదీన కవితకు బెయిల్ లభించగా అదే రోజున తిహార్ జైలు నుంచి ఆమె విడుదలవడం తెలిసిందే.

# పామాయిల్ ప్రాసెసింగ్ యూనిట్లను వేగవంతం చేయాలి

## వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో చేపట్టబోతున్న పామాయిల్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటును వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆదేశించారు. హైదరాబాద్ సచివాలయంలో బుధవారం పామాయిల్ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడుతూ పామాయిల్ ప్రాసెసింగ్ మిల్లుల నిర్మాణం పనులు త్వరితగతిని చేపట్టి, వాటిని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ఈ సంవత్సరంలో కనీసం 15 వేల ఎకరాలకు పైగా పామాయిలన షాగు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు అనుగుణంగా అవసరమైన ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. తద్వారా లక్ష్యాన్ని సాధించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు ప్రభుత్వం తరపున ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా వాటిని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియచేశారు. కాగా పామాయిల్ మిల్లులు, రిఫైనరీ, నర్సరీ, వాల్యు ఎడిషన్ సెంటర్ తదితర వాటికి సంబంధించి మొత్తం 271 కోట్ల రూపాయలతో ఒక కేంద్రాన్ని నిర్మించేందుకు సిద్ధం చేయడం జరిగిందని కంపెనీ ప్రతినిధులు మంత్రికి వివరించారు. పామాయిల్ యూనిట్ల నిర్మాణం పనులును వచ్చే నెల నుండి ప్రారంభిస్తామని తెలిపారు.

# తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ: కొండా సురేఖ

## భవిష్యత్ తరాలకు చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తి : పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** తెలంగాణ అస్థిత్వానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ప్రతీక అని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా ఆమె పోరాట పటిమను మంత్రి స్మరించుకున్నారు. దొరల గడీల అరాచకాలను నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించిన వీరవనిత ఐలమ్మ అని పేర్కొన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో తన ఇంటినే కార్యాలయంగా మార్చి పోరాటానికి జవసత్వాలు అందించిన ఐలమ్మ చరిత్ర సాయుధ పోరాటంలో ప్రత్యేక అధ్యాయమని తెలిపారు. ఒకవైపు ఆయుధం పట్టి పోరాటం చేస్తూనే మరోవైపు అమ్మలా ఉద్యమకారులకు అన్నం పెట్టి తన దాతృత్వాన్ని చాటిన మహనీయురాలుగా ఐలమ్మకు తెలంగాణ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం ఉందన్నారు. తెలంగాణ సాయుధ తొలి పోరాట యోధురాలుగా ఐలమ్మ ధీర చరిత్ర ఎన్నో ప్రజా పోరటాలకు స్ఫూర్తినిచ్చిందనీ, ఆ స్ఫూర్తి భవిష్యత్ తరాలకు గుర్తుండేలా కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి ఐలమ్మ పేరు పెట్టడంతో పాటు ఐలమ్మ సేవలకు గుర్తింపుగా ఆమె మనుమరాలు శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలుగా ప్రభుత్వం నియమించిందని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ గుర్తు చేశారు.

తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి అని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం ఆమె జయంతి సందర్భంగా విడుదల చేసిన పత్రికా ప్రకటనలో దొరల గడీల అరాచకాలకు నిజాం నిరంకుశత్వానికి ఎదురొడ్డి నిలిచిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ పోరాటాన్ని స్మరించుకుంటూ ఆమె జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం రవీంద్రభారతిలో అధికారికంగా నిర్వహిస్తున్నదనీ, ఇందుకోసం బీసీ సంక్షేమ శాఖ నుంచి నిధులు విడుదల చేశామని ఈ సందర్భంగా మంత్రి పొన్నం గుర్తు చేశారు.

# పోలీసు కస్టడీకి జానీ మాస్టర్

## అనుమతించిన రంగారెడ్డి జిల్లా కోర్టు

**హైదరాబాద్ (నార్సింగి) సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** యువతిపై లైంగిక వేధింపుల కేసులో జైలుకెళ్లిన కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌ను కేసు విచారణ నిమిత్తం 5.రోజుల కస్టడీకి ఇవ్వాలని నార్సింగి పోలీసులు రంగారెడ్డి జిల్లా కోర్టును ఆశ్రయించారు. పోలీసుల కస్టడీ పిటీషన్‌ను పరిశీలించిన కోర్టు 4.రోజుల కస్టడీకి అనుమతించింది. దీంతో నార్సింగి పోలీసులు చంచల్‌గూడ జైలులో ఉన్న జానీ మాస్టర్‌ను గురువారం ఉదయం అదుపులోకి తీసుకొని యువతి ఇచ్చిన ఫిర్యాదుపై ప్రశ్నించబోతున్నారు. ఇప్పటికే యువతి ఇచ్చిన ఆధారాలను తీసుకొని జానీ మాస్టర్‌ను విచారించి మరిన్ని వివరాలు సేకరించే ప్రయత్నం చేస్తారు. ఫోక్సో చట్టం, మతం మార్పిడి అంశం, లైంగిక వేధింపులు, బెదిరింపులు, దాడి, సినిమా అవకాశాలను అడ్డుకుంటున్నాడన్న ఆరోపణలపై జానీ మాస్టర్‌ను విచారించి, ఆధారలు సేకరించబోతున్నారు.



# నిమ్స్‌ను సందర్శించిన నిజాం మునిమనవడు నజీమ్ ఆలీ ఖాన్

## బ్రిటన్, నిమ్స్ వైద్యులను సన్మానించిన ఆలీ ఖాన్

**హైదరాబాద్ (పంజగుట్ట), సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** నిమ్స్ ఆసుపత్రిలో గత రెండు రోజులుగా ప్రముఖ బ్రిటన్ వైద్యులు దున్నపనేని రమణ వైద్య బృందం, నిమ్స్ కార్డియో థొరాసిక్ విభాగాధిపతి డాక్టర్ అమరేశ్వరరావు సారథ్యంలో ఉచితంగా చిన్నారులకు గుండె సంబంధిత చికిత్సలు నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ సందర్భంగా నిజాం మునిమనువడు నజీప్ అలీ ఖాన్ నిమ్స్ ఆసుపత్రిని సందర్శించి చిన్నారులకు ఉచితంగా జరుగుతున్న వైద్యం గురించి తెలుసుకుని అభినందనలు తెలిపారు. మిలీనియం బ్లాకులోని పీడియాట్రిక్ గుండె విభాగాలను పరిశీలించి అక్కడ వారికి అందుతున్న సేవల గురించి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బ్రిటన్ వైద్య బృందంతో పాటు నిమ్స్ వైద్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నిమ్స్ డైరక్టర్ నగరి బీరప్పతో పాటు వైద్య బృందం పాల్గొన్నారు.

# తిరుమలకు నెయ్యి సరఫరాకు సిద్ధం

## పాడి పరిశ్రమ అభివృద్ధి సమాఖ్య చైర్మన్ అమిత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదంలో నెయ్యి వివాదం తలెత్తిన నేపథ్యంలో తాము నాణ్యమైన నెయ్యిని సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ జినఅమిత్‌రెడ్డి వెల్లడించారు. ఈ మేరకు దీనికి సంబంధించి నెయ్యి సరఫరా చేసేందుకు తమ సంస్థ విజయ డెయిరీ ఆసక్తి చూపుతున్నటున తిరుమల తిరుపతి దేవస్థానం పాలమండలికి లేఖ రాయడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్‌లోని విజయ డెయిరీ ప్రధాన కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ పాడి రైతుల వద్ద నుండి సేకరిస్తున్న పాల ధర విషయంలో ఇతర డెయిరీలతో పోల్చి చూస్తే తెలంగాణ విజయ డెయిరీలోనే 10 రూపాయలు అదనంగా చెల్లిస్తోందన్నారు. పాడి రైతుల శ్రేయస్సే తమ ప్రధాన ప్రాధాన్యత, లక్ష్యమని పేర్కొన్నారు. విజయ డెయిరీని అగ్రగామిగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. ప్రస్తుతం 750 కోట్ల రూపాయలుగా ఉన్న డెయిరీ టర్నోవర్‌ను 1,500 కోట్ల రూపాయలకు పెంచే ధ్యేయంతో ప్రణాళికా బద్ధంగా ముందు కెళతామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇటీవలే 50 కోట్ల రూపాయలను విజయ డెయిరీకి మంజూరు చేసిందని చెప్పారు. రైతులకు చెల్లించాల్సిన పాల సేకరణ బకాయిలను త్వరలోనే చెల్లిస్తామన్నారు. 50 ఏళ్లకు పైగా ఉన్న డెయిరీ చరిత్రలోనే ప్రభుత్వం నుండి ఒకేసారి 50 కోట్ల రూపాయలు మేర నిధులు విడుదల కావడం ఇదే మొదటిసారని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, దవాఖానాలు, దేవాలయాలు, జైళ్లు సింగరేణి, సమగ్ర శిశు అభి వృద్ధి ప్రాజెక్టులువంటి ప్రభుత్వ సంస్థలలో విజయ డెయిరీ పాల ఉత్ప త్తులనే వినియోగించాలని రాష్ట్రప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు వివరించారు.

# లక్ష్యాలకు అనుగుణంగా ఆదాయ మార్గాలపై దృష్టి సారించాలి

## రవాణా శాఖ ఉన్నతాధికారులతో సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్


బుధవారం రవాణా అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి పొన్నం

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** రవాణా శాఖలో లక్ష్యానికి అనుగుణంగా ఆదాయ మార్గాలను పెంచేందుకు కృషి చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. స్కూల్ బస్సుల ఫిట్నెస్‌పై నిరంతరం తనిఖీలు నిర్వహించాలనీ, ఇసుక, ఫ్లైయాష్‌ల ఓవర్ లోడింగ్‌పై వేయింగ్ మిషన్‌లతో చెక్ చేయాలని పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ సచివాలయంలో స్క్రాప్ పాలసీపై వివిధ రాష్ట్రాలలో రవాణా శాఖ అధికారులు అధ్యయనం చేసిన సమగ్ర నివేదికను మంత్రికి అందజేశారు. ఈ సమావేశంలో రవాణా శాఖ స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, కమిషనర్ ఇలంబర్తి, జేటీసీలు రమేశ్, మమత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గతంలో సీఎం సమీక్షా సమావేశంలో రెవెన్యూ జనరేట్ చేయడానికి కావాల్సిన అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలని చేసిన సూచనలు ఎంతవరకు ముందుకు వెళుతున్నామని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల బస్సుల విషయంలో కఠినంగా వ్యవహరించాలనీ, ఆటోలలో విద్యార్థులను తీసుకుని ఓవర్ లోడ్‌తో వెళుతున్న ఆటోలపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే యూనిసెఫ్ రాష్ట్రంలో రోడ్డు భద్రతపై తీసుకోవాల్సిన కార్యక్రమాలపై పలుమార్లు సమావేశాన్ని నిర్వహించిందనీ, దాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్‌లో నిర్వహించి ప్రతీ విద్యార్థికి రోడ్డు భద్రతపై అవగాహన కలిగించాలని సూచించారు. ప్రతీ ఏటా దేశంలో రోడ్డు ప్రమాదాలలో లక్షా 60 వేల మంది మరణిస్తుండగా, తెలంగాణలో ప్రతీ రోజు 20 మంది రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారనీ, వీటిని నివారించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అడిగి తెలుసుకున్నారు. రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ, మోటార్ వాహన చట్టం ప్రకారం వారి లైసెన్సులు రద్దు చేయాలని సూచించారు. స్క్రాప్ పాలసీ, ఆటోమేటిక్ టెస్టింగ్ మెషిన్స్ ఇతర రవాణా పాలసీలను అధ్యయనం చేయడానికి అధికారుల బృందం పర్యటించిన రూపొందించిన బెస్ట్ పాలసీపై సమగ్ర నివేదికను అధికారులు అందజేశారు. ఈ నివేదికపై మరోసారి చర్చించి తుది నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. రవాణా శాఖ కార్యాలయాలు ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్నందున వాటి జాబితా రూపొందించి కలెక్టర్లకు ప్రభుత్వ స్థలాల కోసం విజ్ఞాపనలు పెట్టాలని సూచించారు. **తెలంగాణ ఉమెన్స్ చెస్ ఛాంపియన్ శివంశికకు సన్మానం:** కాగా, మంత్రి పొన్నం సెక్రటేరియట్‌లో తెలంగాణ స్టేట్ ఉమెన్స్ చెస్‌ఛాంపియన్‌షిప్ 2024విజేత శివంశికను అభినందించి సన్మానించారు.

# కేటీపీఎస్ విద్యుత్ కేంద్రం వద్ద ఇంజనీర్ల ఆందోళన

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభా తవార్త:** రాష్ట్రంలోని కొత్తగూడెం థర్మ ల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం (కెటీపీ ఎస్) వద్ద తెలంగాణ విద్యుత్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆందోళన చేసింది. సింగరేణి, తెలంగాణ జెన్కో ఆధ్వర్యంలో రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ ఇజినీర్లు ఈ నిరసన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ మేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి ఇంజినీర్లు 7వ దశ మెయిన్ గేట్ వద్ద ప్ల కార్డులు ప్రదర్శించారు. ఎంతో నైపుణ్యం కలిగిన ఇంజినీర్లు ఉన్న తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ జెన్కోలో సిం గరేణి భాగస్వామ్యాన్ని తాము అంగీ కరిచేది లేదని స్పష్టం చేశారు.

# సింగరేణి కార్మికులకు వచ్చే నెల 9న బోనస్

## సంస్థ ఎండి బలరాం

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** సింగరేణికి వచ్చిన లాభాల్లో బోనస్ కింద వచ్చే నెల 9వ తేదీన కార్మికులకు చెల్లింపు చేస్తామని ఆ సంస్థ సిఎండి ఎన్ బలరాం వెల్లడించారు. అలాగే ఈ నెల జీతంలో పండుగ అడ్వాన్సు కింద ఒక్కొక్కరికి 25 వేల రూపాయలను ఇస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు బోనస్ చెల్లించే విషయమై తక్షణమే విధి విధానాలను ఖరారు చేయాలని అధికారులను ఆదేశించారు.



# ఆస్కార్ అవార్డు పొందిన చంద్రబోస్‌ను అభినందించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు25:** సినీ గీత రచయిత చంద్రబోస్ సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలో నాటునాటు పాటకు చంద్రబోస్ ఆస్కార్ అవార్డు పొందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా చంద్రబోస్‌ను సిఎం రేవంత్‌రెడ్డి అభినం దించారు. ఈసందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీని వాస్‌రెడ్డి, తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సిఎం సహాయ నిధికి కిమ్స్ రూ. రూ.కోటి విరాళం అందజేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు25:** తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాల వెల్లువ కొనసాగుతోంది. బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కిమ్స్ హాస్పిటల్ ఎండీ భాస్కర్‌రావు కలిసి రూ.కోటీ విరాళం అందజేశారు.

# బ్యాంకింగ్,ఫైనాన్స్,బీమా రంగాల్లో ఐదు లక్షల ఉద్యోగాలు

## యువతకు ఉపాధి కల్పించడంపై దృష్టి సారించాం: మంత్రి శ్రీధర్‌బాబు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు25: రానున్న కొద్ది సంవత్సరాలలో బ్యాంకింగ్,ఫైనాన్స్,ఇన్స్యూరెన్స్ రంగాల్లో ఐదు లక్షల మంది శిక్షణ పొందిన అభ్యర్థుల అవసరం ఉంటుందని ఐటీ,పరిశ్రమ మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఈ ఖాళీల భర్తీకి నైపుణ్యం కలిగిన వారిని తయారు చేయగలిగితే రాష్ట్రంలో భారీగా ఉపాధి అవకాశాలు కల్పించవచ్చుని తెలిపారు. బుధవారంనాడు మాసబ్ ట్యాంక్‌లోని ఫైన్ ఆర్ట్స్ కాలేజీల ఆడిటోరియంలో జరిగిన బిఎస్‌ఐఎస్ బ్యాంకింగ్,ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్స్యూరెన్స్) నైపుణ్య శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో శ్రీధర్‌బాబు ప్రసంగించారు. గత పదేళ్ల అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏనాడు నిరుద్యోగ యువత ఆకాంక్షలను గుర్తించలేకపోయిందని ఆయన ఎద్దేవా చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి విద్యార్థులు,యువతకు ఉపాధి కల్పించడంపై దృష్టి సారించామని శ్రీధర్‌బాబు తెలిపారు. 5-6 నెలల పాటు ప్రభుత్వ యంత్రాంగం అంతా శ్రమించి ఈ శిక్షణ కోర్సుకు రూపకల్పన చేసిందని వెల్లడించారు. ఇంజనీరింగ్,ఐటి,మెడిసిన్ లాంటి కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు బాగానే ఉన్నా బిఎ.బికాం,బిఎస్సీ లాంటి డిగ్రీ పూర్తి చేసిన వారికి ఉపాధి అవకాశాలు చాలా తక్కువ ఉన్నాయని ఆయన అన్నారు. వీరితో పాటు ఇంజనీరింగ్ చదివినా అవకాశాలు దక్కని వారిని దృష్టిలో పెట్టుకుని నైపుణ్య శిక్షణ కోర్సుకు రూపకల్పన చేసినట్టు వివరించారు. తాను ఎక్విప్ అనే సాంకేతిక శిక్షణ అందించే సంస్థను సంప్రదించినప్పుడు వారు సానుకూలంగా స్పందించడం ఉత్సాహానిచ్చిందని వెల్లడించారు. సామాజిక బాధ్యత కిం ఎక్విప్ రూ.2.5 కోట్లు వ్యయంతో ఏటా పదివేల మందికి ఉచితంగా ట్రెయినింగ్ ఇవ్వడానికి ముందుకొచ్చిందని తెలిపారు. డిగ్రీ,ఇంజనీరింగ్ కోర్సుల ఆఖరి సంవత్సరంలో ఆరు నెలల పాటు క్షేత్ర స్థాయిలో పని చేస్తూ శిక్షణ పొందే అవకాశాన్ని కల్పించడానికి పలు బ్యాంకింగ్,ఫైనాన్స్, ఇన్స్యూరెన్స్ సంస్థలు సంసిద్ధత తెలిపాయని వెల్లడించారు. దీని వల్ల చదువు పూర్తయి డిగ్రీ పట్టా చేతికి అందిన వెంటనే ఉద్యోగావకాశాలు దొరుకుతాయని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉపాధి మార్గాలను అందిపుచ్చుకోవాలని శ్రీధర్‌బాబు హితవు చెప్పారు.

# దసరా పండుగ లోపు పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ చేయాలి

## సర్పంచులు రాష్ట్ర వ్యాప్తంగా చేసే అందోళనకు మద్దతు ఇస్తాం

## బిజెపి ఎంపి ఈటల రాజేందర్

**హైదరాబాద్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** రాష్ట్రానికి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత పరిస్థితులు పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లు అయిందని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ వాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలను, సర్పంచులను నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. బుధవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం సర్పం చులను,గ్రామ పంచాయితీలను ఏమాత్రం పట్టించుకోలేదని, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే చేస్తుందని అన్నారు. సర్పంచ్‌లకు బాకీ ఉన్న నిధులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామి డబ్బులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే వాటా ఇవ్వకపోవడం వల్ల అవి కూడా విడుదల చేయాలన్నారు. ఉపాధి హామి డబ్బులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే వాటా ఇవ్వకపోవడం వల్ల అవి కూడా విడుదల కావడం లేదన్నారు. గ్రామ పంచాయితీలకు రావాల్సిన రిజిస్ట్రేసన్ వాటా, మినరల్ డెవలప్‌మెంట్ ఫండ్ వాటా లాంటివి రాకుండా చేశారన్నారు. మరోపక్క కేంద్రం నుంచి వచ్చే నిధులు పక్కదోవ పట్టిస్తున్నారన్నారు. బాకీలు విడుదల చేయకపోతే మంత్రులను నిలదీయాలని రేవంత్‌రెడ్డి పిసిసి అధ్యక్షునిగా ఉన్నప్పుడు చెప్పారన్నారు. నువ్వు చెప్పిన మాటే నీకు అప్పజెప్పడానికి సర్పంచ్‌లు సిద్దంగా ఉన్నారన్నారు. అప్పుడు బిఆర్‌ఎస్ నిర్లక్ష్యం గురించి ప్రశ్నించి వారి ఓట్లు దండుకొని ఇప్పుడు గ్రామ పంచాయతీలను పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులు రాక ఎంతో మంది సర్పంచులు గతంలో ఆత్మహత్య చేసుకున్నారని, ఇప్పటికీ అదే కొనసాగుతోందని అన్నారు. దసరా పండుగ లోపు పెండింగ్ బిల్లులు అన్ని క్లియర్ చేయాలని సిఎం రేవంత్‌రెడ్డికి డెడ్‌లైన్ విధించారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌లు చేసే ఆందోళనలకు బిజెపి సంపూర్ణమద్దతు ఇస్తుందని, వారి ఆందోళనలో మేము క్రియాశీలకంగా పాల్గొంటామని హెచ్చరించారు. గ్రామపంచాయతీలకు ఎన్నికలు సకాలంలో జరిగితేనే నిధులు వస్తాయన్నారు. స్థానిక సంస్థలకు ప్రజాప్రతినిధులు లేక సమస్యలు పట్టించుకునే నాథుడే లేక వల్లకాడుగా మారుతున్నాయన్నారు. బిసిలకు 43శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మాట కాంగ్రెస్ నేతలు ఇచ్చారని, రిజర్వేషన్ అమలు చేసి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.


బుధవారం బిజెపి కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపి ఈటల రాజేందర్


తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, మిషన్ భగీరథ సర్కిల్-భువనగిరి
సంక్షిప్త టెండర్ ప్రకటన
ఇ-నిట్ నం.25/T2/MB/R&R కాలనీ/హుస్నాబాద్/సెక్టార్-1,2,3,4&5/2024-25, తేది: 25.09.2024. (సంక్షిప్త టెండర్ ప్రకటన). 1) హుస్నాబాద్ యొక్క సెక్టార్-1,2,3,4&5 వద్ద రూ.32.00 లక్షల అంచనా ధరతో R&R కాలనీలో గృహాల నిర్మాణానికి త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు. 27.09.2024 నుండి 05.10.2024 ఉ.11.00 గం. వరకు. తదుపరి వివరాలు https://tender.telangana.gov.in/ నుండి పొందవచ్చును.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, MB సర్కిల్, భువనగిరి
DIPR.No.4562-PP/CL/Advt/1/2024-25, తేది: 25.09.2024



నిందితుడైన వ్యక్తి యొక్క హాజరు కోరుతూ బహిరంగ ప్రకటన
(Cr.P.C. 82 సెక్షన్ చూడండి)
ఇది ఇలా ఉండగా, శ్రీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ మరియు పెస్టిసైడ్స్ ద్వారా దాని యజమాని జిమిడొ అంజయ్య, ఇ.నెం.11/42, మెయిన్ రోడ్, చంద్రుపట్ల వాజీదు, ఖమ్మం జిల్లా, తెలంగాణ-507136, న్యూఢిల్లీ, PS C.R. పార్క్, 138 NI చట్టం సెక్షన్ క్రింద CC నం.808/2019 కేసులో నిందితులైన ఆ వ్యక్తి(లు) ఎవరైతే నేరం చేసారో (లేదా నేరం చేసినట్టుగా అనుమానించబడుతున్నారో) వారిపై నా ఎదుట ఫిర్యాదు చేయబడింది. మరియు ఆపై జారీ చేయబడిన అరెస్ట్ యొక్క వారెంట్ తిరిగి వచ్చింది. సదరు నిందితులైన వ్యక్తి(లు) శ్రీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ మరియు పెస్టిసైడ్స్ ద్వారా దాని యజమాని జిమిడొ అంజయ్య నిందితు(లు) దొరకలేదని మరియు శ్రీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ మరియు పెస్టిసైడ్స్ ద్వారా దాని యజమాని జిమిడొ అంజయ్య సదరు నిందిత వ్యక్తి(లు) తప్పించుకొని పోయినట్టు (లేదా సదరు వారెంట్ యొక్క సర్వీస్ తప్పించుకోవడానికి తాను దాగి ఉండటం) నన్ను సమాధానపరిచే స్పష్టతతో చూపించడమైనది. అందువలన సదరు నిందితుడైన వ్యక్తి(లు) శ్రీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ మరియు పెస్టిసైడ్స్ ద్వారా దాని యజమాని జిమిడొ అంజయ్య, న్యూ ఢిల్లీ, PS C.R. పార్క్, NI చట్టం 138 సెక్షన్/క్రింద 808/2019 CC నం. కేసులో ఈ కోర్టు ఎదుట సదరు ఫిర్యాదుపై సమాధానం చెప్పటానికి 06-12-2024 తేదీన లేదా ముందు హాజరు కావలసిన అవసరం ఉన్నందున తెలియజేస్తూ ఇందుమూలముగా బహిరంగ ప్రకటన ప్రకటించడమైనది.
ఉత్తర్వుచే
Ms. దేవాన్ని జిన్నేజా
మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్-04
(సౌత్-ఈస్ట్), రూమ్ నం.10
సాకేత్ కోర్ట్స్ కాంప్లెక్స్, న్యూఢిల్లీ
DP/12314/SD/2024
(Court Matter)

వార్త

లోభగుణం, మోహత్వం కారణంగా అవగాహన శక్తి మరుగునపడుతుంది. తెలివితేటలు తప్పుదారి పడతాయి. జ్ఞాపకశక్తి గందరగోళంగా తయారవుతుంది.

-డిఐ సెన్నెల్

# ప్రజారోగ్యానికి 'కల్తీ'!

దేశంలోకల్తీ అంతకంతకు పెరిగిపోతున్నది. తాగే నీటిలో కల్తీ, పాలల్లో కల్తీ, తినే పప్పులోకల్తీ, ఉప్పులో కల్తీ, కారంలో కల్తీ, విత్తనాల్లో కల్తీ, ఎరువుల్లో కల్తీ చివరకుప్రాణాపాయం నుండికాపాడే అత్యవసర మందుల్లో కల్తీ. ఇదిఅది అని కాదు. ఎక్కడ చూసినా కల్తీమయం అయిపోతున్నది. స్వచ్ఛమైన సరుకులు దొరకడం గగనమైపోతున్నది. తాజాగా సాక్షాత్తు కోట్లాది మందికి ఇలవేల్పు దేవుడు తిరుపతి వెంకన్న కూడా ఈ కల్తీ రాక్షసి నుంచి తప్పించుకోలేకపోయారు. ఎంతో పవిత్రంగా భావించే తిరుపతి ప్రసాదం లడ్డూలో కల్తీ జరిగిన విషయం బయటకు రావడంతో దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కలవరపరిచింది. దానిపై సమగ్ర దర్యాప్తునకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశించింది. కారకులు ఎవరైనా కఠినంగా శిక్షించి తీరుతామని పాలకులు ప్రకటించారు. మానవ జీవనానికి సవాల్‌గా మారుతున్న ఈ కల్తీని అరికట్టేందుకు పాలకులు తీసుకున్న చర్యలు ఏమాత్రం ఫలితాలు ఇవ్వడంలేదు. ఈ యేడాది ఫిబ్రవరిలో బ్రాండెడ్ కంపెనీ పేరుతో నాసిరకం సరుకులతో అందమైన ప్యాకెట్లుగా తయారు చేసి మార్కెట్‌కు విడుదల చేస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్ శివారు ప్రాంతంలో ఈముఠా పేరుమోసిన బ్రాండెడ్ కంపెనీల పేరుతో నాసిరకం సరుకులతో తయారు చేస్తున్న టీపొడి, కొబ్బరినూనె లాంటి వాటిని పోలీసులు సీజ్ చేశారు. దాదాపు రెండు కోట్ల రూపాయలకుపైగా విలువైన ఈ నాసిరకం సరుకులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అదే కాదు, గతంలో ఎన్నోసార్లు అలా పట్టుబడ్డాయి. కల్తీకి, అవినీతికి అవినాభావ సంబంధం ఉంది. ఒకటి విడిచి మరొకటి ఉండలేదు. అందుకే పెరుగుతున్న అవినీతికి, రెట్టింపు స్థాయిలో కల్తీ పెరిగిపోతున్నది. ఫలితంగా దేశవ్యాప్తంగా కోట్లాది మంది తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. వాస్తవంగా ఆహార కల్తీ నిరోధక చట్టం 1994 ప్రకారం కఠిన శిక్షలను నిర్దేశించినా అవి అమలుకు నోచుకోవడం లేదనేచెప్పొచ్చు. ప్రజలకు పరిశుభ్రమైన స్వచ్ఛమైన ఆహారం అందేలా చూడడం పాలకుల బాధ్యత. నిత్యావసర ధరలు అదుపు లేకుండా పెరుగుతుండడంతో కొందరు దుకాణదారుల మధ్య పోటీపెరిగి కల్తీకి పాల్పడుతూ తక్కువ ధరలకే సరుకులువిక్రయిస్తున్నారు. మరోవైపు సిద్ధంచేసిన ఆహారంవైపు ఎక్కువ మంది మొగ్గుచూపుతున్నారు. ఈ ఆహార పదార్థాల తయారీలో ముఖ్యంగా తినుబండారాలలో రుచి, రంగు కోసం హానికరమైన రసాయనికాల రంగులను ఉపయోగిస్తున్నారు. మొత్తంమీద కల్తీ కారణంగా భారత్‌లో పదికోట్ల మంది రకరకాల వ్యాధులకు లోనవుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల వెల్లడించింది. 2030నాటికి ఆ సంఖ్యపదిహేను కోట్లకు చేరుకుంటుందని అంచనా. ప్రపంచవ్యాప్తంగా ప్రతి పదిమందిలో ఒకరు కలుషిత ఆహారంవల్ల అనారోగ్యానికి గురవుతున్నట్లు డబ్ల్యుహెచ్ఓ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అంతేకాదు కల్తీకారణంగానే దాదాపునాలుగు లక్షల ఇరవై వేలమంది ప్రాణాలు కోల్పోతున్నట్లు అందులో ఎక్కువగా ఐదేళ్లలోపు చిన్నారులే ఉండడం ఆందోళనకరం. కల్తీతో ప్రధానంగా అతిసారం, కేన్సర్లు దాదాపు రెండువందల రకాలసమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సమస్య ఇంత తీవ్రరూపం దాల్చి విలయతాండవం చేస్తున్నా పాలకులు అవసరం మేరకు శ్రద్ధపెట్టి చర్యలు తీసుకోవడంలేదు. అప్పుడప్పుడు పోలీసుల దృష్టికి వచ్చిన సందర్భాల్లో దాడులు జరుగుతున్నాయి. ఇది రానురాను పెరగడం ఆందోళన కలిగించే అంశం. పశువుల్లో కృత్రిమంగా పాల ఉత్పత్తిని పెంచేందుకు అత్యంత ప్రమాదకరమైన ఆక్సోడోసిన్ ఇంజెక్షన్లు విచ్చలవిడిగా వాడుతున్నవైనం అప్పుడప్పుడు బయటపడుతూనే ఉంది. గతంలో ఒకటి, రెండుసార్లు పెద్దఎత్తున బయటపడినా నిర్దిష్టమైన చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీమళ్లీ పునరావృతం అవుతుంది. ఈ ఇంజెక్షన్ చేయడంవల్ల గేదెలు, సహజంగా ఇచ్చేపాలకంటే రెట్టింపుస్థాయిలో పాలు ఇస్తాయని అంటున్నారు. ఈ ఇంజెక్షన్‌లిచ్చిన గేదెల పాలుతాగితే హార్మోన్ల సమతుల్యం దెబ్బతింటుందని, చిన్నతనంలోనే మోకాళ్ల సమస్యలు తదితర శారీరక రుగ్మతలు సంభవించే అవకాశాలున్నట్లు డాక్టర్లు చెపుతున్నారు. ఇక నూనెల్లో కల్తీగురించి ఎంత తక్కువ మాట్లాడితే అంతమంచిదేమో. పశుకళేబరాల నుంచి తీసిననూనె నిరాటంకంగా సరఫరా అవుతున్న విషయం అనేకసార్లు బయటపడింది. రంగారెడ్డిజిల్లా శంషాబాద్ మండలపరిధిలో ఏకంగా కర్మాగారాన్నే నిర్మించి పశుకళేబరాల నుంచి నూనెతీసి సరఫరాచేస్తున్న ముఠాను గ్రామస్తులే పోలీసులకు పట్టించారు. నిరుపేదల దగ్గర నుంచి కోటీశ్వరుల వరకు నిత్యంవాడే కాఫీ, టీపొడుల్లో కూడా భారీఎత్తున కల్తీ జరుగుతున్నట్లు సమాచారం. ఇందులో జీడిమామిడి కాయ పైపొరతోపాటు ఆకులను ఎండబెట్టిన పొడిని కలుపుతున్నారు. కొన్నిప్రాంతాల్లో ఇనుపరజను కూడా కలుపుతున్నట్లు సమాచారం. అందువల్ల తూకం బాగా పెరిగే అవకాశముంది. ఇలాంటి టీపొడులు వాడితే దానివల్ల తొలిదశలో అజీర్ణంతోప్రారంభమై క్రమంగా అల్సర్‌గా మారి తుదిదశలో కేన్సర్‌కు దారితీసే ప్రమాదముందని డాక్టర్లు చెబుతున్నారు. నిత్యావసర వస్తువుల్లో కూడా కల్తీ అదుపు లేకుండాపోతున్నది. నకిలీ నాసిరకంమందులు కూడా విస్తరించిపోతున్నాయి. వీటి నియంత్రణ విషయంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఇప్పుడు తాజాగా కల్తీ సాక్షాత్తు తిరుపతి వెంకటేశ్వరస్వామినే చుట్టుముట్టింది. ఇప్పటికైనా పాలకులు ఈకల్తీని నిరోధించేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి. ఈభారమంతా పాలకులపైనే వేయకుండా స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామ్యవాదులు ఈకల్తీని నిరోధించేందుకు నడుం కట్టాలి. సమష్టిగా కల్తీపై పోరాటం చేస్తేతప్ప అరికట్టడం సాధ్యం కాదు.

> ప్రయత్నించండి, ఆపేక్షించండి, అన్వేషించండి, కానీ లొంగిపోకండి.



మహాత్మాగాంధీ

> అపజయం అంచుల వరకు పోకుండా లభించే విజయంతో పులకింత ఉండదు.



విలియం పెటర్

# పర్యావరణ పరిరక్షణలో గ్రీన్ హైడ్రోజన్

**భారతదేశం 2030 నాటికి ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడం ద్వారా, భారత్ కార్బన్ ఉద్గారాలను 50 మిలియన్ మెట్రిక్ టన్నుల మేర తగ్గించుకోవచ్చని అంచనా. అదేవిధంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ద్వారా దేశీయంగా ఆరు లక్షలకిపైగా నూతన ఉద్యోగ అవకాశాలు సృష్టించడం, వంద బిలియన్ డాలర్ల మేరకు పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం గ్రీన్ హైడ్రోజన్ రంగంలో ప్రగతిని సాధించడానికి ఇతర దేశాలతో కూడా వ్యూహాత్మక సహకారాలను కలిగిస్తుంది. ముఖ్యంగా యూరోప్, అమెరికా వంటి దేశాల నుంచి సాంకేతిక పరిజ్ఞానాలను, పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తోంది. తద్వారా భారత్ గ్లోబల్ గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతిదారుగా నిలవాలనే లక్ష్యాన్ని సాకారం చేసుకోవడం సులభమవుతుంది.**

డా. చిట్యాల రవీందర్

ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబరు 26న జరుపుకుంటారు. ఈరోజు మానవ ఆరోగ్యం, పర్యావరణం మధ్య ఉన్న సంబంధాన్ని ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. 2024 సంవత్సరానికి సంబంధించి ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం థీమ్ 'ఆరోగ్యకరమైన భవిష్యత్ కోసం ఆరోగ్యకరమైన పర్యావరణాలు'. పర్యావరణాన్ని ఆరోగ్యంగా ఉంచాలనే కృషితోనే భారతదేశం శక్తిస్వావలంబనవైపు దూసుకెళ్తుతోంది. వాతావరణ సంబంధిత సమస్యల్ని అధిగమించి పునర్వినియోగశక్తులపై ఆధారపడే మిషన్లకు పెద్దపీట వేస్తోంది. ఈ కోవలో కీలకమైనది నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్. ఇది శక్తిరంగంలో విప్లవాత్మక మార్పులకు నాందిపలికే ఒక గొప్ప ప్రయాణం. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, వాడకం ద్వారా భారత్ పర్యావరణ పరిరక్షణకు పాటుపడటంతోపాటు, ప్రపంచంలోనే శక్తి దిగ్గజంగా ఎదగాలనే లక్ష్యాన్ని సాకారం చేసుకోవడానికి ప్రయత్నిస్తోంది. ప్రపంచంలోని అత్యంత శుద్ధి కలిగిన ఇంధన వనరుగా నిలిచే హైడ్రోజన్ గురించి ఆలోచించినప్పుడు ఈ గ్యాస్‌ను ఉత్పత్తి చేయడానికి వివిధ పద్ధతులు ఉన్నాయి. అందులో వాతావరణానికి హానికరమైన గ్యాస్ ఉద్గారాలు ఉన్న ఫాసిల్ ఇంధనాలను వాడకుండా, పునర్వినియోగశక్తి వనరులైన సౌరశక్తి, గాలి శక్తి వంటి వనరుల ద్వారా ఉత్పత్తి చేయబడే గ్రీన్ హైడ్రోజన్ పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయడానికి ప్రధానంగా ఎలక్ట్రోలిసిస్ అనే ప్రక్రియను ఉపయోగిస్తారు. ఇందులో నీటిని విభజించి, ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువులను విడగొడతారు. ఈ ఎలక్ట్రోలిసిస్ ప్రక్రియకి అవసరమైన విద్యుత్ పునర్వినియోగ శక్తుల ద్వారా పొందినట్లయితే అప్పుడు అది గ్రీన్ హైడ్రోజన్ అవుతుంది. ఈ విధానంలో కార్బన్ ఉద్గారాలు లేకుండా శక్తి ఉత్పత్తి సాధ్యమవుతుంది. భారతదేశం 2070 నాటికి 'కార్బన్-న్యూట్రల్' లక్ష్యాన్ని సాధించాలనే ఆలోచనతో ముందుకు సాగుతోంది. ఈ భారీ లక్ష్యాన్ని చేరుకోవడంలో ప్రధానమైనది గ్రీన్ హైడ్రోజన్. భారత ప్రధాని నరేంద్రమోడీ 2021లో గ్లాస్గోలో జరిగిన సిఒపి26 శిఖరాగ్ర సదస్సులో చేసిన ప్రకటనలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి. కార్బన్ ఉద్గారాలను తగ్గించడమే కాకుండా కొత్తగా పునర్వినియోగ శక్తి వనరులను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవడం ఈ కార్యక్రమం లక్ష్యం. భారత ప్రభుత్వం ఈ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని, పరిశ్రమలను, ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఈ మిషన్‌ను రూపొందించింది. ఈ పథకం కింద పునర్వినియోగశక్తి వనరుల వినియోగంతో గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తిచేసి, వివిధ పరిశ్రమలలో వాడుకునేందుకు పెద్దపీట వేస్తోంది. ముఖ్యంగా స్టీల్, రసాయన పరిశ్రమలు, రవాణా రంగం వంటి విభాగాల్లో గ్రీన్ హైడ్రోజన్ వినియోగం వాతావరణాన్ని కాపాడే మార్గం అవుతుంది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి వల్ల భారత దేశానికి వివిధ రకాల ప్రయోజనాలుంటాయి. వాటిలో ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, శక్తి స్వావలంబన, ఆర్థిక వ్యవస్థకు కొత్త ఉద్యోగాలు, పెట్టుబడులు వంటి అంశాలు ముఖ్యమైనవి. పర్యావరణ పరిరక్షణలో గ్రీన్ హైడ్రోజన్ కీలక పాత్ర పోషిస్తుంది. సాధారణంగా ఇంధన ఉత్పత్తిలో భారీగా కార్బన్ ఉద్గారాలు వాతావరణానికి హాని చేస్తాయి. కానీ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ప్రక్రియలో వాతావరణాన్ని కలుషితం చేసేవాటిని దారుణంగా తగ్గించుకోవచ్చు. భారతదేశం గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, ఎగుమతుల ద్వారా కొత్తగా ఆర్థిక అవకాశాలను సృష్టించుకోవచ్చు. ప్రపంచంలోని వివిధ దేశాలు కూడా గ్రీన్ హైడ్రోజన్ వనరులను ఆకర్షించుకునే ప్రయత్నంలో ఉండగా, భారత్ ఈ రంగంలో ముందంజలో ఉండాలని ఆశిస్తోంది. తద్వారా భారత్ హైడ్రోజన్ ఎగుమతిదారుగా కూడా ఎదగడానికి ఆస్కారం ఉంది. భారతదేశంలో గ్రీన్ హైడ్రోజన్‌రంగంలో పెట్టుబడులు పెరిగిన కొద్దీ, ఉద్యోగ అవకాశాలు విస్తరిస్తాయి. కొత్తగా శక్తి రంగంలో ఉద్యోగాలను సృష్టించడం వల్ల అనేక మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. పునర్వినియోగశక్తి రంగంలో కొత్త సాంకేతిక పరిజ్ఞానాలపై శిక్షణలు ఇవ్వడం, పరిశ్రమలను స్థాపించడం వంటి చర్యల ద్వారా యువతకు అవకాశం కల్పించవచ్చు. గ్రీన్ హైడ్రోజన్ పథకం సమర్థవంతంగా అమలు కావడానికి కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయి. ముఖ్యంగా శక్తి నిల్వ సాంకేతికత, మౌలిక వసతులు, పెట్టుబడులు, సరైన విధానాల రూపకల్పన వంటి అంశాలు ప్రధాన అవాంతరాలు. హైడ్రోజన్‌ను నిల్వ చేయడం పెద్దసవాల్. ఇది అధికంగా పేలుడు ప్రమాదాన్ని కలిగించే వాయువుగా ఉండటంతోపాటు, దాని ఉత్పత్తి, నిల్వ, రవాణా ఖర్చులు కూడా ఎక్కువగా ఉంటాయి. దీనిని సరైన విధానంలో ఉత్పత్తిచేసి వినియోగించడానికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అవసరం. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి కావాల్సిన మౌలికవసతుల కొరతఉంది. ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి, నీటి అందుబాటు వంటి అంశాలు కూడా పునర్వినియోగ శక్తివనరులపై ఆధారపడి ఉంటాయి. ఈ వనరులను సక్రమంగా ఉపయోగించడానికి కావాల్సిన మౌలిక వసతులు ఏర్పాటు అవసరం. గ్రీన్ హైడ్రోజన్ పథకంలో పెట్టుబడులు పెట్టడానికి కార్పొరేట్ రంగం, ప్రభుత్వాల నుంచి మరింత ఆర్థిక సహాయం అవసరం. దీనివలన పెట్టుబడులు వచ్చినప్పటికీ ఉత్పత్తి ఖర్చులు తగ్గించి, మార్కెట్‌లో పోటీగా నిలబడటం కోసం మరింత ప్రణాళిక అవసరం. భారతదేశం 2030 నాటికి ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని చేరుకోవడం ద్వారా, భారత్ కార్బన్ ఉద్గారాలను 50 మిలియన్ మెట్రిక్ టన్నుల మేర తగ్గించుకోవచ్చని అంచనా. అదేవిధంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ద్వారా దేశీయంగా ఆరు లక్షలకిపైగా నూతన ఉద్యోగ అవకాశాలు సృష్టించడం, వంద బిలియన్ డాలర్ల మేరకు పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం గ్రీన్ హైడ్రోజన్ రంగంలో ప్రగతిని సాధించడానికి ఇతర దేశాలతో కూడా వ్యూహాత్మక సహకారాలను కలిగిస్తుంది. ముఖ్యంగా యూరోప్, అమెరికా వంటి దేశాల నుంచి సాంకేతిక పరిజ్ఞానాలను, పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తోంది. తద్వారా భారత్ గ్లోబల్ గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతిదారుగా నిలవాలనే లక్ష్యాన్ని సాకారం చేసుకోవడం సులభమవుతుంది. ●



# ఉద్యోగ కల్పనతోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ

డాక్టర్ ఎనుకొండ నాగరాజ నాయుడు

అంతర్జాతీయ నివేదికలపై అంతర్జాతీయ కార్మిక సంస్థ, అనేక దేశీయ సర్వేలు మనదేశంలో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని, నిరుద్యోగం పెరిగిపోతున్నదని గణాంక వివరాలతోసహా తెలియచేస్తుంటే పాలకులు మాత్రం భారతదేశంలో అన్ని రంగాలలో అభివృద్ధి శరవేగంగా పరుగులుపెడుతున్నదని ప్రపంచంలో అతిపెద్ద ఐదవ ఆర్థిక వ్యవస్థగా ఉందని, త్వరలో ఐదు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అవుతున్నదని, ఉపాధి అవకాశాలు పెరిగాయని, పేదరికం తగ్గిందని చేసే ప్రచారం ఆశ్చర్యం వేస్తుంది. ఒక దేశ ఆర్థిక వ్యవస్థ ఎంత పటిష్టంగా ఉందో నిర్ణయించడంలో కీలక అంశం నిరుద్యోగం. ఉత్పత్తి కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొంటే ఆదాయాలు పెరిగి వస్తు సేవలకు గిరాకీ ఏర్పడి వస్తుసేవల ఉత్పత్తి అవసరం ఇంకా పెరిగి ఉద్యోగకల్పన జరిగే అవకాశాలు మెరుగవుతాయి. తద్వారా ప్రజల ఆదాయాలు దేశ ఆదాయం పెరిగి ఆర్థికవ్యవస్థ స్థాయి ఐదవదా, నాలుగోవదా అనేది నిర్ణయించబడుతుంది. అంతేగాని దేశంలో పేదరికం నిరుద్యోగిత విపరీతంగా ఉండి ఆర్థిక వ్యవస్థ ఎంత పెద్దదైనా ఏమి ప్రయోజనం. నిరుద్యోగంతో ఉపాధి అవకాశాలు (మేనేజ్రియల్ పోస్టులే కాకుండా స్వయం ఉపాధి కార్యక్రమాలు, ఔత్సాహిక పెట్టుబడిదారులు ఉత్పత్తి కార్యక్రమాలు మొదలైనవి) లేనందున మొత్తం మార్కెట్ పతనం అవుతుంది. ఆర్థిక వ్యవస్థలో వస్తూ సేవల సప్లయ్ డిమాండ్ సమానంగా ఉంటే ఆర్థిక మాంద్యం లేకుండా ఉద్యోగిత ఉత్పత్తులు, ఆదాయాలు తమంతటతామే పురోగతిలో ఉంటాయి. స్వదేశీ, విదేశీ పెట్టుబడులు పరుగులుతీస్తాయి. దేశంలో మూడోవంతు ప్రజలునిరుద్యోగంతో మార్కెట్లోకి పోలేకకొనుగోలు శక్తిలేకుండాఉంటే ఆర్థికమాంద్యం ఏర్పడి మూలధన పెరుగుదల జరగదు. నేడు మనదేశంలో నిరుద్యోగం విశ్వరూపం దాల్చడంతో విదేశీ పెట్టుబడులు 46 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా మన పెట్టుబడులు 50 శాతానికి పడిపోయాయి. ప్రపంచవ్యాప్తంగా కూడా వస్తు సేవల డిమాండ్ పడిపోయి ఉద్యోగంతో ఆర్థిక మాంద్యం ప్రభలమవుతున్నది. ఇండియా ఎంప్లాయ్మెంట్ రిపోర్టు అంతర్జాతీయ కార్మిక సంస్థ కలిసి సంయుక్తంగా రూపొందించిన వివరాల ప్రకారం భారతదేశ శ్రామిక జనాభా 2011లో 61 శాతంగా ఉంటే 2024లో 64శాతంగా ఉంది. యువత ఉపాధి37శాతం తగ్గిపోయింది. భారతదేశం ఉపాధి నివేదిక 2024 ప్రకారం నిరుద్యోగ శ్రామిక శక్తిలో దాదాపు 83శాతం యువత ఉన్నది. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగం కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలు కూడా భర్తీ చేయడం లేదు. ఫలితంగా నిరుద్యోగం పెరుగుతూ ఉంది. ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడం ద్వారా నిరుద్యోగుల సంఖ్యపెరుగుతున్నది. దేశంలో 2014లో బిజెపి పాలన ప్రారంభంలో 389 ప్రభుత్వ రంగ సంస్థల్లో 16.9 లక్షల ఉద్యోగాలుండగా 2022నాటికి 14.6 లక్షలకు తగ్గింది. ఈవిధంగా కేంద్ర ప్రభుత్వ పాలనతో ఉపాధి తగ్గి నిరుద్యోగం పెరిగింది. స్వదేశీ పారిశ్రామిక విధానాలంటూ లేవు. బడా పెట్టుబడిదారుల కనుసన్నలో పారిశ్రామిక రంగం పర్యవేక్షణ జరుగుతున్నందున నిరుద్యోగం దేశంలో పెరగడానికి కారణంగా చెప్పవచ్చు. మన దేశాభివృద్ధికి తోడ్పడే పారిశ్రామిక విధానాలు మనకు ఉన్నప్పుడే దేశంలో ఉపాధి కల్పన జరుగుతుంది. 2047 కల్లా దేశాన్ని ప్రపంచంలోనే వృద్ధిరీత్యా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చాలి అనుకుంటున్న పాలకులు, ఉద్యోగరీత్యా మాత్రం కాదు. 2014లో ప్రధాని బాధ్యతలు చేపట్టినప్పుడు యేటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీఇచ్చారు. ఇప్పుడుమరలా ఉద్యోగ కల్పన కోసం వివిధ పథకాల నిర్వహణ కోసం రెండు లక్షల కోట్లు కేటాయించి 4.1 కోట్ల మందికి ఉద్యోగ కల్పన చేస్తానని అంటున్నారు. కానీ మొదటి ఎనిమిది సంవత్సరాల కాలంలో 7.2లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చామని లోక్‌సభలో మినిస్ట్రీ ఆఫ్ పర్సనల్ అఫైర్స్ తెలియచేసినారు. పాలకుల ప్రకటనకు చేపట్టివిధానాలకు పొంతన లేకుండాపోయింది. ఖాళీగా ఉన్న పదిలక్షలకుపైగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయకుండా ఉద్యోగ కల్పన పేరుతో ప్రైవేటు పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు నిరుద్యోగులు నైపుణ్యాన్ని పెంపొందించేందుకు సబ్సిడీలిస్తే ఉద్యోగ కల్పన సాధ్యమా? పెట్టుబడిదారుల మూలధన సాంద్రత ఆర్టిఫిషియల్ ఇంటెలెజిన్స్ టూల్స్ ప్రాతిపదికన ఉత్పత్తి కార్యక్రమాలు చేపట్టడం వలన నిరుద్యోగ సమస్య తీరదు. శ్రమసాంద్రతఉత్పత్తి పద్ధతులకు వాళ్లు ఎప్పుడో మంగళం పాడారు అనే విషయం పాలకులకు తెలియదా? ఇక ఉద్యోగ కల్పన ప్రభుత్వాలు ఎలా చేయగలవు. ప్రభుత్వాలు ఉద్యోగ కల్పన చేయాలంటే గాంధేయ మార్గమే శరణ్యం. ●

# ప్రజావాక్కు



## మద్యం పాలసీలో మార్పులు చేయాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న మద్యం పాలసీ ఈ నెలాఖరుతో ముగుస్తున్న నేపథ్యంలో కొత్త లిక్కర్ పాలసీ రూపకల్పనపై ప్రభుత్వ మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుచేసిన సందర్భంగా రాష్ట్రప్రజల ప్రయోజనాల దృష్ట్యా పాలసీ రూపకల్పనలో మార్పులు చేస్తూ పూర్తి పారదర్శకత కలిగిన మద్యం పాలసీ తయారు చేసి నియమ నిబంధనలు వందశాతం అమలు జరిగేలా చూడాలి. ముఖ్యంగా మద్యం దుకాణాలు ఏర్పాటు చేసేటప్పుడు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలి. విద్యాలయాలు, దేవాలయాలు, ఆస్పత్రులకు కనీసం ఒక కిలోమీటర్ దూరంలో ఉండేలా చూడాలి. జనావాసాలు, రద్దీ ప్రాంతాల్లో దుకాణాలు ఏర్పాటు చేయడం వలన ప్రజలు తీవ్రసమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈవిషయంలో కచ్చితంగా ప్రజాభిప్రాయ సేకరణ జరిగేలా చూడాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## యదార్థవాది లోక విరోధి

ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన వారు పాలన సక్రమంగా చేయడం లేదు. అసలు ఎన్నికలనేవే సక్రమంగా జరగడంలేదు. అన్నీఅవకతవకలు, మోసాలు, నిత్యావసర ధరలు, నిరుద్యోగం, అత్యాచారాలు, ఆరాచకాలు, ప్రభుత్వ ఆస్తులఅమ్మకాలు, ప్రతిపక్ష నాయకులకు వేధింపులు, నిర్బంధాలు, ఘరానా మోసగాళ్ల దోపిడీలు, రోజురోజుకి పెరిగిపోతున్నాయి. వీటితోపాటు దేశానికి అప్పులా పెరిగిపోతున్నాయి. వీటికి తోడువర్షాలు, వరదలు, ఆస్తినష్టం, ప్రాణనష్టం ఇవన్నీ మనకళ్ల ముందు కనబడుతున్న సమస్యలు. పరిస్థితులు ఇలాఉంటే పాలకులు మాత్రం దేశంలో సమస్యలే లేవని, దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అంటున్నారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## తమకోనీతి, పరులకోనీతి

ఆ రాష్ట్రం, ఈరాష్ట్రం అనికాదు. అన్నిరాష్ట్రాలలోను మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయి. బిజెపి పాలిత రాష్ట్రాలలోఅయితేమరింత ఎక్కువ. అయినా బిజెపి నాయకులు నోరు విప్పి మాట్లాడరు. అదే ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలయితే పెద్ద గొడవచేస్తారు. రాష్ట్రపతి పాలన విధింపునకు ముఖ్యమంత్రి రాజీనామా కు డిమాండ్ చేస్తారు.

-మిథునం, హైదరాబాద్

## బాధ్యతను విస్మరిస్తున్నారు

రెండు జాతుల మధ్య జరుగుతున్న అల్లర్లలో మణిపూర్ అగ్నిగుండంగా మారి జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. సంవత్సరాలు గడుస్తున్నా ఆ జ్వాలలు ఆరటం లేదు. ఉవ్వెత్తున ఎగిసిపడుతూనేఉన్నాయి. ఆ జ్వాలలను చల్లార్చేబాధ్యత దేశానికి ప్రధానమంత్రిగా ఉన్న నరేంద్రమోడీకి ఉంటుంది. కాని ఆయన ఇంతవరకు ఒక్కసారి అయినా మణిపూర్‌లో పర్యటించలేదు. బాధితులను కలుసుకోలేదు. వారిని ఓదార్చలేదు. ఆ రాష్ట్రంలో అసలు ఏ గొడవలు జరగనట్టు అంతా బాగానే ఉన్నట్టుగా ఉన్నారు. దీన్నిబట్టి మోడీ తనబాధ్యతను విస్మరించినట్టు అర్థమవుతోంది. తెలుగు రాష్ట్రాలను వరదలు ముంచేసిన సమయంలోనూ ఆయన తీరుఇలానే ఉంది. బాధిత రాష్ట్రాలకు ప్రధానమంత్రి హోదాలో ఆయన రావాల్సి ఉంటుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## స్పామ్‌కాల్స్‌కు అడ్డుకట్ట వేయాలి

ఫోన్లు ఉపయోగిస్తున్న వారిని ఇటీవల కాలంలో స్పామ్ కాల్స్ తెగ విసిగిస్తున్నాయి. అలాగే స్పామ్ కాల్స్, ఎస్ఎంఎస్‌లతో పాటు ఈ మధ్యకాలంలో సైబర్ నేరగాళ్ల మోసపూరిత కాల్స్ పెరుగుతున్నాయి. రకరకాలుగా బయపెట్టి టెలికం యూజర్లను దోచుకుంటున్నారు. ట్రాయ్ పేరుతో కాల్స్ చేస్తూ మీ నెంబర్‌ను బ్లాక్ చేస్తున్నామని బెదరించి 'ఈడీ' పేరుతో అందినంత దోచుకుంటున్న సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇలాంటి కాల్స్‌ను నిరోధించడానికి ఉన్న అవకాశాలను టెలికం సంస్థలు అన్నీ కలిసి ట్రాయ్ ద్వారా వెంటనే చర్యలు తీసుకుంటే మునుముందు ఎంతో మంది అమాయకులు స్పామ్ కాల్స్‌కు గురికాకుండా ఉంటారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

## డిఎస్సీ ఫలితాలు విడుదల చేయాలి

పదకొండువేల అరవైరెండు టీచర్ పోస్టులకు జులై 18 నుండి ఆగస్టు ఐదు వరకు ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించిన విద్యాశాఖ పరీక్షలు ముగిసి మూడు నెలలు కావస్తున్నా, ఫైనల్ కీ ఇచ్చి 20రోజులు గడుస్తున్నా ఇంతవరకు ఫలితాలు విడుదల చేయలేదు. డి.ఎస్సీ ఫలితాలపై నాన్చివేత ధోరణి వల్ల లక్షల మంది అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారు. వెంటనే పరీక్ష ఫలితాలు విడుదల చేసి వెరిఫికేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసి నియామక ప్రక్రియ పూర్తి చేసి సియం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపి నియామక ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, హైదరాబాద్

# కొత్త టిపిసిసి ముందు పెద్ద సవాళ్లు!



శ్రీనివాస్ గుండోజు

కాంగ్రెస్ పార్టీ అంటేనే గ్రూపు రాజకీయాలకు పెట్టింది పేరు. సీనియర్లు, జూనియర్లు, రెడ్డి సామాజిక వర్గ నేతలు, ఇతర సామాజిక వర్గాలపరంగా కాంగ్రెస్‌కు విచ్చలవిడి రాజకీయ స్వేచ్ఛ ఉంటుంది. ప్రభుత్వాన్ని నడిపే ముఖ్యమంత్రి, పార్టీని నడిపే పిసిసి కాంగ్రెస్‌కు చాలా కీలకం. వీరిద్దరూ సమన్వయంతో సాగితేనే పార్టీ తన బలాన్ని ఎప్పటికప్పుడు నిలుపుకోగలుగుతుంది. లేదంటే శత్రువుకు తావిచ్చినట్టే అవుతుంది. ఇందుకు ఉదాహరణగా గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి, డి.శ్రీనివాసుల బంధాన్ని, అలాగే వైయస్సార్ ద్వయాన్ని చూడవచ్చు. ముఖ్యంగా వైయస్సార్, డిఎస్ ఇద్దరూ వ్యూహాత్మకంగా వ్యవహరించి అటు ప్రభుత్వం, ఇటు పార్టీ వ్యవహారాలను విజయవంతంగా నడిపారు. పార్టీని వ్యూహాత్మకంగా బలపరిచారు. గత దశాబ్దకాలంలో చివరి ఐదేళ్లు తప్ప పార్టీకి సరైన సారథి లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంది. ఎప్పుడైతే రేవంత్‌రెడ్డి టిపిసిసి పగ్గాలు చేపట్టారో అప్పటి నుంచి కాంగ్రెస్ తన పూర్వ వైభవాన్ని పొందుతూ వచ్చింది. మళ్ళీ అధికార పీఠాన్ని చేజిక్కించుకుంది. రేవంత్ టిపిసిసి అధ్యక్షునిగా ఎలాంటి పాత్ర పోషించి తెలంగాణలో వేళ్లూనుకుపోయినా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎలా కూలగొట్టారో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఒక జాతీయ పార్టీకి అధ్యక్షునిగా వ్యవహరించే నేత దగ్గర ఉండాల్సిన వ్యూహాలు, ధైర్య సాహసాలతో కూడిన నిర్ణయాలు, వాక్ చాతుర్యం, నాయకత్వలక్షణాలు రేవంత్‌రెడ్డిలో ప్రస్ఫుటంగా ఉన్నాయి కాబట్టే టిపిసిసిగా 100కు 100శాతం సక్సెస్ అయి, పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకువచ్చాడని భావించవచ్చు. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్‌రెడ్డి టిపిసిసి పదవి నిర్వహించడం సరికాదనే నేపథ్యంలో టిపిసిసికి అధ్యక్షుడిని నియమించింది అధిష్ఠానం. ఈ నేపథ్యంలో గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలఫలితాల్లో టిపిసిసి ఇంచార్జ్‌గా, ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి కృషిని ప్రస్తుతం నియమితులైన కొత్త టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది. అయితే, కొత్తగా కాంగ్రెస్ రాష్ట్రఅధ్యక్ష పగ్గాలు చేపట్టడంతో మహేష్ కుమార్ గౌడ్ రాజకీయ ప్రస్థానంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మహేష్ కుమార్ గౌడ్ 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఆయన ఆ తరువాత పీసీసీ కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా, పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి 2018లో నిజామాబాద్ అర్బన్‌టికెట్ ఆశించినప్పటికీ ఆయనకు పార్టీ ఆ స్థానాన్ని కేటాయించలేదు. 2014 సెప్టెంబర్ 18న రాష్ట్ర ఎన్నికల కమిటీలో కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ కన్వీనర్‌గా, 2021 జూన్ 26న పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, 2022 డిసెంబర్ 10న కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కార్యనిర్వాహక కమిటీలో ప్రత్యేక ఆహ్వానితుడిగా, 2023 జూన్ 20న టిపిసిసి ఎన్నికల కమిటీలో సభ్యుడిగా నియమితులయ్యారు. 2024 జనవరి 29న శాసనమండలిలో ఎమ్మెల్యే కోటాలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టిపిసిసి అధ్యక్షుడిగా సెప్టెంబర్ 6న కాంగ్రెస్ అధిష్ఠానం నియమించగా, సెప్టెంబర్ 15న బాధ్యతలు చేపట్టారు. క్లుప్తంగా ఇదీ మహేష్ కుమార్ గౌడ్ రాజకీయ ప్రస్థానం. మరి అలాంటి నాయకుడు గ్రూపు రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న మహా సముద్రం లాంటి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష పదవిని ఎంత వరకు సమర్థవంతంగా నిర్వహించగలడనే ప్రశ్నలు ప్రస్తుతం నెలకొన్నాయి. చిన్నపాటి ప్రోటోకాల్ సమస్యతోనే బజారున పడే ఉదంతాలు కాంగ్రెస్ పార్టీలో కోకొల్లలు. పార్టీలో సీనియర్లు, జూనియర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, వీరందరి మధ్య సమన్వయం కుదుర్చుకొని ఏకతాటి మీదికి తీసుకురావడం ఒక పెద్ద టాస్క్ అయితే ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఎటాకింగ్‌ను తట్టుకొని, అందుకు తగ్గట్టు సమర్థవంతమైన, వ్యూహాత్మక ఎత్తుగడలతో పార్టీని ముందుకు నడిపించాల్సి ఉండటం మరో అతిపెద్ద టాస్క్‌గా భావించాలి. మరి కొత్త టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ రెండు అతి పెద్ద టాస్కులను సమర్థవంతంగా నిర్వహించగలడా అనేది ప్రస్తుతం మిలియన్ డాలర్ క్వశ్చన్. ఇక గత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పర్ఫామెన్స్ రాష్ట్రంలో చెప్పుకోదగ్గట్టుగా నమోదు కాలేదు. చెప్పుకోదగిన ఎమ్మెల్యేల సంఖ్యలేని బిజెపికి సమానంగా మాత్రమే కాంగ్రెస్ ఎంపీ స్థానాలు గెలిచియావరేజ్‌గా నిలిచింది. రాష్ట్రంలో ప్రధాన శత్రువైన బీఆర్ఎస్ క్రమక్రమంగా తిరిగి తన పూర్వ వైభవాన్ని పొందేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అమలు కాని హామీలపై బీఆర్ఎస్ గట్టిగానే ఫోకస్‌చేస్తోంది. ప్రజాక్షేత్రంలో రుణమాఫీ నుంచి పాక్షికంగా అమలైన కొన్ని పథకాలపై, ఇంతవరకు అసలు అమలు కాని పథకాల హామీలపై బీఆర్ఎస్ ఫోకస్ చేస్తోంది. ఈ నేపథ్యంలో కాకలుదీరిన బీఆర్ఎస్ ఎత్తుగడలను కొత్త టిపిసిసి అధ్యక్షుడు సమర్థవంతంగా ఎదుర్కోగలరా అనేది ప్రస్తుతానికి ప్రశ్నార్థకమే. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ఇరు పార్టీలకు ప్రధానమైనవి. స్థానికసంస్థల ఎన్నికలను బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ తిరిగి బస్సుయాత్రను ప్రారంభించే అవకాశాలున్నాయి. గత కొంతకాలంగా వ్యూహాత్మక మౌనం పాటిస్తున్న గులాబీ బాస్ తిరిగి ప్రారంభించబోయే ప్రచార కార్యక్రమాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని హామీలపై ప్రధానంగా ఫోకస్‌చేసే అవకాశాలున్నాయి. అలాగే సంపూర్ణంగా అమలు కాని రుణమాఫీతో పాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన పథకాలను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయని తీరును ప్రజాక్షేత్రంలో ఎండగడుతూ ముందుకు దూసుకుపోయే అవకాశాలు ఉన్నాయి. ఎంపీ ఎన్నికలు కేంద్రానికి సంబంధించినవి ప్రధానమంత్రి ఎంపికకు సంబంధించినవి అని తమ ఫెయిల్యూర్‌ను సమర్థించుకున్న బీఆర్ఎస్, స్థానిక సంస్థల ఎన్నికలను మాత్రం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని కాంగ్రెస్‌కు ధీటుగా స్థానాలను తెలుసుకోవాలని భావిస్తోంది. ఫలితంగా స్థానిక సంస్థల ఎన్నికలను కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల తాజా తీర్పుగా భావించేలా చిత్రీకరించేందుకు గులాబీ పార్టీ వ్యూహాత్మకంగా ముందుకు సాగే అవకాశాలున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే కాకుండా టిపిసిసి అధ్యక్షుని మొదటిటాస్క్‌గా భావించాల్సి ఉంటుంది. మరి అంతకు ప్రధాన వార్తల్లో ఎటాకింగ్‌గా ఉపన్యాసాలు ఇవ్వని కొత్త టిపిసిసి ఎంత వరకు ఈ టాస్క్‌ను విజయవంతంగా పూర్తి చేయగలరనే విషయంపై ప్రస్తుతం అనుమానాలు నెలకొన్నాయి. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ కుమార్ గౌడ్ పార్టీలో తనకంటే సీనియర్లను, జూనియర్లను, ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న నేతలను, సామాజిక వర్గాలపరంగా ముఖ్య నేతలను కలుపుకొని బీఆర్ఎస్ పార్టీని వ్యూహాత్మకంగా ఎలా ఎదుర్కొంటారు? రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను ఎలా గెలుపొందగలరు అనేది ప్రస్తుతానికి అతి పెద్ద సవాలుగా భావించవచ్చు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌కు ఆశాజనకంగా రాబట్టగలిగితే.. మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ మొదటి పరీక్షలో పాస్‌అయినట్టే. ●

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

## తమిళనాడులో ఘోర ప్రమాదం..

### ఆరుగురు మృతి, 14 మందికి తీవ్ర గాయాలు

**చెన్నై, సెప్టెంబరు 25:** తమిళనాడులోని ఉలుందూరుపేట సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మెట్టటూరు సమీపంలో టూరిస్ట్ వాహనం రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 16 మంది గాయపడ్డారు. వీరిని వెంటనే విల్లుపురం ముండియంబాక్కం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో పలువురికి తీవ్ర గాయాలు కావడంతో వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మృతుల సంఖ్య ఇంకాపెరిగే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. టూరిస్ట్ వాహనంలో ఉన్నవారు తిరుచెందూర్ మురుగన్ ఆలయంలో స్వామివారి దర్శనం చేసుకుని తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. వాహనం డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వల్లే ప్రమాదం జరిగిందని అనుమానిస్తున్నారు. చనిపోయిన వారిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. వీరు ఆరణి సమీపంలోని మంబాక్కం నుంచి తిరుచెందూర్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు, కళ్లకురిచ్చి జిల్లా సూపరింటెండెంట్ రజత్ చతుర్వేది ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

# 'ముడా' స్కాంపై విచారణకు ప్రత్యేక కోర్టు ఆదేశం



## విచారణకు సిద్ధమన్న సిద్దరామయ్య

**బెంగళూరు, సెప్టెంబరు 25:** 'ముడా' కుంభకోణంలో తానువిచారణ ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పష్టం చేశారు. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కేసు కీలక మలుపులు తిరుగుతోంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన విచారణను కర్ణాటక లోకాయుక్తకు అప్పగిస్తూ బెంగళూరు ప్రత్యేక కోర్టు బుధవారం ఆదేశాలు జారీ చేసింది. కర్ణాటక లోకాయుక్త మైసూరు పోలీసులు ముడా స్కామ్‌పై విచారణ జరిపి మూడు నెలల్లోగా నివేదిక సమర్పించాలని ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి సంతోష్ గజానన్ భట్ ఆదేశించారు. సిద్ధరామయ్య భార్య పార్వతికి 14 స్థలాలను చట్ట విరుద్ధంగా 'ముడా' కేటాయించిందనే ఆరోపణలను సిద్ధరామయ్య ఎదుర్కొంటున్నారు. తనపై విచారణకు గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ సిద్ధరామయ్య వేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు తోసిపుచ్చింది.

ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టును పిటిషనర్ స్నేహమయి కృష్ణ ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో సిఎం తాజాగా స్పందించారు. నేను ఈ కేసులో పోరాడతాను. దేనికి నేను భయపడను. విచారణను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాను. న్యాయపరంగా ఎదుర్కొంటాను అని పేర్కొన్నారు. ఈ కేసులో సిద్ధరామయ్యకు హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలిన విషయం తెలిసిందే.

ఈ కుంభకోణానికి సంబంధించి తనను విచారించేందుకు గవర్నర్ అనుమతి మంజూరు చేయడాన్ని సిఎం హైకోర్టులో సవాల్ చేయగా ఆ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ చర్యలు చట్టప్రకారం ఉన్నాయని కోర్టు వ్యాఖ్యానించింది. ఆయన చర్యల్లో ఎలాంటి లోపాలు లేవని, ఈ కేసులో పేర్కొన్న అంశాలు విచారణ చేయాల్సి ఉందని స్పష్టం చేసింది.

మరోవైపు సిఎం సిద్ధరామయ్యపై బిజెపి విరుచుకుపడింది. ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును గౌరవించి ముఖ్యమంత్రి స్థానానికి రాజీనామా చేయాలని ఆ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ముడా అక్రమాల నేపథ్యంలో ముఖ్యమంత్రిని విచారించేందుకు గవర్నర్ గెహ్లాట్ అనుమతినివ్వడం సబబేనని న్యాయస్థానం స్పష్టం చేసిందని తెలిపారు.

కొద్ది నెలలుగా ప్రభుత్వ వైఫల్యాలు, అక్రమాలపై నిరంతర పోరాటం చేస్తున్నామని గుర్తు చేశారు. ముడా స్థలాల కేటాయింపుల్లో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుటుంబసభ్యులు లబ్ధి పొందటం, అందుకు ముఖ్యమంత్రి అధికారాన్ని దుర్వినియోగం చేసినట్లు రుజువులతో సామాజిక కార్యకర్త టిజె అబ్రహాం గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయనతో పాటు స్నేహమయి కృష్ణ, ప్రదీప్‌కుమార్ ముఖ్యమంత్రిపై ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదుల మేరకు ఆగస్టు 16న సిఎంను విచారించాలంటూ గవర్నర్ ఆదేశించారు. ఈ ఆదేశాలను రద్దు చేయాలని మంత్రివర్గం తీర్మానించగా దానిని గవర్నర్ తోసిపుచ్చారు. దాంతో సిఎం హైకోర్టును ఆశ్రయించగా ఆ పిటిషన్‌ను కొట్టివేసింది.



'ముడా' స్కాంలో సిఎం సిద్దరామయ్య రాజీనామా డిమాండ్ చేస్తూ బుధవారం బెంగళూరులో నిరసన ప్రదర్శన జరిపిన జెడి (ఎస్) కార్యకర్తలు

# లెబనాన్‌పై బాంబుల వర్షం..

### 550 మంది మృతి



**బీరుట్, సెప్టెంబరు 25:** ఇజ్రాయెల్, హెజ్బొల్లా పూర్తిస్థాయి యుద్ధం దిశగా పయనిస్తున్నట్లు కనిపిస్తున్నాయి. ఇజ్రాయెల్ కూడా దక్షిణ లెబనాన్‌పై దాడులు కొనసాగించింది. దీంతో దాడుల్లో దాదాపు 558 మంది మరణించారు. వందలాది మంది గాయపడ్డారు. మరోవైపు లెబనాన్‌లోని బీరుట్, సిడాన్ నగరాల్లో నిర్వాసితుల కోసం తాత్కాలిక శిబిరాలను ఏర్పాటు చేశారు. హోటళ్లన్నీ పూర్తిగా బుక్ అయిపోయాయి. గదుల ధరలను హోటల్ యాజమాన్యాలు విపరీతంగా పెంచేశాయి. వసతి దొరకని యుద్ధ బాధితులు పార్కులు, కార్లలోనే నిద్రపోతున్నారు. లెబనాన్ ఆరోగ్యశాఖ మంత్రి ఫిరాస్ అబియాద్ విలేకరులతో మాట్లాడుతూ ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 558 మరణించారని, 1,835 మంది గాయపడ్డారని చెప్పారు. గాయపడిన వారిని 54 మందిని ఆసుపత్రుల్లో చేర్పించినట్లు తెలిపారు. మృతుల్లో నలుగురు పారామెడిక్స్ ఉన్నారని, గాయపడిన వారిలో 16 మంది పారామెడిక్స్, ఫైర్‌ఫైటర్స్ ఉన్నారని వివరించారు. లెబనాన్‌లో ఓ జర్నలిస్టు లైవ్ టివిలో ఇంటర్వ్యూ ఇస్తున్న సమయంలో ఓ మిస్సైల్ వచ్చి అతని ఇంటిపై పడింది. ఆ సమయంలో జర్నలిస్టు ఫాది బౌదయా వెనుక ఉన్న నిర్మాణ భాగం కూలిపోయింది. మిరాయా ఇంటర్నేషనల్ నెట్వర్క్ ఎడిటర్ అయిన ఫాది బౌదయా ఒక్కసారి కిందపడిపోయారు. స్క్రీన్ కూడా ఊగిపోయింది. ఇంటిపై మిస్సైల్ పడిన క్షణం లైవ్ టివిలో కవర్ అయింది. ప్రస్తుతం ఆ ఫుటేజి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. వార్తలు చదువుతున్న బౌదయా ఒక్కసారిగా మూగబోయాడు. పేలుడుతో పాటు అతను కూడా గట్టిగా అరిచాడు. ఈ ఘటనలో అతనికి స్వల్ప గాయాలు అయ్యాయి.

# కాశ్మీర్ ఎన్నికలకు 15 మంది విదేశీ దౌత్యవేత్తలు



## జమ్ముకాశ్మీర్‌లో రెండో విడత పోలింగ్ ప్రశాంతం

**శ్రీనగర్, సెప్టెంబరు 25:** జమ్మూకశ్మీర్‌లో దశాబ్దం తరువాత జరుగుతున్న ఎన్నికలు. ఆర్టికల్ 370 రద్దు అనంతరం జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు. బుధవారం ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రారంభమైంది. పీర్ పంజాల్ పర్వత శ్రేణికి ఇరువైపులా ఉన్న శ్రీనగర్, బడ్‌గామ్, రాజౌరీ, పూంఛ్, గందేర్‌బల్, రియాసీ జిల్లాల్లోని 26 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. ఈ విడతలో 25.78 లక్షల మంది ఓటర్లు 239 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు. 3,502 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరుగుతోంది. వాటిలో 1,056 పోలింగ్ కేంద్రాలు పట్టణాల్లో, 2,446 గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల పోలింగ్ ప్రక్రియను 15మంది విదేశీ దౌత్యవేత్తల బృందం పరిశీలిస్తుంది. అందులో భాగంగా ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో ఈ ప్రతినిధుల బృందం పర్యటిస్తున్నది. ఆ క్రమంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు హక్కు వినియోగించుకొనేందుకు బారులు తీరిన ప్రజలతో ఈ ప్రతినిధుల బృందం మాట్లాడింది. జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను పరిశీలించేందుకు 15 మంది విదేశీ దౌత్యవేత్తల బృందం ఈ రోజు ఉదయం శ్రీనగర్ చేరుకుంది. ఈ ప్రతినిధి బృందానికి యుఎస్ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ జోర్గాన్ అంద్రూస్ నేతృత్వం వహిస్తున్నారు. మరో రెండు రోజులపాటు రాష్ట్రం ఈ దౌత్యవేత్తల బృందం పర్యటించనుంది.

ఈ సందర్భంగా వివిధ వర్గాల ప్రజలతో ఈ బృందం భేటీ కానుంది. ఈ ప్రతినిధి బృందం వెంట భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన ఉన్నతాధికారి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న చర్యలపట్ల విదేశీ ప్రతినిధుల బృందం హర్షం వ్యక్తం చేసిందన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరడం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేసిందన్నారు. జమ్మూకశ్మీర్‌లో రెండు, మూడు విడతల్లో ఎన్నికల పోలింగ్ జరగనుందని వాటిని పరిశీలించేందుకు న్యూఢిల్లీలోని వివిధ రాయబార కార్యాలయాల ద్వారా వివిధ దేశాల నుంచి 20 మంది దౌత్యవేత్తలను ఆహ్వానించామని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారి తెలిపారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో మొత్తం 90 స్థానాలున్నాయి. ఈ ఎన్నికలు మూడు దశల్లో జరుగుతున్నాయి. సెప్టెంబరు 18న తొలి విడత పోలింగ్ పూర్తయింది. రెండో విడత నేడు జరుగుతుంది. ఇక మూడో విడత అక్టోబరు 1వ తేదీన జరగనుంది. తొలి విడతలో 61 శాతానికిపైగా పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల ఫలితాలు అక్టోబరు 8న వెలువడనున్నాయి.

# పూరీ జగన్నాథ ఆలయంలో నెయ్యి నాణ్యతపై పరిశీలన



**ఒడిశా, సెప్టెంబరు 25:** తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు పలు నివేదికలు స్పష్టం చేశాయి. ఈ నేపథ్యంలో ఒడిశా ప్రభుత్వం అప్రమత్తమైంది. పూరీ జగన్నాథుడికి నైవేద్యంగా సమర్పించే పదార్థాల్లో వినియోగించే నెయ్యి నాణ్యతను పరీక్షించాలని నిర్ణయించింది. ఈ మేరకు పూరీ జిల్లా కలెక్టర్ సిద్ధార్థ శంకర్ స్వైన్ బుధవారం పూరీలో వెల్లడించారు. శతాబ్దం నుంచి జగన్నాథుడికి వివిధ రూపాల్లో ప్రసాదాలు సమర్పిస్తున్నామని తెలిపారు. అయితే ఏ నాడు విమర్శలు అయితే రాలేదన్నారు. జగన్నాథుడి ప్రసాదం తయారీలో ఒడిశా మిల్క్ ఫెడరేషన్ సంస్థ తయారు చేసిన నెయ్యినే వినియోగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కేవలం సందేహాన్ని నివృత్తి చేసుకునేందుకే ఈ నెయ్యి నాణ్యతను పరీక్షించాలని నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. గతంలో గుడి ఆవరణలో దీపాలు వెలిగించేందుకు కల్తీ నెయ్యి వినియోగించినట్లు గుర్తించామని, జగన్నాథస్వామి దేవాలయంలో విధులు నిర్వహిస్తున్న జగన్నాథ స్వైన్ మహాపాత్ర ఈ సందర్భంగా గుర్తు చేశారు.

దీంతో ఆ నెయ్యి సరఫరాను దేవాలయ ఉన్నతాధికారులు నిలిపి వేశారన్నారు. భక్తుల విశ్వాసమే తమకు ముఖ్యమని ఈ సందర్భంగా మహాపాత్ర గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో వెంకన్న లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించినట్లు ఎన్‌డిడిబి నివేదిక వెల్లడించింది. దీంతో చంద్రబాబు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటు చేసిన విషయం విదితమే.



## గుజరాత్‌లో కారును ఢీకొన్న లారీ

### ఏడుగురి మృతి

**గుజరాత్, సెప్టెంబరు 25:** గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సబర్‌కాంతా జిల్లాలోని హిమ్మత్‌నగర్ వద్ద కారు - లారీ ఢీకొన్నాయి. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రులకు తరలించారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రమాదానికి అతివేగమే కారణమని పోలీసులు నిర్ధారించారు. కారు పూర్తిగా ధ్వంసమైంది. కారు శ్యామలజీ నుంచి అహ్మదాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

## హర్యానాలో బిజెపికి మద్దతు పెరుగుతోంది: మోడీ

**చండీగఢ్, సెప్టెంబరు 25:** హర్యానాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిజెపికి ప్రజల మద్దతు పెరుగటంతో కాంగ్రెస్‌కు ఆశలు సన్నగిల్లుతున్నాయన్నారు. కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా, బంధుప్రీతితోనే వ్యవహరిస్తోందని విమర్శించారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలోనే ప్రభుత్వ వ్యవస్థలో అవినీతి పురుడు పోసుకుందని దుయ్యబట్టారు. ఆ పార్టీ హర్యానాను వారి వారసులకు, మధ్యవర్తులకు అప్పగించిందని మండిపడ్డారు. ప్రస్తుతం బిజెపి ప్రభుత్వ హయాంలో వ్యవసాయ, పరిశ్రమల రంగాల్లో దేశం అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. పారిశ్రామిక వృద్ధితోనే దళితులు, పేదల సాధికారత ముడిపడి ఉందని అంబేద్కర్ పేర్కొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని ప్రసంగిస్తున్న సమయంలో ఓ బాలుడు తాను గీసిన మోడీ చిత్రాన్ని చూపుతుండటం ఆయన గమనించారు. తన చిరునామా రాసి, ఆ చిత్రాన్ని భద్రతా సిబ్బందికి అందించాలని బాలుడిని కోరారు. కాగా, కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ బిజెపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రైతులకు బిజెపి ద్రోహం చేసిందని, వారు తమ సమస్యలను చెప్పుకోవడానికి వస్తే పోలీసులతో లాఠీచార్జ్ చేయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2021లో వ్యవసాయ సాగుచట్టాలు రద్దు చేసిన తర్వాత కేంద్రం రైతులకు ఇచ్చిన హామీలు ఎటు పోయాయని ఆయన ప్రశ్నించారు.



రైతుల డిమాండ్లు తీరుస్తామని హామీ ఇచ్చిన బిజెపి నేతలు ఇప్పుడు ఎక్కడికి వెళ్లారంటూ దుయ్యబట్టారు. మోడీ సర్కార్‌పై హర్యానా రైతులు పూర్తిగా నమ్మకం కోల్పోయారని పేర్కొన్నారు. 90 స్థానాలున్న హర్యానా శాసన సభకు అక్టోబరు 5న పోలింగ్ జరగనుండగా, జమ్మూకాశ్మీర్‌తో పాటే అక్టోబరు 8న ఫలితాలు వెల్లడించనున్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 82 కిలోల గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి చెప్పారు. ఆయన బుధవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ పరిధిలో విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. లొద్దపుట్టి ధనరాజ తులసమ్మ టెంపుల్ జాతీయ రహదారి ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఒడిశా గంజాం జిల్లా బెరూ ్యల్‌బాడినకు చెందిన బభ్రుబెహాన్ స్వైన్ మరియు మహారాష్ట్ర నాసిక్ జిల్లా భజరంగ్‌నగర్‌కు చెందిన లలిత్ ప్రదీప్ ఖైనర్ అరెస్ట్ చేసినట్లు చెప్పారు. కిలో గంజాయికు 500రూపాయలు కిరాయి తీసుకుని వీటిని తరలిస్తున్నట్లు చెప్పారు వీరిద్దరు సునీల్ పొలాట వద్ద ఆరు బ్యాగుల్లో గంజాయిని తీసుకుని తరలిస్తున్నట్లు చెప్పారు.

# మళ్లీ శాంతి సదస్సు జరుపుతాం

## ఐరాస సమావేశంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

**న్యూయార్క్, సెప్టెంబరు 25:** రెండేళ్ల నుంచీ కొనసాగుతోన్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఎప్పుడు ముగిసిపోతుందా అని యావత్ ప్రపంచం ఎదురుచూస్తోంది. సంపూర్ణంగా యుద్ధాన్ని ముగించేందుకు రెండోదఫా శాంతి సదస్సును నిర్వహించేందుకు సిద్ధం అవుతున్నామని, దానికి ఇప్పటికే భారత్‌ను ఆహ్వానించామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు. ఐరాస భద్రతా మండలి సమావేశంలో భాగంగా ఆయన ప్రసంగించారు. ఎన్నో అంతర్జాతీయ నేరాలకు పాల్పడుతోన్న రష్యా అధ్యక్షుడు పుతిన్ తనంతట తాను ఆగరని ఎద్దేవా చేశారు. "రష్యా యుద్ధాన్ని ఆపాలని నిజంగా కోరుకుంటే ఏం చేయాలో అందరికీ తెలుసు. అందుకోసం ఎలాంటి అనవసర విభజనలు సృష్టించకుండా ఐక్యతతో పనిచేయడం ఆవశ్యకం. యుద్ధాన్ని పూర్తిగా ముగించడానికి రెండోదఫా శాంతి సదస్సు నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఆ సదస్సుకు యూఎన్ ఛార్టర్‌ను గౌరవించే అన్ని ప్రధాన దేశాలకు మేం ఆహ్వానంపంపాం. చైనా, బ్రెజిల్‌ను ఆహ్వానించాం. భారత్‌కు ఇప్పటికే ఆహ్వానం పంపాం. ఈ విషయమై ఆఫ్రికా, లాటిన్, మధ్యప్రాశ్చ, ఐరోపా, సెంట్రల్ ఆసియా, ఉత్తర అమెరికా, పసిఫిక్ దేశాలతో పనిచేస్తున్నాం. శాంతి ప్రక్రియలో అన్ని దేశాలకు సమాన ప్రాముఖ్యం ఉంది. మొత్తంగా కావాల్సింది శాంతి మాత్రమే. శాంతి సాధనకు అవసరమైన శక్తి ఉంది. కానీ కావాల్సింది సంకల్పమే" అని జెలెన్‌స్కీ మాట్లాడారు. రష్యాతో చర్చలు అనే ఆలోచనను తిరస్కరించిన జెలెన్‌స్కీ, ఆ దేశాన్ని బలవంతంగా శాంతి ఒప్పందంలోకి తీసుకురావాలని వ్యాఖ్యానించారు. "రష్యా అధ్యక్షుడు పుతిన్ అంతర్జాతీయ నేరాలకు పాల్పడుతున్నారు. ఎన్నో నిబంధనలను ఉల్లంఘించారు. ఆయన తనంతట తాను ఆగరు. అందుకే ఈ యుద్ధం ఆగదు. ఇది చర్చల ద్వారా సద్దుమణగదు" అని ఉక్రెయిన్ అధ్యక్షుడు అన్నారు. ఏదో ఒకరోజు యుద్ధం ముగిసిందని ఇదే హాల్‌లో మాట్లాడుకుంటామన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సైనికచర్య మగింపుదిశగా ఐరాస పనిచేస్తుందనే విశ్వాసం ప్రకటించారు. ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు ఎలాంటి తోడ్పాటు అవసరమైనా అందించేందుకు సిద్ధమని భారత ప్రధాని నరేంద్రమోడీ పునరుద్ఘాటించిన సంగతి తెలిసిందే. ఐరాస సమావేశాలకు వచ్చిన వీరిద్దరు సోమవారం న్యూయార్క్‌లో 45 నిమిషాలసేపు ద్వైపాక్షికంగా భేటీ అయ్యారు. ఉక్రెయిన్‌లో శాంతి, స్థిరత్వాలు నెలకొనడానికి అన్ని విధాలా మద్దతునిస్తామని తాను భరోసా ఇచ్చినట్లు మోడీ 'ఎక్స్'లో వెల్లడించారు. గత నెలలో ఉక్రెయెన్‌కు తాను వెళ్లినప్పుడు తీసుకున్న నిర్ణయాల అమలుపైన సమీక్షించినట్లు చెప్పారు. దీర్ఘకాలం నిలిచేలా శాంతియుత పరిష్కారం కుదిరేందుకు సంపూర్ణంగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

యుద్ధం ఎప్పుడు ముగిసేది కాలమే చెబుతుందని, ఘర్షణకు ముగింపు పలకడంపైనే ప్రపంచ నేతలందరి దృష్టి ఉందని చెప్పారు. భారత్‌తో వివిధ రంగాల్లో సంబంధాలు బలోపేతం చేసుకోవడానికి తాము చురుగ్గా ప్రయత్నిస్తున్నామని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. తమ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు స్పష్టమైన భరోసా ఇచ్చి నందుకు భారత్‌కు రుణపడి ఉంటానని అన్నారు. ఇరువురు నేతలు భేటీ కావడం గత మూడు నెలల్లో ఇదిమూడోసారి.

# ఆత్మరక్షణకే కాల్పులు

## బద్లాపూర్ నిందితుడి ఎన్‌కౌంటర్‌పై సిఎం షిండే

**ముంబయి, సెప్టెంబరు 25:** మహారాష్ట్రలోని థాణె జిల్లా బద్లాపూర్‌లో ఇటీవల ఓ పాఠశాలలో ఇద్దరు చిన్నారులపై స్వీపర్ లైంగిక దాడికి పాల్పడిన ఘటన సంచలనం రేపింది. నిందితుడు రెండు రోజుల క్రితం పోలీసుల ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే స్పందిస్తూ, నిందితుడి పట్ల పోలీసుల చర్యను సమర్థించారు. 'పోలీసులు ఆత్మరక్షణ కోసమే నిందితుడిపై కాల్పులు జరిపారని' సిఎం శిండే పేర్కొన్నారు. "షోపీస్‌లా పోలీసుల వద్ద తుపాకీలు లేవు. వారు ఆత్మరక్షణ కోసమే ప్రతిస్పందించారు. ఈ ఘటనపై ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయి.

అతడిని కావాలనే పారిపోయేలా చేసినట్లు ఆరోపిస్తున్నాయి. ఒకవేళ అతడు తప్పించుకుని ఉంటే ఏం జరిగేది? దురదృష్టవశాత్తు ఎన్‌కౌంటర్‌లో పోలీసులకు గాయాలయ్యాయి. మనమంతా వారికి మద్దతివ్వాలి" అని ఏక్‌నాథ్ శిండే వ్యాఖ్యానించారు. "నలుగురు భార్యల్లో ఒక మహిళ నిందితుడిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. అతడు రాక్షసుడంటూ తన ఆవేదనను తెలిపింది. తన కుమార్తెలతో సమానమైన చిన్నారులపై అతడు ఏ విధంగా ప్రవర్తించి ఉంటాడో ఒక్కసారి ఊహించండి. ఇదొక దురదృష్టకర ఘటన" అని పేర్కొన్నారు. కాగా, బద్లాపూర్ పాఠశాలలో ఇద్దరు చిన్నారులపై స్వీపర్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన సంచలనంగా మారింది. ఈ క్రమంలోనే



నిందితుడిపై మొదటి భార్య పెట్టిన కేసులో భాగంగా అతడిని ప్రశ్నించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. తలోజా జైలు నుంచి బద్లాపూర్‌కు తీసుకొస్తున్న సమయంలో పోలీసులపై నిందితుడు తిరగబడ్డాడు. వారి వద్ద తుపాకీ లాక్కుని కాల్పులు జరిపాడు. దీంతో పోలీసులు ఎదురు కాల్పులు జరపటంతో నిందితుడు తీవ్రంగా గాయపడ్డాడు. నిందితుడిని ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ సంఘటన ప్రస్తుతం రాజకీయ దుమారం రేపుతోంది. మృతుడి తండ్రి వేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా పోలీసులకు న్యాయస్థానం పలు ప్రశ్నలు సంధించింది. నిందితుడు కాల్చిన ఆ రెండు బుల్లెట్లు ఎక్కడ? అంటూ ప్రశ్నించింది. పోలీసుల చర్యకు స్పందించిన సిఎం వ్యాఖ్యలు చేశారు.

# 27న ప్రవాసి ప్రజావాణి ప్రారంభం

## గల్ఫ్‌కార్మికులు ఎన్నారైల కోసం ప్రజాభవన్‌లో ప్రత్యేక కౌంటర్

**హైదరాబాద్,సెప్టెంబరు 25,ప్రభాతవార్త:** హైదరాబాద్ బేగంపేటలోని మహాత్మా జోతి బా పూలే ప్రజాభవన్‌లో ఈనెల 27 శుక్రవారం ఉదయం 10 గంటలకు గల్ఫ్ కార్మికులు ఎనానన్నరైల కోసం" ప్రవాసీ ప్రజావాణి" ప్రత్యేక కౌంటర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రారంభించనున్నారు. గల్ఫ్ దేశాలల్లో పనిచేస్తున్న తెలంగాణ కార్మికుల సమ్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావడానికి బాధితులకు ఒక వేదికను నిరంతరం కొనసాగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంది. ప్రతి మంగళ,శుక్రవారాల్లో ప్రవాసి ప్రజావాణి నిర్వహించనున్నారు. గల్ఫ్‌లో పని చేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ఈ వేదిక ఉపయోగించుకోవాలని టిపిసిసి ఎన్నారై సెల్ చైర్మన్ అంబాసిడార్ డా. బిఎంవినోద్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్ సమన్వయం చేయడంతో ఈ వేదిక ఏర్పాటు సాధ్యమైంది. గల్ఫ్ కార్మికులు ఎక్కువగా ఉండే ఉత్తర తెలంగాణకుచెందిన మంత్రులు, ఎమ్మె ల్యేలు,ఎమ్మెల్సీల,ఎంపిల సమక్షంలో ప్రవాస ప్రజావాణికార్యక్రమం ప్రారంభిస్తామని వినోద్ కుమార్ తెలిపారు. ప్రజావాణి ఫిర్యాదులు తీసు కోవడానికి పరిష్కారానికి వ్యవస్థలు ప్రవాసుల కోసం ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి .చిన్నారెడ్డి, ప్రజావాణి నోడల్ అధికారిణి దివ్యాదేవరాజన్ టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఎమ్మె ల్సీ జీవన్‌రెడ్డి, గల్ఫ్ కార్మిక కుటుంబాలు,గల్ఫ్ సంఘాల నేతలు పాల్గొంటారని వినోద్‌కుమార్ తెలిపారు.

# ఆరోగ్య వ్యవస్థలో కీలకపాత్ర ఫార్మసిస్టులదే

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ఫార్మసిస్టులు కీలకపాత్ర పోషిస్తారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా అన్నారు. బుధవారం వరల్డ్ ఫార్మసిస్ట్స్ డేను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని సుల్తాన్ ఉల్ ఉలూమ్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కాలేజీలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం ఫార్మసిస్టులకు ఎంతో డిమాండ్ ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకు పెరిగిపోతున్న కొత్త రోగాలకు తగినట్లుగా నూతన వెర్షన్లను దృష్టిలో పెట్టుకుని నివారణ మార్గాలు కనుగొనడంలో ఫార్మసిస్టుల పాత్ర కీలకమైందన్నారు. రక్తదానంతో పాటు అవయవ దానం పట్ల అవగాహనను కల్పించేలా ఫార్మసీ కళాశాలలు కృషి చేయాలని కోరారు. ఫార్మసీ విద్యార్థులు చక్కగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజి చైర్మన్ వలీయుల్లాఖాన్, కార్యదర్శి జాఫర్ జావేద్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ అనుపమ, తెలంగాణ రెడ్‌క్రాస్ చాప్టర్ చైర్మన్ అజయ్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

### ఆలంపూర్ జోగులాంబ బ్రహ్మోత్సవాల్లో..

# భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా చూడాలి

## దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



బుధవారం మంత్రి కొండా సురేఖకు ఆహ్వానపత్రం అందచేస్తున్న జోగులాంబ ఆలయ అధికారులు

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** తెలంగాణలోనే ఏకైక శక్తిపీఠమైన ఆలంపూర్ జోగులాంబ అమ్మవారి దసరా శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బ్రహ్మోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని కోరారు. బుధవారం జోగులాంబ ఆలయంలో అక్టోబర్ 3 నుంచి 12 తేదీ వరకు నిర్వహించే శరన్నవరాత్రి మహోత్సవాలకు హాజరు కావాలని ఆలయ ఈవో పురేందర్ కుమార్, ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ మంత్రిని బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని పేర్కొన్నారు.

ప్రసాద్ స్కీం నిధులతో నిర్మించిన నూతన భవనంలో భక్తులకు అన్నదానం, వసతి కల్పించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. కాగా, దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని ప్రభుత్వం తరఫున మంత్రి సురేఖ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు.

# గ్రామపంచాయతీల పెండింగ్ బిల్లులపై ఒత్తిడి పెంచండి

## బిజెపి ఎంపి ఈటల రాజేందర్‌ను కలిసిన రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లక్ష్మినర్సింహారెడ్డి, సర్వీయాదయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** తెలంగాణ గ్రామపంచాయతీలలో పెండింగ్‌లో ఉన్న బిల్లుల విషయంపై బిజెపి ఎంపి ఈటల రాజేందర్‌ను సర్పంచ్‌లు సంఘం అధ్యక్షులు లక్ష్మి నర్సింహారెడ్డి, సర్వీ యాదయ్యలతో పాటు పలువురు నేతలు కలిసి వినతి పత్రం అందించారు. రాష్ట్రంలో 2019-2024 మధ్య కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సూచనలు, ఆదేశాల మేరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. అదేవిధంగా పారిశుధ్య నిర్వహణలో విప్లవాత్మకమైన మార్పును ప్రవేశపెట్టి ప్రజలతో గ్రామపంచాయతీ సిబ్బందితో మమేకమైన గ్రామాలను ఆరోగ్యవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడం జరిగిందని వివరించారు. అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం నుంచి సరైన సమయంలో నిధులు అందక పోయినా సొంత గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, ఆదర్శంతంగా తీర్చిదిద్దాలనే క్రమంలో సొంత డబ్బులు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఈక్రమంలో ప్రభుత్వం ఉంచి మేము అధికారంలో ఉన్నప్పు దుగానీ, మా పాలకమండలి గడువు ముగిసి ఏడు నెలలు కావోస్తున్నాగానీ, ఇప్పటికీ బిల్లులు అందక 12,769 సర్పంచ్‌ల బాధలు, గ్రామలలో అస్తవ్యస్థమవుతున్న పారిశుధ్య నిర్వహణ వ్యవస్థను చూసి మా మనసులు చలించిపోతున్నాయని ఎంపికి వివరించినట్లు తెలిపారు. గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు చేసి ఖర్చుపెట్టిన సర్పంచులు బిల్లులు అందక ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. పెండింగ్ బిల్లులు, పారిశుధ్య కార్మికుల వేతనాలు మొత్తం చెల్లించే విధంగా ప్రభుత్వం ఒత్తిడి తెచ్చేవిధంగా సర్పంచ్‌లకు న్యాయం జరిగే వరకు మద్దతు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుసూధన్‌రెడ్డి, రాజేందర్, మధులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలందించిన పోలీసులను అభినందించిన డిజిపి



పోలీసు శాఖలో పౌరుల అభిప్రాయాలకు అనుగుణంగా సేవలందించినందుకు డిజిపి జితేందర్ నుంచి అవార్డులు అందుకున్న పోలీసు అధికారులు

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పౌరుల అభిప్రాయాల ఆధారంగా ఉత్తమ సేవలందించిన పోలీసు అధికారులు, సిబ్బందిని డిజిపి జితేందర్ బు ధవారం సన్మానించారు. డిజిపి కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ సన్మానం జరిగింది. సిఐడి ఆధ్వర్యంలో పనిచేసే సిటిజన్ ఫీడ్ బ్యాక్ సెంటర్ నుంచి వచ్చిన అభిప్రాయాలకు అనుగుణంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు పది మంది ఎస్‌హెచ్‌ఓలు, ఐదుగురు రిసెప్షనిస్టులు, ఐదుగురు విచారణాధికా రులకు అవార్డులు లభించాయి. మొత్తం 2116 మంది పౌరుల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా వీరిని ఎంపిక చేశారు. సిఐడి ఆధ్వర్యంలో పనిచేసే సిటి జన్ ఫీడ్ బ్యాక్ సెంటర్ పోలీసుల సామర్థ్యం, జవాబుదారితనం మెరుగు పరచడంలో కీలకపాత్ర వహిస్తోందని ఈ సందర్భంగా డిజిపి జితేందర్ అన్నారు. పౌరులకు పోలీసులు అందించే సేవలు నాణ్యమైనవిగా వుండాలని, ఇదే సమయంలో ప్రజల అభిప్రాయాలను గౌరవించాలని డిజిపి కోరారు.

పోలీసు శాఖ ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు వుందని ఆయన తెలిపారు. ఉత్తమ అధికారులుగా అవార్డులు అం దుకున్న అధికారులను డిజిపి అభినందించడంతో పాటు భవిష్యత్తులో మరింత మె రుగైన విధంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్, సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఎస్‌పి శ్రీనివాస్, డిఎస్‌పి సీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోసం కాంగ్రెస్ డిఎన్ఎలో లేదు : మంత్రి రాజనర్సింహ

### టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ నేతృత్వంలో కార్యకర్తలకు మంత్రులతో ముఖాముఖి ఏర్పాటు

### 285 విన్నపాలు అందించిన కాంగ్రెస్ శ్రేణులు



బుధవారం గాంధీభవన్‌లో కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి రాజనర్సింహ

**హైదరాబాద్,సెప్టెంబరు 25,ప్రభాతవార్త:** అబద్దాలు, మోసం కాంగ్రెస్ డిఎన్ఎలో లేదని వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో పిసిసి చీఫ్ మహేష్‌కుమార్ అధ్యక్షతన ప్రారంభమైన కార్యకర్తలతో మంత్రుల ముఖాముఖి కార్యక్రమంలో దామోదర రాజనర్సింహ హాజరై కార్యకర్తల సమస్యలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ గాంధీ భవన్‌లో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేయాలని అద్భుతమై ఆలోచన చేశారని కొనియాడారు. పిసిసిఅధ్యక్షుడు మహేష్ కుమార్ సిఎం రేవంత్‌రెడ్డి ఆలోచన కారణంగా కార్యకర్తల మధ్య ప్రజల్లోకి వారంలో రెండు పర్యాయాలు మంత్రులు రావడం వల్ల పార్టీకి ప్రభుత్వాని నేరుగా అనుబంధం పెరుగుతుందని క్షేత్రస్థాయిలో కార్యకర్తలు,అణగారిన ప్రజలు పడే ఇబ్బందులు తెలుసుకొని పాలనవిధానాలను సంస్కరించుకోవడానికి అనుకూలంగా ఉంటుందని ఆయన చెప్పారు. ప్రజలు కార్యకర్తలద్వారా ఇచ్చిన అర్జీలను సంబంధిత శాఖలకు తీసుకెళ్ళి పరిష్కారంకు కృషిచేస్తామని అన్నారు. ఏశాఖ విన్నపం అయినా ప్రతి శాఖకు వాటిని పంపి వాటి పరిష్కారం కోసం తన వంతు కృషిచేస్తానని ఆయన తెలిపారు. 285కు పైగా దరఖాస్తులు స్వీకరించానని దీనివల్ల పార్టీకి ప్రభుత్వానికి మంచి జరుగుతుందని అన్నారు. పార్టీ కార్యకర్తలుమాత్రమే కాదు వారు సిఫార్సు చేసినచేయని సామాన్య ప్రజల నుంచి కూడా నేరుగా విన్నపాలు తీసుకొన్నానని ఇలాంటి వేదిక ద్వారా గాంధీభవన్ నుంచి నూతన అధ్యక్షుడు మహేష్‌కుమార్ పాలనను ప్రజల మధ్యకు తీసుకెళ్ళుతున్నారని ఆయన కొనియాడారు. రాత్రికి రాత్రే సమస్యలు పరిష్కారం కావని ఒక్కొక్కటి పరిష్కారం చేస్తామని విన్నపాలు ఇచ్చిన వారికి హామి ఇచ్చారు. గతంలో పాలకులు ప్రజల సమస్యలు వినేవారు కూడా కాదని కానిఇప్పుడు మేం చాలా సమయం ఇస్తున్నామని ప్రజల సమస్యలు వినిపరిష్కరించే దిశగా అడుగు వేస్తున్నామని తెలిపారు.పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను పార్టీ గౌవరిస్తుందని అందుకోసమే గాంధీభవన్‌లో వారానికి రెండు రోజులు ప్రజావాణి కార్యక్రమం పెట్టామని ఆయన తెలిపారు. బుధవారం,శుక్రవారం ఎవరెవరు మంత్రుల పాల్గొంటారో షెడ్యూల్ కూడా ఇచ్చామని ఆయన తెలిపారు. మంత్రులకు ఇచ్చిన విన్నపాలను సంబంధిత శాఖలకు అధికారులతో పరిష్కరించడానిక కృషిచేస్తారని తెలిపారు. గాంధీభవన్‌లో ఇది నిరంతం కొనసాగుతోందని తెలిపారు. దామెదర రాజనరిసంహకు వచ్చిన విన్నపాలలో 30 అంశాలకు వెంటనే ఫోన్‌లో సమస్య పరిష్కరించారు. గాంధీ,ఉస్మానియా, పోలీస్‌స్టేషన్లకుచెందఇన ఆర్జీలపై మంత్రి ఫోన్ చేసిపరిష్కారంకు మార్గాలు చూపారు. ఆరోగ్య పరమైన సమ్యలు,జివో317, భూవివాదాలు, అక్రమకేసులు,బదిలీలు ఉద్యోగాలు,వైద్యసేవలు వంటిఫిర్యాదుల మధ్యాహ్నం మూడున్నరవరకు ఆయన గాంధీభవన్‌లో స్వీకరించారు.మొదటి రోజు విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, వైద్యసేవలు అసరం ఉన్నవారు డబుల్‌బెడ్‌రూమ్, రేషన్‌కార్డులుఅనే సమస్యలపై విన్నపాలు మంత్రికి ప్రజలు అందజేశారు. మహిళలు,వికలాంగులు, గర్భిణీస్త్రీలు, తల్లులు,వృద్దులకు ప్రత్యేక ఏర్పాటు చేసి దరఖాస్తులు ప్రాధాన్యత క్రమంలో ముందుఅవకాశం ఇచ్చి విన్నపాలు తీసుకున్నారు.దరఖాస్తులుతీసుకోవడమే కాదు వారితో మాట్లాడి దామోదర రాజనర్సింహా వివరాలు నోట్ చేసుకున్నారు.ఫోన్‌లో పనులు జరిగేవాటికి ఫోన్ చేశారు. కలెక్టర్లకు ఇతర ఉన్నతాధికారులకు ఫోన్ చేసి సమస్యలు వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కుమార్‌రావు, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టసాయికుమార్, భవానిరెడ్డి బండారు శ్రీకాంత్ అల్లం బాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ జరగలేదంటూ పిఎసిఎస్‌కు తాళం వేసిన రైతులు

### ఆందోళన కారులకు నచ్చజెప్పిన పోలీసులు

### సాంకేతిక లోపం కారణంగా రుణమాఫీ జరగలేదు అంటున్న అధికారులు



**ప్రభాతవార్త, సూర్యాపేట :** రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాలయ రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ అమలుకు చర్యలు తీసుకున్న సంగతి తెలిసిందే పలుచోట్ల కొందరు రైతులకు రుణమాఫీ జరగలేదు. కొర్రీలు పెట్టి రుణమాఫీ చేయకపోవడంతో రైతులు పిఎసిఎస్‌ల, బ్యాంకు చుట్టూ తిరుగుతున్న సంగతి తెలిసిందే. జిల్లా కలెక్టర్లకు, సంబంధిత జిల్లా అధికారులకు వినతి పత్రాలు అందజేస్తున్న విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలో రుణమాఫీ జరగలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ బుధవారం ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. 41 మంది రైతులు రుణమాఫీ జరగలేదంటూ సహకార సంఘం అధికారుల నిర్లక్ష్యం లోపం కారణంగా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ రైతులు ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘానికి తాళం వేసి ఆందోళన వ్యక్తం చేశారు. డైరెక్టర్లు సిబ్బందిని కార్యాలయంలో లోపల ఉంచి తాళం వేసి బయట కొంతసేపు నినాదాలు చేసారు. అధికారుల లోపం కారణంగా రుణమాఫీ జరగ కుండా జాప్యం జరుగుతుందని విమర్శించారు. కొంతసేపు కార్యాలయం ముందు వాదోపవాదలు జరిగాయి. సమస్య జటిలం కాకుండా ఉండేం దుకు పోలీ సులు రంగ ప్రవేశం చేశారు. రైతులకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న రైతులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. అనంతరం రైతులను పోలీస్ స్టేషన్కు తరలించి జరిగిన సంఘటనపై పూర్వాపరాలు సేకరించారు. రుణ మాఫీ జరగకపోవటానికి కారణాలను తెలుసు కున్నారు. రైతులకు న్యాయం జరిగేలా అధికారు లతో మాట్లాడుతామని ఆందోళనలను విరమించుకోవాలని సిఐ రజిత రెడ్డి రైతులకు సూచించారు. సాంకేతిక లోపం కారణంగా రుణమాఫీ జరగలేదని సిఈఓ లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. రైతులు గతంలో జిల్లా కలెక్టర్, సంబంధిత ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.

# బిసి ఉద్యమం బలోపేతానికే రాజీనామా: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 25,ప్రభాతవార్త:** బిసి ఉద్యమం బలోపేతానికి రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈమేరకు రాజ్యసభ ఎంపి పదవికి రాజీనామా చేసిన తర్వాత బిసిభవన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ఉద్యమం చేయబోతున్నట్లు తెలిపారు. ఈఉద్యమం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న బిసిలు న్యాయం జరగాలని వివిధ పద్ధతుల్లో ఉద్యమాలు చేస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రబుత్వాలు బిసిలకు న్యాయం చేయడం లేదని బిసిల తరపున చట్టసభల్లో ప్రశ్నించినా సమాధానం రాలేదన్నారు. ఇంకా నాలుగేళ్ల పదవీకాలం ఉన్నా బిసిల గురించి ఆలోచించి ఎంపి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చిందన్నారు.

**ఆర్‌కృష్ణయ్యతో తీన్మార్ మల్లన్న, మల్లురవి భేటి :** ఆర్.కృష్ణయ్యను ఎంపి మల్లు రవి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నలు వేర్వేరుగా కలిశారు. బిసిలకు న్యాయం జరగాలని..అందుకు కాంగ్రెస్‌పార్టీ సహ కారం అందిస్తుదని కాంగ్రెస్‌లో చేరాలని కృష్ణయ్యను ఆహ్వానించారు.

# బిసి కులగణన కార్యాచరణ వెంటనే ప్రారంభించండి

## బిసి కమిషన్‌ను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



బుధవారం సచివాలయం సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన బిసి కమిషన్ చైర్మన్ సభ్యులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు25:** బిసి కులగణన కార్యాచరణ వెంటనే ప్రారంభించి వేగంగా ప్రక్రియ పూర్తి చేయాలని బీసీ కమిషన్‌ను సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.బుధవారం సచివాలంయలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని టిపిసిసి అధ్యక్షుడు బి.మహేష్‌కుమార్ నేతృత్వంలో బిసి కమీషన్ చైర్మన్,సభ్యులు కలిసి కులగణనకు అనుసరించాల్సిన విధివిధానాలను చర్చించారు. బిసి కులగణన ప్రక్రియను తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా అద్యయనం చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

అవసరమైతే ఇతర రాష్ట్రాలకు వెళ్ళి విధానాలను అధ్యయనం చేయాలని సిఎం సూచించారు. వెంటనే బిసి కులగణనకు కార్యాచరణ ప్రారంభించి వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశించారు. వీలైనంత త్వరాగా ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని సిఎం హామీ ఇచ్చారు.

# నేడు 700 మంది ఎఇలు, 1800 లష్కర్లకు నియామక పత్రాలు

**హైదరాబాద్,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త:** నీటి పారుదలశాఖను బలోపేతం చేసే దిశలో భాగంగా ప్రభుత్వం క్షేత్రస్థాయి సిబ్బందితో పాటు సాంకేతిక నిపుణులకు నియామక పత్రాలను గురువారం అందజేస్తున్నది. ఎర్ర మంజిల్‌లోని జలసౌధలో ఏడువందల మంది ఎఇలకు, 1800 లష్కరులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈకార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొంటారు.

# సిటీ సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌కు ఉత్తమ అవార్డు



డిజిపి జితేందర్ నుంచి ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న సైబర్ క్రైం ఎసిపి శివమారుతి

**హైదరాబాద్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** సైబర్ నేరాల నివారణ, నేరగాళ్ల భరతం పట్టడం, బాధితుల నుంచి నేరస్తులు కాజేసిన నగదును జప్తు చేయడం, నష్టపోయిన వారికి ఆదుకోవడంలో విశేష కృషి చేసినందుకు సిటీ సైబర్ క్రైం పోలీసు స్టేషన్ రాష్ట్రంలో ఉత్తమ సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌గా ఎంపికయ్యింది. ఇందుకుగానూ డిజిపి జితేందర్ సైబర్ క్రైం పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా వున్న ఎసిపి శివమారుతికి ప్రశంసా పత్రాన్ని అందించారు. బుధవారం డిజిపి కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో డిజిపి ఈ పత్రాన్ని ఎసిపికి అందించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ భవిష్యత్తులో సిటీ సైబర్ క్రైం పోలీసు స్టేషన్ ఇదే విధంగా శ్రమించి మరింత మెరుగైన ఫలితాలను సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్, ఎఐజి వెంకటేశ్వర్లు కూడా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపు కోసం హర్యానాలో పర్యటిస్తున్న చామల

**హైదరాబాద్,సెప్టెంబరు 25,ప్రభాతవార్త:** హర్యాన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విస్తృతంగా పర్యటిస్తున్నారు. గుర్గావ్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని అసెంబ్లీ సెగ్మంట్లలో చామల నేతృత్వంలో ప్రచార కార్యక్రమాలు,సభలు ర్యాలీలు, ఇంటింటి సందర్శన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేస్తున్నారు. బుధవారం బద్షాపూర్ అసెంబ్లీ నియోజవర్గంలో పోలింగ్ బూత్ కార్యకర్తలతో సమావేశమై పోలింగ్ సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు.

# పేదలకు ప్రభుత్వ ఫలాలు అందాలని కోరుకున్న పండిత్ దీన్‌దయాళ్: లక్ష్మణ్

### బిజెపి కార్యాలయంలో పండిత్ దీన్‌దయాళ్ జయంతి



బుధవారం బిజెపి కార్యాలయంలో దీన్‌దయాళ్ చిత్రంపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎంపిలు ఈటల,లక్ష్మణ్ తదితరులు

హైదరాబాద్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరు, పార్టీ సిద్ధాంతకర్త ఏకాత్మతా మానవతావాది ప్రవచించిన ప్రముఖ వ్యక్తి పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని బిజెపి ఎండి డా.లక్ష్మణ్ అన్నారు. అంత్యోదయ సిద్ధాంతాన్ని ప్రవచించి పేదలకు, నిరుపేదలకు ప్రభుత్వ ఫలాలు అందాలని కోరుకున్న వ్యక్తి అన్నారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపి ఈటలరాజేందర్, మాజీ ఎంపి బీబీ పాటిల్, మాజీమంత్రి మర్రిశశిధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్, నేతలు జయ, ఉమారాణి, వెంకట్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆ శ ్ య ్ా ల క ్ ం అ న ్ ం గ ్ ం ణ ం గా నరేంద్రమోడి పనిచేస్తున్నారన్నారు. సమాజంలో చిట్టచివరి వ్యక్తికి ప్రభుత్వ ఫలాలు అందాలని పేదలో అంత్యంత పేదవారికి దేశ సంపద ఫలాలు అందాలని పండిత్ ఉపాధ్యాయ కలల సాకారం చేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలు మోసం పూరితమైనవని, ఇతత రాష్ట్రాలతో పాటు తెలంగాణ కూడా అంతేనని తేలిపోయిందన్నారు. హార్యానాలో ఏడు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ సిద్ధమైందన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీ అంటే ప్రజలను మోసం చేయడమే గ్యారెంటీ అన్నారు. పేదల అభ్యున్నతి కోసం కృషి చేసిన దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాల కోసం నిరంతరం ప్రజల్లో ఉండాలన్నారు.

# మూసీ నిర్వాసిత కుటుంబాలకు డబుల్‌బెడ్ ఇళ్లు

### మూసీరివర్ ఫ్రంట్ ఎండి దానకిషోర్ క్షేత్రస్థాయి సర్వే నివేదిక ఆధారంగా కేటాయింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** మూసి రివర్ బెడ్, దాని బఫర్ జోన్‌లకు సంబంధించి క్షేత్రస్థాయి సర్వే నిర్వహించామని, రెండు బఫర్ జోన్‌లలో సుమారు 15వేల కుటుంబాలకు గుర్తించామని మూసి రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరక్టర్ దానకిషోర్ వెల్లడించారు. మూసి నదీ గర్భం, దాని బఫర్ జోన్‌లోని నివాస యూనిట్లలో నివసించే చాలా కుటుంబాల ప్రజలు ఆర్థికంగా పేదలు కావడంతో ఈ కుటుంబాలకు సంబంధిత జిల్లా కలెక్టర్‌ల ద్వారా మనవతా ప్రాతిపదికన జిహెచ్ఎంసి ప్రాంతంలో డబుల్ బెడ్ రూంలు కేటాయించాలని ఎండి దానకిషోర్ ప్రభుత్వానికి నివేదించారు. దీనికి స్పందించిన ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్లను కేటాయిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. మూసిరివర్ బెడ్ బఫర్ జోన్‌లో ఉన్న నిర్మాణాలకు పునరావాసం కల్పించేందుకు వీటిని ఉపయోగించనున్నారు.

# కామారెడ్డి డిక్లరేషన్‌కు కట్టుబడి ఉన్నాం

## కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తాం

## నాలుగైదు రోజుల్లో గైడ్‌లైన్స్ విడుదల చేసేలా చర్యలు

## బిసి సంఘాల విస్తృత సమావేశంలో పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్



సమావేశంలో మాట్లాడతున్న మహేష్‌కుమార్‌గౌడ్, వి.హనుమంతరావు,జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 25,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కామారెడ్డి డిక్లరేషన్‌కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని,కులగణన చేపట్టిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ఇందులో బిసిలు ఎలాంటి సందేహ పడవద్దని,బిసి బిడ్డగా, పిసిసి అధ్యక్షుడిగా చేయించే బాధ్యత నాదేనని ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒప్పు కున్నారని టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఈమేరకు బుధవారం బిసిసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బేగంపేట్‌లోని హరితప్లాజాలో కులగణనపై రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం జరిగింది. దీనికి ముఖఅతిథిగా మహేష్‌కుమార్ గౌడ్ హాజరై మాట్లాడుతూ తానే కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే కులగణను చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికలల్లో బిసి రిజర్వేషన్లను 42శాతం పెంచుతామని వెల్లడిం చానని ఇందుకు పిసిసి అధ్యక్షులుగా, రాహుల్ గాంధీ ఆదేశానుసారం కులగణన నిర్వహించే బాధ్యత కాంగ్రెస్‌పార్టీ దేనని అన్నారు. కులగణన కోసం ఇప్పటికే రాజ్యాంగబద్ధమైన బిసి కమిషన్‌ను నియమించామని, మూడునాలుగు రోజుల్లోనే కులగణన ప్రక్రియ ప్రారంభం కోసం ప్రభుత్వం తరపున గైడ్‌లైన్స్ విడుదల చేసి వీలైనంత త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కులగణన విషయంలో బిసి సంఘాలు, బిసి ఉద్యమకారులు ఎవరూ ఎలాంటి సందేహం పడాల్సిన అవసరం లేదన్నారు.

కులగణన కోసం బిసిసంఘాలు పోరాటం చేస్తే తప్పులేదని, కానీ స్థానిక సంస్థల రిర్వేషన్లు తగ్గించి బిసిలను రాజకీయంగా గొంతుకోసిన బిఆర్‌ఎస్ ఇప్పుడు కులగణన అంటూ కొత్తపల్లవి అందుకుంటుందని వారి పరిస్థితి చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. గత పదిసంత్సరాలుగా అధికారం లో ఉండి ఎందుకు కులగణన చేయలేదో బిసిలకు సమాధానం చెప్పాలన్నారు. ఇకకేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనగణనలో కులగణన చేయకుండా రాష్ట్రంలో మాత్రం కులగణన చేయడాలని అనడం విడ్డూ రంగా ఉందన్నారు. బిసి ప్రధానిగా నరేంద్రమోదీ ఉన్నపటికీ బిసిలకు వరగబెట్టింది ఏమీ లేదని, బిసిగణన, సామాజిక న్యాయం గురించి రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో మాట్లాడుతుంటే బిజెపి అగ్రకుల అహంకారంతో రాహుల్‌గాంధీని అవ మాన పరస్తుందని అన్నారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేపట్టాలని గత ఆరునెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఉద్యమాలు చేపట్టి చివరగా హైకోర్టులో కేసు కూడా వేశామని 25న హైద రాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయిం చామని కానీ ఈవిషయం తెలుసుకున్న పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ బిసిసం ఘాలను చర్చలకు పిలిచి కులగణను మార్చ్ వాయిదా వేయాలని కోరడంతో ర్యాలీని వాయిదా వేసి సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కులగణ నకు కాంగ్రెస్‌పార్టీ, సిఎంరేవంత్‌రెడ్డి, పిసిసి ఛీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ హామీకి కట్టుబడి ఉన్నందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బాలగోని బాలరాజ్‌గౌడ్, బైరి రవికృష్ణ, ప్రొఫెసర్ బాగయ్య,విక్రంగౌడ్, శ్యాంకురుమ, ఐలి వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రాల్లో సౌకర్యాల కల్పన

## కంచి పీఠం ఆధ్వర్యంలో వేద పాఠశాల ఏర్పాటు

## దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**గజ్వేల్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న పుణ్యక్షేత్రాల్లో భక్తుల సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. బుధ వారం గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామ శివారు చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన కార్యకర్తల శ్రమను ప్రభుత్వం గుర్తిస్తుందని, నామినేటెడ్ పోస్టుల భర్తీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పించి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గజ్వేల్



బుధవారం మంత్రి కొండా సురేఖను సన్మానిస్తున్న తూంకుంట నర్సారెడ్డి

లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూం కుంట నర్సారెడ్డి ఆధ్వ ర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ తిరుపతి యాదగిరిగుట్ట అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణలోని ఆలయాలను ఆధ్యా త్మిక పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యాదగిరిగుట్ట వద్ద భక్తులకు మెరుగైన వసతులు కల్పించే క్రమంలో 200 గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. కంచి కామకోటి పీఠం ఆధ్వర్యం లో రాయగిరి వద్ద 20 ఎకరాల విస్తీర్ణంలో రూ.43కోట్ల నిధులతో వేద పాఠశాల ఏర్పాటుకు మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి మంత్రితో మాట్లాడుతూ గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవానికి హాజ రుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేం దర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, సిద్దిపేట, దుబ్బాక నియో జకవర్గాల ఇంచార్జ్‌లు హరికృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, వివిధ మం డలాల బాధ్యులు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి మోహన్, సీనియర్ న్యాయవాది సాజిద్‌బేగ్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, నాయకులు మహేందర్‌రెడ్డి, సొక్కం సురేష్, యాదగిరి, శ్రావణ్‌కుమార్ తది తరులు పాల్గొన్నారు.

# హైడ్రా బాధితులకు అండగా ఉంటాం..

## పేదలకు ప్రత్యామ్నాయం చూపించి ఇండ్లు కూల్చండి: మూసీ ప్రాజెక్టుకు రూ.లక్షన్నర కోట్లా.. రేవంత్‌ను నిదీసిన కెటిఆర్

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** దక్షిణాసియాలోని హైదరాబాద్ నగరాన్ని నూటికి నూరు శాతం మురికి నీటి రహిత నగరంగా మార్చాలనే గొప్ప లక్ష్యంతో గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఎస్టీపీ (మురుగు శుద్ధి కేంద్రాలు)ను ప్రారంభించామని బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ అన్నారు. బుధవారం కూకట్‌పల్లి నియోజకవర్గం ఫతేనగర్‌లో నిర్మించిన ఎస్టీపీని టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, వివేకానంద, మాధవరం కృష్ణారావులతో పాటు పలువురు నాయకులతో పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్ మహా నగరాన్ని ఒక విశ్వ నగరంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో తెలంగాణ తొలి సీఎం కెసిఆర్ నేతృత్వంలో జిహెచ్‌ఎంసి పరిధిలో ప్రతిరోజు ఉత్పత్తి అయ్యే 20కోట్ల లీటర్ల మురికి నీటిని సంపూర్ణంగా శుద్ధి చేయాలనే ఉద్ధేశ్యంతో రూ.4వేల కోట్లతో 31 ఎస్టీపీలకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిస్తోందని ఆయన విమర్శించారు. ఒక్క కూకట్‌పల్లి నియోజకవర్గం లోనే నాలుగు చోట్ల ఎస్టీపీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫతేనగర్‌లో రూ.175కోట్ల వ్యయంతో ఎస్‌టిపిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే కాజకుంటలో రూ.40కోట్ల వ్యయంతో రెయిన్బో విస్తా సమీపంలో రూ. 75కోట్లతో ముల్లకత్వ చెరువులో రూ.45 కోట్లతో ఎస్టీపీలు ఏర్పాటు



బుధవారం మురుగునీటి శుద్ధిప్రాక్టులను పరిశీలిస్తున్న మాజీ మంత్రి కెటిఆర్ తదితరులు

చేసి మురుగునీరు శుద్ధి చేయడానికి ప్లాంట్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ నాలుగు నిర్మాణ చివరి దశలో ఉన్నాయన్నారు. ఒక్క కూకట్‌పల్లి నియోజకవర్గంలోనే మురుగునీటి శుద్ధి కోసం రూ,350 కోట్లతో నాలుగు ప్లాంట్లు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. తమ హయాంలో మొత్తం 31 ఎస్టీపీల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రూ.3,866 కోట్లతో మురుగునీటి శుద్ధి కార్యక్రమం ప్రారంభిం చామన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మూసీ సుందరీకరణ అంటోందని ఎద్దేవా చేశారు. మూసీ సుందరీకరణ పేరుతో కుంభకోణం జరుగుతోంది. ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీరు మూసీ నదిలోకి వెళ్తోంది. 94శాతం స్వచ్ఛమైన నీరు వెళ్తున్నప్పుడు మళ్ళీ శుద్ధి ఎందుకు ? ఈ ప్రాజెక్టుకు రూ.లక్షన్నర కోట్లు ఖర్చు పెట్టే అవసరం ఉందా? అని కెటిఆర్ ప్రశ్నించారు. దీని కోసమే రూ.వేలు, లక్షలు కోట్లు అంటే అందరికీ అనుమానం వస్తోందన్నారు.

**డబుల్ బెడ్ రూమ్ నిర్మాణంపై మీవన్నీ అబద్దాలే..**

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క అనేక అబద్ధాలు చెప్పారని కెటిఆర్ విమర్శించారు. ఇప్పటిదాకా కాంగ్రెస్ నాయకులు చెప్పినవి అన్ని అబద్ధాలని తేలిపోయిందని విమర్శించారు. హైదరాబాద్‌లో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టలేదని గతంలో రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క మాట్లాడితే తలసాని శ్రీనివాస్ యాదవ్ దగ్గరుండి భట్టికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు చూపించారనీ గుర్తు చేశారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో 12వేల ఆక్రమణలు ఉన్నాయని సీఎం చెప్పారు. వాటిని తొలగించి బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెఆప్పరు. మేం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టకపోతే మీరు ఎక్కడ్నుంచి ఇస్తున్నారు..? ఇప్పటిదాకా మీరు చెప్పినవి అబద్ధాలు అని తేలిపోయింది. కేసిఆర్ చేసిన మంచి పనిని ఒపప్పుకోక తప్పట్లేదు అని కెటిఆర్ స్పష్టం చేశారు.

మూసీ పరివాహక ప్రాంతంలో కూల్చివేతలఉు చేపడతామని చెబుతున్న ప్రభుత్వం పేదలకు ప్రత్యామ్నాయం చేయించి కూల్చివేతలు చేపట్టాలని హెచ్చరించారు. గత టిఆర్‌ఎస్ నాయకులు నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మూసీ పరివాహక ప్రాంతంలో కూల్చివేసిన బాధితులకు అందజేయాలని డిమాం డ్ చేశారు. బాధితులకు మొక్కుబడిగా కాకుండా ఖచ్చితంగా ఇంటి తాళాలు అందజేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగేంత వరకు టిఆర్‌ఎస్ నాయకులు అండగా ఉండి పోరాడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# తమిళనాడుకు కంగ్రాట్స్ చెప్పిన కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు25:** బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆరన తమిళనాడు రాష్ట్రానికి కంగ్రాట్స్ చెప్పారు. ఫాక్స్‌కాన్ సంస్థ తమిళనాడులో స్మార్ట్‌ఫోన్ డిస్‌ప్లే మాడ్యూల్ అసెంబ్లింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఈ మేరకు మీడియాలో వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన వార్తలు ట్వీట్ చేస్తూ తమిళనాడు రాష్ట్రానికి అభినందనలు తెలిపారు. ఫాక్స్‌కాన్ సంస్థ ఇందుకోసం 1 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టాలని భావిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. భారత్‌లో ఫాక్స్‌కాన్ నిర్మించే మొదటి డిస్‌ప్లే మాడ్యూల్ యూనిట్ ఇదే కానుంది. ఇది ఆపిల్ సంస్థ...ఐఫోన్ ఉత్పత్తికి తోడ్పాటును అందిస్తుందని భావిస్తున్నారు. ఫోక్స్‌కాన్ ఇప్పటికే తమిళనాడులో యాపిల్ ఐఫోన్ ఉత్పత్తులను తయారు చేస్తోంది.

ఇప్పుడు ఈ యూనిట్ కూడా అందుబాటులోకి వస్తే చైనా వంటి దేశాల నుంచి అసెంబ్లింగ్ డిస్‌ప్లే మాడ్యూల్స్ దిగుమతిని తగ్గించుకోవచ్చునని అంచనా వేస్తున్నారు.

## సిఎం సహాయ నిధికి రూ.10లక్షల విరాళం అందజేసిన గోవర్ధన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు25:** సిఎం సహాయ నిధికి తుంగతుర్తి నియో జకవర్గ మద్దిరాల మండలం మామిండ్ల మడవ గ్రామానికి చెందిన ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ మల్లు గోవర్ధన్‌రెడ్డి రూ.10 లక్షల విరాళం అంద జేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి చెక్‌ను అందజేశారు.

# నాలుగో నగరానికి చేయూత ఇవ్వండి

>> ఉత్పాదకతతో ఉత్పత్తి చేయడానికి అవసరమైన యంత్రాలను సమకూర్చవచ్చని తెలిపారు. భూగర్భంలో దాగిన విలువైన ఖనిజాలను వెలికి తీయడంలో నిలకడగల అభివృద్ధిని సాధించడంలో అమెరికన్ కంపెనీలు భాగస్వాములు కావచ్చని సూచించారు. హైదరాబాద్‌కు అనుబంధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఫోర్త్ సిటీలో కూడా భాగస్వాములు కావాలని ఆయన అమెరికన్ పారిశ్రామిక కంపెనీలకు,వాణిజ్య సంస్థలకు పిలుపునిచ్చారు. ఇప్పటికే ఇక్కడ స్థాపించిన అమెరికన్ కంపెనీలు ఎంతో సౌకర్యవంతంగా తమ వ్యాపారాలను వృద్ధి చేసుకుంటున్నాయని, ఇంకా వివిధ రంగాల పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం ఉన్నందున దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణకు చెందిన ప్రభుత్వ కంపెనీ అయిన సింగరేణికి క్రిటికల్ మినరల్స్ అన్వేషణలో పూర్తి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల జరిగిన ఇరు దేశాధినేతల సమావేశంలో పరస్పరం రెండు దేశాలు ఒకరినొకరు తోడ్పడా లని అంగీకరించిన నేపథ్యంలో అమెరికన్ కంపె నీలు మరింతగా ముందుకు రావాలని మంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. అమెరికన్ ప్రభుత్వ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్న గ్లోబల్ మార్కెట్స్ సహాయ కార్యదర్శి అరుణ్ వెంకట రామన్ మాట్లాడుతూ... హైదరాబాద్‌లో ఇప్పటికే అమెరికాకు చెందిన పలు సంస్థలు తమ వ్యాపార కార్యకలాపాలు విజయవంతంగా నిర్వహించుకుం టున్నాయని, ఈ ఒరవడిని కొనసాగిస్తూ మరిన్ని అమెరికన్ సంస్థలు తెలంగాణలో తమ వ్యాపారాలు ప్రారం భిస్తాయని ఆయన ఆశాభావం ప్రకటించారు. నాలుగేళ్లక ఒకసారి జరిగే ఆ భారీ అంతర్జాతీయ మైనెక్స్-2024 ప్రదర్శనలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సుమారు 1900 యంత్ర ఉత్పత్తి సంస్థలు తమ స్టాల్స్‌ను ఏర్పాటు చేసుకున్నాయి. వీటిలో భారీ మైనింగ్ తవ్వకాల యంత్రాలు,ఖనిజ రవాణా వాహనాలు,రక్షణ సేవలు,అనుబంధ యంత్ర విభాగాలను ప్రదర్శనకు ఉంచారు. 125 దేశాల నుంచి సుమారు 44వేల మంది ప్రతినిధులు ఇందులో పాల్గొంటున్నారు.

రాష్ట్రం నుంచి తొలిసారిగా డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సారథ్యంలో రాష్ట్ర అధికారుల బృందం ప్రముఖ ఖనిజ పరిశ్రమల తయారీ సంస్థలైన కొమాట్సు,క్యాటర్ పిల్లర్, బీకేటీ టైర్స్ తదితర స్టాల్స్‌ను సందర్శించారు. అధికోత్పత్తి సాధించే రక్షణ సాహిత భారీ యంత్రాల గురించి ఆయా కంపెనీల వారు తమ ప్రత్యేకతలను వివరించారు. ప్రదర్శనలో ఉంచిన వాటిలో అత్యాధునిక కంటిన్యూయస్ మైనర్ యంత్రాలు, లోడ్ హాల్ డంపర్లు,మైనింగ్ డోజర్లు, బ్లాస్ట్ హోల్ డ్రిల్స్,ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్స్ ఇంకా అత్యాధునిక టైర్లు,స్పేర్లు,వివిధ సేవలకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పలు ఉత్పత్తిదారులతో సమావేశాలు నిర్వహించారు. అమెరికన్ ప్రతినిధి బృందంలో ఇంకా గ్లోబల్ మార్కెట్స్ సీనియర్ పాలసీ అడ్వైజర్ ఒలివర్ రివేరానోవా, కమర్షియల్ స్పెషలిస్ట్ శాంతను సర్కార్, ఇంటర్నేషనల్ ట్రేడ్ స్పెషలిస్ట్ కార్నిలియస్ గ్యాంఫి,గ్లోబల్ ఎనర్జీ సెక్టార్ లీడర్ డెరెక్ శ్లికెషన్,గ్లోబల్ డిజైన్ అండ్ కన్‌స్ట్రక్షన్ స్పెషలిస్ట్ జాస్మిన్ బ్రాస్‌వెల్ తదితరులు పాల్గొన్నారు. ఈ అంతర్జాతీయ ఎగ్జిబిషన్ శనివా రం వరకు కొనసాగనుంది. డిప్యూటీ సిఎం వెంట రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండి ఎన్.బలరామ్,స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్,ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.


# గత ఐదేళ్లలో అసలెంత! కల్తీ ఎంత?

## లడ్డూ నెయ్యి కల్తీ వ్యవహారంలో 'సిట్' దర్యాప్తు కీలకం

## టెండర్ల కేటాయింపు నుంచి సరఫరా వరకు విచారణ!

## ఎఆర్ డెయిరీపై తిరుపతిలో పోలీసు కేసు నమోదు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత భక్తులు అంతటి పవిత్రంగా భావించే లడ్డూప్రసాదాల తయారీకి జంతువుల కొవ్వునూనె, ఇతర శాఖాహారపదార్థాలతో నూనె కల్తీచేసిన నెయ్యివినియోగించారనే వాదనలపై సమగ్ర దర్యాప్తుకు రాష్ట్రప్రభుత్వం "స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్"(సిట్)ను నియమించింది. ఈ సిట్ బృందంలోని ముగ్గురు ఐపిఎస్ అధికారులు త్వరలోనే తిరుమలకు చేరుకుని చేపట్టనున్న దర్యాప్తు కీలకంగా మారనుంది. అసలు దేవుని ప్రసాదం లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు కల్తీనెయ్యి వినియోగించారనేది ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ల్యాబ్‌లకు పంపి చేపట్టిన పరీక్షల్లో ఆధారాలతో తేల్చారు. లడ్డూల తయారీకి ఐదుమంది కాంట్రాక్టర్లు టెండర్లలో దక్కించుకున్న ఒప్పందం ప్రకారం సరఫరా చేయాల్సిన నాణ్యతప్రమాణాలతో నెయ్యికి బదులు నాసిరకంగా, జంతువుల కొవ్వునూనె కలిపారనేది ఇప్పుడు శ్రీవారి భక్తుల్లో విశ్వాసాలు సన్నగిల్లేలా చేశాయి. దీనిపై గత ఐదురోజుల క్రిందట ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా లడ్డూలకు జంతువుల కొవ్వుకల్తీచేసిన నెయ్యి వాడారనేది వ్యాఖ్యలు సంచలనంగామారాయి. ఈవివాదం దేశవ్యాప్తంగా పెద్దదుమారం రేపింది. సామాన్య భక్తుల నుండి ఎన్‌డిఏ కూటమి లోని అధికార పార్టీల ప్రజాప్రతి నిధులు, రాజకీయ నేతలు, ప్రజా సంఘాలు చివరకు సినిమా రంగ ప్రముఖులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం, అసహనం వ్యక్తం చేశారు. దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పవిత్రమైన లడ్డూల తయారీలో కల్తీనెయ్యితో గత వైఎస్సార్సీ ప్రభుత్వం, టిటిడి బోర్డు పెద్దలు, టిటిడి అధికారులు అపవిత్రం చేశారనే విమర్శలు గుప్పించారు. దీనిపై వరుసగా నాలుగురోజులు తీవ్రస్థాయిలో చర్చసాగింది. చివరకు శ్రీవారికి నైవేద్యాలకోసం వినియోగించిన నెయ్యిలోనూ, లడ్డూల తయారీనెయ్యిలోనూ కల్తీజరిగిందనేది ప్రధాన ఆరోపణ, దీనిపై వాస్తవాలు నిగ్గుతేల్చేందుకు ప్రభుత్వం ముగ్గురు సీనియర్ ఐపిఎస్ అధికారులు గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠత్రిపాటి నేతృత్వంలో అనకాపల్లి రేంజి డిఐజి గోపీనాథ్‌జెట్టీ, కడప జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజుసభ్యులుగా నియమితులయ్యారు. ఈ ముగ్గురు అధికారులు గతంలో ఉమ్మడి చిత్తూరుజిల్లాలో, తిరుపతి అర్బన్ జిల్లాలో ఎస్పీలుగా పనిచేసిన,తిరుమల ఆలయంతో అనుబంధం ఉంది. అంతేగాక డిఐజి గోపీనాథజెట్టీ 2018 నవంబర్ నుండి 2022 ఏప్రిల్ వరకు ఆయన టిటిడి ముఖ్య నిఘాభద్రత అధికారి(సివిఎస్‌ఒ)గా సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవం కలిగివున్నాడు. ఆలయ ఆచారవ్యవహా రాలు, పవిత్రత, లడ్డూప్రసాదాల తయారీపై అవగాహన ఉంది. 2015లో తిరుపతి అర్బన్ జిల్లా ఎస్పీగా పనిచేసిన అనుభవం జెట్టీకి ఉంది. ప్రస్తుతం కడపజిల్లా ఎస్పీగా ఉన్న వి.హర్షవర్ధన్ రాజు 2024 మేనెలలో ఎన్నికల కమిషన్ ఆదేశాలతో తిరుపతి జిల్లా ఎస్పీగా నియమితుల య్యారు. కొద్దినెలలే తిరుపతిలో ఆయన పనిచేసినా తిరుమల



ఆలయంతో అనుబంధం కలిగి ఉన్నాడు. ఆలయంలో భద్రత, పాలనపై కొంతవరకు పట్టుకలిగి వున్నాడు. ఈ నేపథ్యంలో ముగ్గురు ఐపిఎస్ అధికారులు సిట్ బృందం బాధ్యతలు చేపట్టిన తరువాత ఆలయంలో గత ఐదేళ్ళలో జరిగిన పలు రకాల అంశాలపై, శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలు, ఆలయాల నిర్మాణం, తాజాగా వివాదాస్పదమైన లడ్డూల తయారీలో కల్తీనెయ్యి ఘటనపై టెండర్లు కేటాయించినప్పటి నుండి నెయ్యి సరఫరా చేసిన రోజుల వరకు సమగ్రంగా దర్యాప్తు చేపట్టనున్నారనేది టిటిడి వర్గాల్లో చర్చ మొదలైంది. ఈ వ్యవహారంలో కీలకంగా గత టిటిడి ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్లతోబాటు కొందరు మాజీ సభ్యులను,టిటిడిలో బాధ్యతగల అధికారులను, కొనుగోళ్ల కమిటీలో ఉన్న అధికారులను విచారణ చేస్తారనేది ఇప్పుడే సంచలనంగా మారింది. మరీ సిట్ బృందం వీరందరికీ నోటీసులు ఇస్తే ఎంత వరకు విచారణకు హాజరై సహకరిస్తారనేది కూడా కొంత ఆసక్తికర అంశంగా మారింది. ఈ పరిణా మాల నేపథ్యంలో కోట్లాదిమంది హిందు భక్తుల మనోభావాలు దెబ్బతీసిన లడ్డూలకు కల్తీనెయ్యి ఘటనపై విచారణ చేస్తారా?అనేది కూడా సందిగ్ధంగా మారింది. పవిత్రంగా భావించే దేవుని లడ్డూప్రసా



దాల తయారీకి వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు, చేపనూనె, ఇతరత్రా శాఖాహార పదార్థాల నూనె వాడారనే ఆధారాలపై దర్యాప్తు మొదలుపెడితే ఎంతవరకుడొంకకదులుతుందనేది వేచిచూడాల్సిందే.

**ఎఆర్ డైరీపై తిరుపతిలో పోలీసుకేసు**

ఇప్పటికే లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు నూనె కల్తీచేసి వాడారనే దుమారం రేపిన నేప ధ్యంలో కల్తీనెయ్యి సరఫరా చేసిన తమిళనాడు లోని ఏఆర్ డైరీపై బుధవారం టిటిడి తిరుపతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తిరుమలకు ఏఆర్ డైరీ యాజమాన్యం టిటిడి నిబంధనలను ఉల్లంఘించి కల్తీనెయ్యి సరఫరాచేసిందని టిటిడి మార్కెటింగ్ విభాగం కొనుగోళ్ల జిఎం మురళీకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 10లక్షల కిలోల నెయ్యి సరఫరాకు ఎఆర్ డైరీకి ఈ ఏడాది మే 15న ఆర్డర్ ఇచ్చామని, జూన్ 12,20,25 తేదీ లతో బాటు జులై 6వతేదీ 4ట్యాంకర్ల కల్తీ నెయ్యి సరఫరా చేసిందన్నారు. ఇందుకు జులై 22,23,27తేదీల్లో ఆ డైరీకి షోకాజ్ నోటీసులు జారీచేశామన్నారు. నెయ్యిలో ఎలాంటి కల్తీ చేయలేదని ఎఆర్ డైరీ సెప్టెంబరు 4వతేదీ టిటిడికి సమాధానం తెలియజేసిందన్నారు. ఈ నేఫథ్యంలో నిబంధనలు ఉల్లంఘించిన ఎఆర్‌డైరీపై కేసు నమోదుకు తిరుపతి పోలీసులకు ఫిర్యాదు చేశామని జిఎం మురళీకృష్ణ తెలిపారు. సిట్ బృందం ఏర్పాటుసమయంలో టిటిడి స్పందిం చడం ఎక్కడకు దారితీస్తుందో చూడాల్సిందే.

# సమస్యల వలయంలో కేజీబీవీలు!

## ఒక గదిలో 40 మందికి వసతి, సరిపడా లేని మరుగుదొడ్లు

## కేర్ టేకర్లు లేకుండా.. బోధనా సిబ్బందిపైనే భారం

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యా లయాలు(కేజీబీవీ) సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నాయి. విద్యార్థినులకు సరిపడా తరగతి గదులు లేవు. తగిన పారిశుద్ధ్య సౌకర్యాలు లేవు. కొన్ని కేజీబీవీలు భూవివాదా లలో చిక్కుకున్నాయి. సర్వశిక్ష అభియాన్ కాస్త.. ప్రస్తుతం సమగ్ర శిక్షగా మార్పు చేయబడింది. వెనుబడిన వర్గాలకి చెందిన బాలికలకు విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటైన కేజీబీవీలు సమస్యల వలయాల్లో చిక్కుకున్నాయి. విద్యార్థినులు ఎక్కువ మంది ఉంటుండగా.. వారికి సరిపడా వసతులను కల్పించడం లేదనే విమర్శలున్నాయి. కేజీబీవీలకి సంబంధించి ఒక గదిలో 40 మంది బాలికలకి వసతి సౌకర్యం కల్పిస్తున్నారు. ఒక గదిలో 40 మంది బాలికలు ఉండటం కాకుండా కేవలం 20 మందికే వసతి కల్పించాలనే డిమాండ్ ఉంది. ఇటు కేజీబీవీల్లో బోధిస్తున్న బోధనా సిబ్బందితోపాటు.. ఉపాధ్యాయ సం ఘాలు కూడా కూడా అదే డిమాండ్ చేస్తున్నాయి. వాటితోపాటు ప్రధానంగా విద్యార్థినులకి సరిపడా మరుగుదొడ్లు, బాత్‌రూమ్‌లు ఉండటం లేదు. బాలికలు స్నానాలు చేయడానికి, మరుగుదొడ్లకి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కొన్ని చోట్ల అయితే టాయిలెట్‌కి వెళ్లాలంటే గంటల సమయం వేచి చూడాల్సిన పరిస్థితులుంటున్నాయి. కేజీబీవీల్లో పనిచేసే బోధనా సిబ్బందినే కేర్‌టేకర్లుగా కొనసాగుతున్నారు. అలా చేయడంతో బోధనా సిబ్బందిపై పనిభారం ఎక్కువగా ఉంటుంది. దాంతో వారు అటు బోధనపై.. ఇటు కేర్ టేకర్‌గా రెండు పనులను పూర్తిస్థాయిలో నిర్వహించలేని పరిస్థితుల్లో ఉంటున్నారు. రాష్ట్రంలో 479 కేజీబీవీలు ఉన్నాయి. వాటిలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 192 కొనసాగుతుండగా.. ఇంటర్మీడియట్ వరకు ఉన్న కేజీబీవీలు 283 ఉన్నాయి. రాష్ట్రంలోని 10వ తరగతి వరకు ఉన్న కేజీబీవీల్లో 99,423 మంది బాలికలు ఉండగా.. ఇంటర్మీడియట్ లో 24,730 మంది ఉన్నారు. మొత్తం కేజీబీవీల్లో 1,24,153 మంది బాలికలు విద్యను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 10వ తరగతి వరకు కొనసాగుతున్న కేజీబీవీల్లో 12 మంది బోధనా సిబ్బందితోపాటు మరో 12 మంది బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారు. అలాగే ఇంటర్మీడియట్ వరకు కొనసాగుతున్న కేజీబీవీలోలన 18 మంది బోధనా సిబ్బంది పనిచేస్తుండగా.. 13 మంది బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారు. కేజీబీవీల్లో పనిచేస్తున్న వారు ఎవరు కూడా రెగ్యులర్ ఉద్యోగులు కారు. కేజీ బీవీల నిర్వహణ అనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. కేజీబీవీల నిర్వహణలో కేంద్రం 60 శాతం నిధులను ఖర్చు చేస్తుండగా.. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధు లను ఖర్చు చేస్తుంది గత ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో కేజీబీవీల కోసం రూ. 534.16 కోట్లను కేటాయించింది. వాటిలో కేంద్రంవాటా రూ. 320.49 కోట్లు కాగా.. రాష్ట్ర వాటా రూ. 213.66 కోట్లు. కేజీబీవీల నిర్వహణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నందున రెగ్యులర్ ఉద్యోగులు లేకుండా స్పెషల్ ఆఫీసర్(ఎస్‌వో), మరో పీజీ సీఆర్‌టీలు, సీఆర్‌టీలు కొనసాగుతున్నారు. వారికి వేతనాలు కూడా గౌరవ వేతనంగానే ఇస్తున్నారు. అలాగే కేజీబీవీల్లో ఏవైనా మరమ్మత్తులు చేయాలంటే చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉంటుంది.

# 'గేమ్ ఛేంజర్' నుంచి సెకండ్ సాంగ్



శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వాని హీరోయిన్‌గా నటిస్తోన్న సంగతి విదితమే. 2024 క్రిస్మస్ సందర్భంగా సినిమాను తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో విడుదల చేస్తున్నారు. గేమ్ ఛేంజర్ అప్‌డేట్స్ కోసం ఫ్యాన్స్, సినీ లవర్స్ అతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో మేకర్స్ మూవీ నుంచి మరో క్రేజీ అప్‌డేట్‌ను ఇచ్చేశారు. సెప్టెంబర్ 28న సినిమా నుంచి సెకండ్ సాంగ్ రా మచ్చా మచ్చా ప్రోమో విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలియచేశారు. పల్లవిలోని లైన్స్ చూస్తుంటే, మ్యూజికల్ సెన్సేషల్ తమన్ నుంచి సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ మూవీ పక్కా మాస్ బీట్ సాంగ్ ఆడియెన్స్‌ను అలరించబోతుందని అర్థమవుతుంది. ఈ పాటను ప్రముఖ లిరిసిస్ట్ అనంత్ శ్రీరామ్ రాశారు. ఇప్పటికే గేమ్ ఛేంజర్ నుంచి వచ్చిన జరగండి జరగండి పాట ఎంత సెన్సేషన్ అయిందో అందరికీ తెలిసిందే. తాజాగా సెకండ్ సాంగ్‌కు సంబంధించిన అప్‌డేట్ ఫ్యాన్స్‌తో పాటు సినీ ప్రేక్షకుల్లోనూ సరికొత్త ఎనర్జీనిచ్చింది. వినయ విధేయ రామ చిత్రంలో జోడీగా మెప్పించిన రామ్ చరణ్, కియారా

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం గేమ్ ఛేంజర్ మీదున్న అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. అనిత సమర్పణలో

అద్వానీ గేమ్ ఛేంజర్‌లో అలరించడానికి రెడీ అయ్యారు. ఈ క్యూట్ పెయిర్ సందడిని సిల్వర్ స్క్రీన్‌పై చూడాలనే ఉత్సాహం అందరిలోనూ కనిపిస్తోంది. ఇయర్ ఎండింగ్‌లో క్రిస్మస్ సెలబ్రేషన్స్ టు న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ అన్నీ మావే అనే కాన్ఫిడెన్స్ కనిపిస్తోంది గేమ్ ఛేంజర్ యూనిట్‌లో. లార్జర్ దేన్ లైఫ్ చిత్రాలను అబ్బుర పరిచే రీతిలో తెరకెక్కిన శంకర్ ఇప్పటి వరకు తెరకెక్కించిన సినిమాలను మించేలా గేమ్ ఛేంజర్‌ను రూపొందిస్తున్నారు. గేమ్ ఛేంజర్ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీత సారథ్యం వహిస్తున్నారు.

# 'సత్యం సుందరం ప్రి రిలీజ్ ఈవెంట్

హీరో కార్తీ, అరవింద్ స్వామి లీడ్ రోల్స్‌లో రాబోతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ సత్యం సుందరం. 96 ఫేమ్ సి ప్రేమ్ దర్శకత్వం వహిస్తున్నారు. 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. సెప్టెంబర్ 28న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రి రిలీజ్ ఈవెంట్‌ని నిర్వహించారు. మాస్ కా దాస్ విశ్వక్ సేన్, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మస్పెషల్ గెస్టులు పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. ప్రి రిలీజ్ ఈవెంట్‌లో హీరో కార్తీ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఐ లవ్ యు బ్రదర్స్. మీ ప్రేమకి థాంక్ యూ. మీరు లేకపోతే నేను లేను. ఈ ఈవెంట్‌కి స్పెషల్ గెస్టులుగా వచ్చినవిశ్వక్, ప్రశాంత్ వర్మ, సురేష్ బాబు, సునీల్‌కి అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు. ఇప్పుడు తెలుగు సినిమాలంటే బాహుబలి లాంటి బిగ్ స్కేల్ సినిమాలు ఐడెంటిటీ. కానీ కొన్ని రోజుల క్రితం ఇంకో ఐడెంటిటీ కూడా ఉండేది. కె.విశ్వనాథ్ సినిమాలు, పెద్దవంశి సినిమాలు, వసంత కోకిల లాంటి సినిమాలు హార్ట్‌కి క్లోజ్ అయిన ఎన్నో సినిమాలు ఇక్కడ నుంచి వచ్చాయి అన్నారు. మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, కార్తీ అంటే నాకు చాలా ఇష్టం. ఆయన్ని మా తెలుగు హీరో అని చెప్పుకుంటాం. సురేష్ బాబు హ్యాండ్‌తోనే నా కెరియర్ స్టార్ట్ అయింది. మా ఫేవరెట్ ప్రొడ్యూసర్ సునీల్, వారిని ఇక్కడ కలవడం చాలా ఆనందంగా ఉంది. 96 సినిమాకి నేను చాలా పెద్ద ఫ్యాన్‌ని. ఒక లవ్ స్టోరీ అయినప్పటికీ మాస్ సినిమా లెవెల్‌లో ఆ సినిమాకి విజిల్స్, అరుపులు రెస్పాన్స్ వచ్చింది అన్నారు. డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఈవెంట్‌కి రావడం చాలా ఆనందంగా ఉంది. కొన్ని నెలల క్రితమే కార్తీని కలిసాను. పివిసియులో ఆయన్ని కూడా చూస్తామేమో. కథ చెప్పాను. ఆయన ఒకే చేయడమే మిగిలుంది. ప్రేమ్



కుమర్ 96 సినిమా నాకు చాలా స్పెషల్ అన్నారు. హీరోయిన్ శ్రీదివ్య మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. సత్యం సుందరం మా టీంకే కాదు చూసే ఆడియన్స్ అందరికీ స్పెషల్ అవుతుంది. 96 కంటే ఎక్కువ మ్యాజిక్ క్రియేట్ చేస్తుందని నమ్ముతున్నాను. సూర్యకి ఈసినిమా చూశాకమాటలు రాలేదని విన్నాను అన్నారు. డైరెక్టర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, తెలుగు ఇండస్ట్రీ నాకు చాలా స్పెషల్. ఆర్య జగడం సినిమాలతో నా కెరీర్‌ని ఇక్కడే స్టార్ట్‌చేశాను. తర్వాత షిఫ్ట్ అయ్యా ను. నేను జూనియర్ ఎన్టీఆర్‌కి బిగ్ ఫ్యాన్‌ని. దేవర కోసం ఎదురు చూస్తున్నాను అన్నారు. నిర్మాత సురేష్ బాబు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. కార్తీ లైక్ ఏ ఫ్యామిలీ. వాళ్ల నాన్న మేము కలిసి వర్క్ చేశాము. కార్తీ సూర్య రానా మంచి ఫ్రెండ్స్. కార్తీ విష్ యు ఆల్‌దిబెస్ట్ అన్నారు. రాకెందు మౌళి మాట్లాడుతూ, అందరికీ హాయ్. ఈసినిమాకి సత్యం సుందరం అనే టైటిల్ ఎందుకు పెట్టామో మీరు సినిమా చూసి తెలుసుకోవాలి. అందరిక మదిలో నిలిచిపోయే సినిమా ఇది. మనసుకు నచ్చిన సినిమా ఇది. సినిమా చూసి కార్తీకి కాల్ చేసి నా ఆనందాన్ని పంచుకున్నాను. డైరెక్టర్ ప్రేమ్ కుమార్ కూడా అదే చెప్పారు. చాలా స్వీట్ అండ్ నాస్ ఫిలిం ఇది. కార్తీక్ అరవింద్ స్వామి మధ్య కెమిస్ట్రీ మైండ్ బ్లోయింగ్. ఒక జీవితాన్ని చూసిన అనుభూమిని ఇస్తుంది అన్నారు.

# 'క' సినిమా షూటింగ్ పూర్తి

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా 'క'. ఈ సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో బ్యానర్‌పై చింతాగోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో 'క' సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమాను త్వరలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకు రాబోతు



న్నారు. 'క' సినిమాను తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నంది పాటి, మలయాళంలో హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫరర్ ఫిలింస్‌పై రిలీజ్ చేయబోతున్నారు. తాజాగా 'క' సినిమా షూటింగ్ పూర్తి చేసుకుం ది. ఎన్నో అందమైన లొకేషన్స్, భారీప్రొడక్షన్ వాల్యూస్‌తో పీరియా డిక్ బ్యాక్‌డ్రాప్‌లో బ్యూటిఫుల్ ఆర్ట్ వర్క్‌తో ఈ సినిమాను అనుకున్న టైమ్‌కు పూర్తి చేయగలిగారు మూవీ టీమ్. 'క' సినిమా ఔట్ పుట్ పట్ల మేకర్స్ పూర్తి సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సినిమా కంటెంట్‌కు మంచి బజ్ ఏర్పడిన నేపథ్యంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు 'క' సినిమా సిద్ధమవుతోంది. నటీనటులు: కిరణ్ అబ్బవరం, నయన్ సారిక, తన్వీ రామ్.



# ప్రియాంక మోహన్‌కు సూపర్ ఛాన్స్

ఆరేళ్ల క్రితం నాని గ్యాంగ్ లీడర్‌తో టాలీవుడ్ డబ్యూ చేసి ఆ వెంటనే శర్వానంద్ శ్రీకారంలో ఛాన్స్ దక్కించుకున్నప్పటికీ ఆ రెండూ సక్సెస్ కాకపోవడంతో హీరోయిన్ ప్రియాంక మోహన్‌కు తెలుగులో పెద్దగా అవకాశాలు రాలేదు. దీంతో ఎంచక్కా తమిళంఓ సెటిలైపోయింది. శివ కార్తికేయన్‌తో వరుసగా డాక్టర్, డాన్ రూపంలో రెండు హిట్లు, సూర్య లాంటి స్టార్ సరసన ఈటిలో నటించాక కెరీర్ ఊపందుకుంది. కెప్టెన్ మిల్లర్‌లో డిఫరెంట్ పాత్ర దక్కింది కానీ తమిళంలోనే ఏవరేజ్‌గా నిలిచిన ఈ సినిమా ఇతర భాషల్లో ప్లాపయ్యింది. కానీ సరిపోదా శనివారం లెక్కలు మార్చేసింది. రెండోసారి న్యాచురల్ నానికి జోడి కట్టడం బ్లాక్ బస్టర్ అందించింది. ఏకంగా వంద కోట్ల గ్రాసర్‌లో భాగమయ్యేలా చేసింది. ఈ చిత్రం నిర్మించిన డివివి బ్యానరే పవన్ కళ్యాణ్ ఓజీ తీస్తున్న విషయం విదితమే. ఇందులోనూ ప్రియాంక మోహనే హీరోయిన్. కాకపోతే ఇది కొంచెం ఆలస్యమయ్యేలా ఉంది. తాజాగా విశ్వక్ సేన్ సరసన నటించేందుకు ఈ శనివారం భామ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్. జాతిరత్నాలు, ప్రిన్స్ ఫేమ్ అనుదీప్ దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మించబోయే మూవీలో తననే ఎంపిక చేసుకున్నట్లు తెలిసింది. ఇంకా అధికారిక ప్రకటనరాలేదు కానీ దాదాపు కన్ఫర్మట.

# శరవేగంగా 'రాబిన్‌హుడ్' షూటింగ్

టాలీవుడ్ యంగ్ హీరో నితిన్ నటిస్తున్న తాజా చిత్రం రాబిన్ హుడ్ ఇప్పటికే శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సినిమాను దర్శకుడు వెంకీ కుడుముల డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ చిత్ర షూటింగ్ ప్రస్తుతం ఆస్ట్రేలియాలో జరుగుతోంది. అయితే ఈ షూటింగ్ మధ్యలో ఓ ఇంట్రెస్టింగ్ సీన్



చోటు చేసుకోగా, దానిని నితిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఈ సినిమాలో హీరోయిన్‌గా యంగ్ బ్యూటీ శ్రీలీల నటిస్తోంది. అయితే షూట్ మధ్యలో ఆమె తనకు నచ్చిన విధంగా ముసుగువేసుకుని, డ్యాన్స్ స్టెప్పులు వేసింది. ఇది చూసి నితిన్ అవాక్కయ్యాడు. అంతేకాకుండా ఇది మహిళా లోకం భయ్యా..చప్పట్లు కొట్టి అభినందించడం తప్ప ఏమీ చేయలేను అంటూ కామెంట్ చేశాడు. శ్రీలీల డ్యాన్స్ వేస్తున్నప్పుడు నితిన్ ఎక్స్‌ప్రెషన్స్ అభిమానులకు నవ్వులు తెప్పిస్తున్నాయి. రాబిన్‌హుడ్ చిత్ర షూటింగ్ సమయంలో శ్రీలీ అల్లరికి నితిన్ ఇంకా ఎన్నిసార్లు అవాక్కయ్యాడో అని అభిమానులు అనుకుంటున్నారు.




# 'కలి' ట్రైలర్ రిలీజ్

యంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న సినిమా 'కలి'. ఈ చిత్రాన్ని ప్రముఖ కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో రుద్ర క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. శివ శేషు రచించి దర్శకత్వం వహిస్తున్నారు. గౌతమ్ వర్మ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబర్ 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. కలి మూవీ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ, కలి మూవీ ట్రైలర్ రిలీజ్ చేయడం హ్యాపీగా ఉంది. ట్రైలర్ థ్రిల్లింగ్‌గా అనిపించింది. గ్రిప్పింగ్ సైకలాజికల్ థ్రిల్లర్‌గా సినిమా ఉండబోతున్నట్లు ట్రైలర్‌తో తెలుస్తోంది. టీమ్ అంతా మంచి ఎఫర్ట్స్ పెట్టి చేశారు. విఎఫ్ఎక్స్ హై క్వాలిటీతో ఉన్నాయి. లీడ్ యాక్టర్స్ ప్రిన్స్, నరేష్ అగస్త్య, నేహా కృష్ణన్ బాగా నటించారు. డైరెక్టర్ శివ శేషు, ప్రొడ్యూసర్ లీలా గౌతమ్ వర్మ, మిగతా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అక్టోబర్ 4న కలి సినిమా థియేటర్స్‌లోకి వస్తోంది. మీరంతా ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నా. కలి మూవీ చూసేందుకు నేనూ వెయిట్ చేస్తున్నా అన్నారు. కల మూవీ ట్రైలర్ ఎలా ఉందో చూస్తే శివరామ్ మంచి వ్యక్తిత్వం ఉన్న పర్సన్. అతని మంచితనం వల్లే ఇబ్బందులు పడుతుంటాడు. నువ్వు మంచివాడివే కానీ, కుటుంబాన్ని ఎలా చూసుకోవాలో నీకు తెలియదంటూ ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య వాళ్ల పాలను తీసుకుని వెళ్లిపోతుంది. ఈ కష్టాలతో ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధమవుతాడు శివరామ్. ఆ రాత్రి అతని ఇంటికి ఓ అపరిచిత వ్యక్తి వస్తాడు. ఈ వ్యక్తి ఎవరు, అతను వచ్చాక శివరామ్ జీవితంలో ఎదురైన అనూహ్య ఘటనలు ఏంటి అనే అంశాలతో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ప్రియదర్శి వాయిస్ ఓవర్ నవ్వించింది. మనిషి పుట్టడంతోనే జీవితం అనే శత్రువును వెంటేసుకుని మరీ పుడతాడు. దాని మీద గెలిచినోడే గొప్పోడవుతాడు. ఓడినోడు మధ్యలోనే అనే డైలాగ్ కలి కథలోని సోల్‌ను చెప్పింది. అద్భుతమైన విఎఫ్ఎక్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణ కాబోతున్నాయి. అక్టోబర్ 4వ తేదీ నుంచి కలి సినిమా థ్రిల్లింగ్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. నటీనటులు: ప్రిన్స్, నరేష్ అగస్త్య, నేహా కృష్ణన్, గౌతంరాజు, గుండు సుదర్శన్, కేదార్ శంకర్, మని చందన, మధుమణి తదితరులు.



# తెలుగు ఫిలిం నిర్మాతలను కలిసిన కోస్టా రిక అధికార ప్రతినిధి

కోస్టా రిక దేశ అధికార ప్రతినిధి సోఫియా తెలుగు ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరీ దాముని, నిర్మాతల మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్న కుమార్‌ని, ప్రముఖ నిర్మాతలు చదలవాడ శ్రీనివాసరావు రామ్ సత్యనారాయణని కలిసి కోస్టారిక దేశంలో షూటింగ్‌లకు గల అవకాశాలని వివరించారు. అనుమతులు అన్ని సింగిల్ విండో విధానంలో ఇస్తామని పన్ను రాయితీలు కల్పిస్తామని తెలియచేసారు. నిర్మాతలు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ వారిని కలిసి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చని తెలియచేశారు. పలువురు నిర్మాతలు పాల్గొన్ని సోఫియాతో సందేహాలు నివృత్తి చేసుకొన్నారు. తెలుగు ఫిలిం ఛాంబర్, తెలుగు ఫిలిం నిర్మాతల మండలి తరపున, ప్రముఖ నిర్మాతలు చదలవాడ శ్రీనివాసరావు, రామ్ సత్యనారాయణ, సోఫియాని సన్మానించారు. ఫ్యూజీ సాఫ్ట్‌వేర్ మనోహర్ రెడ్డి, పలువురు నిర్మాతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సోఫియా సలాస్ అంతర్జాతీయ సహకారంలో తగినంత అనుభవం ఉన్న కోస్టారికన్ న్యాయవాది. ఆమె యూనివర్సిటీ ఆఫ్ కోస్టారిక నుంచి లా డిగ్రీని, యూనివర్సిటీ ఆఫ్ ఎసెక్స్ నుంచి మానవ హక్కుల ఇంటర్ డిసిప్లినరీ మాస్టర్స్ డిగ్రీని కలిగి ఉన్నారు. సహాయం, రక్షణతో సహా అనేక రకాల సమస్యలపై అంతర్జాతీయ యుఎస్ సంస్థలతో హానికర పరిస్థితుల్లో వలసదారులు, పురోగతిని వేగవంతం చేయడానికి దేశాలకు మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించిన కార్యక్రమాలు స్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ సాధన దిశగా 10 సంవత్సరాలకు పైగా స్థానికంగా, అంతర్జాతీయంగా పనిచేశారు. విదేశీ వ్యవహారాల, మంత్రిత్వ శాఖతో కోస్టారికా రాయబార కార్యాలయంలో మంత్రి సలహాదారుగా, కాన్సుల్ జనరల్‌గా పనిచేశారు. అక్టోబర్ 2021లో భారతదేశంలోని న్యూ ఢిల్లీలోని కోస్టారికా రాయబార కార్యాలయం డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్, కాన్సుల్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు.





వైభవికి చేతన జన్మనిస్తే.. ఆమెకు పునర్జన్మనిచ్చింది వైభవి. అదెలాగంటారా.. కర్ణాటకలో ఓ ఆటో ప్రమాదంలో తల్లిని కాపాడింది వైభవి. పన్నెండేళ్ల ఆ చిన్నారి అంత పెద్ద ఆటోను అమాంతం పైకి లేపి కింద పడిని అమ్మను రక్షించిన ఆ సాహస దృశ్యం వైరల్ అయ్యింది. మంగళూరు పరిసరాల్లో కిన్నిగోళికి చెందిన వైభవి ఏడో తరగతి చదువుతోంది. వైభవిని అమ్మ చేతన బైక్‌పై ట్యూషన్ సెంటర్ దగ్గర దించి తర్వాత తీసుకెళ్తుంటుంది. ఓ రోజు సాయంత్రం రోడ్డుకు అవతల బైక్ నిలిపి.. వైభవిని తీసుకువెళ్లడానికి చేతన రోడ్డు దాటుతుండగా వేగంగా దూసుకొచ్చిన ఆటో ఢీకొంది. కళ్లముందే అమ్మ ఆటో కింద పడిపోవటంతో ఎవరి సాయం కోసం ఎదురుచూడకుండా పరుగున వచ్చింది వైభవి. ఆటోలోపల ముగ్గురున్నా తన బలమంతా ఉపయోగించి పైకెత్తి అమ్మను రక్షించింది. కానీ

# తల్లికి పునర్జన్మ ఇచ్చింది !

దెబ్బలు బలంగా తగలటంతో లేవలేని స్థితిలో ఉన్న అమ్మను పైకిలేపుతూ గట్టిగా అరిచింది వైభవి. ఆ వెంటనే చుట్టపక్కలున్నవారు స్పందించి ఆమెను



ఆస్పత్రిలో చేర్పించారు. వైభవి ఏ మాత్రం ఆలస్యం చేసినా ఆటో కింద ఉన్న చేతనకు మరింత బలమైన గాయాలు అయ్యేవే. ప్రాణాలతో బయటపడిన చేతన ఆస్పత్రిలో కోలుకుంటోంది. దాదాపు 500 కిలోల బరువుండే ఆటోను 30 కిలోలు కూడా లేని వైభవి పైకి ఎత్తింది. ఆ క్షణంలో అమ్మని కాపాడాలన్న ఆత్రుతే తప్ప ఆటోను ఎత్తగలనా లేదా అని ఆలోచించలేదు అని చెబుతోంది వైభవి. రవీంద్రచారి, చేతనల ఇద్దరు కూతుళ్లలో వైభవి చిన్నది. రవీంద్ర భవన నిర్మాణ కార్మికుడిగా, చేతన టైలర్‌గా పనిచేస్తుంటారు. ఆ రోజు సాయంత్రం రవీంద్ర కూడా బైక్‌మీద వచ్చి రోడ్డుకు అవతలివైపు నిల్చొన్నారు. అంతలో ఈ ప్రమాదం జరిగింది. రవీంద్ర రోడ్డు దాటే లోపలే తన తల్లిని కాపాడింది వైభవి. ఆమె సాహస దృశ్యాన్ని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రోడ్డు ప్రమాదాల సమయంలో ఆదుకోవాల్సినవారు మొబైళ్లలో వాటిని చిత్రీకరిస్తుంటారు. కానీ వైభవి ఎవరి సాయం కోరకుండా ఎంతో ధైర్యంగా ముందుకు వచ్చి సమాజానికి ఓ సందేశాన్నిచ్చింది. ఇలాంటి సంఘటనల్లో సమయం ఎంతో విలువైనది. మానవత్వాన్ని మరవద్దని చెప్పారు.

# ఓటమిని సవాలుగా తీసుకుని..



**హీరోయిన్లకు అభిమానులు ఉండటం సాధారణమే! కానీ తమ పనితీరులో.. ఆకట్టుకునే మాటలతోనూ కొందరు అధికారిణులు ఆ తరహా గుర్తింపును తెచ్చుకుంటారు. అలాంటి ఐపిఎస్ అధికారిణే ఆష్నా చౌధురి. అయితే ఆమె అభిమానులను సంపాదించుకుని ఐపిఎస్ అయ్యారు. ఆ తరవాత మరింత మంది ఫాలోవర్లను పెంచుకున్నారు.**

**వైరల్ అవుతోన్న ఆమె కథేంటంటే..**


డిగ్రీ పూర్తయిన అమ్మాయి. అందరిలాగే కార్పొరేట్ కొలువు కోసం ప్రయత్నించింది. ఇంటర్వ్యూ వరకూ వెళ్లలేదు. ఆ తరవాతా ఇదే పరిస్థితి. ఇక ఇది మనవల్ల కాదు.. సివిల్స్‌నే ప్రయత్నిద్దామనుకున్నారట ఆష్నా. ఆ విషయమే ఇంట్లో చెప్పినప్పుడు వాళ్లమ్మ షాక్ అయ్యారట. దుందుడుకు మనస్తత్వం ఉన్న అమ్మాయి. అంత ఓపికగా ఎక్కడ సన్నద్ధమవుతుందన్నది తల్లి అభిప్రాయం. సందేహిస్తూనే ప్రోత్సహించారు. వీళ్లది ఉత్తర్‌ప్రదేశ్‌లోని పిల్కువా అనే చిన్న ఊరు. నాన్న డాక్టర్ అజిత్ చౌధురి ప్రొఫెసర్. అమ్మ ఇందూ సింగ్. మొదట్నుంచీ ఆష్నా మంచి విద్యార్థి. ఇంట్లో అంతా బాగా చదువుకున్న వాళ్లే. దీంతో ఈమె కూడా ఏ ప్రొఫెసరో, రిసెర్చరో అవుతుంది అనుకున్నారంతా. హ్యూమానిటీస్‌లో ఇంటర్ పూర్తయ్యాక ఢిల్లీ లేడీ శ్రీరామ్ కాలేజ్ నుంచి ఇంగ్లిష్ లిటరేచర్‌లో డిగ్రీకి చేరారు. సామాజిక సేవపైనా ఆష్నాకి ఆసక్తి. దీంతో పేద పిల్లలకు విద్యావకాశాలను అందించే ఓ ఎన్‌జిఓలో చేరి, మరెన్నో సేవా కార్యక్రమాలనీ చేపట్టారు. చదువు, సేవలో పడి నిశ్శబద్ధంగా జీవితం సాగించాలనుకునే తీరు కాదు ఆవిడది. సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటారు. కొత్త ఫ్యాషన్‌లు, తను విహారానికి వెళ్లిన ప్రాంతాల గురించీ పంచుకుంటూ ఉంటారు. అలా అభిమానులు వచ్చారు. అందానికి అందం, మంచి ఎత్తు.. ఇంకేం కొన్ని సంస్థలకు మోడలింగ్ అవకాశాలిచ్చాయి.



**రెండున్నర మార్కులతో చేజారింది...** సివిల్స్ నిర్ణయం తీసుకున్నాక మోడలింగ్‌ని పక్కన పెట్టారు. సొంతంగా సన్నద్ధమై 2019లో సివిల్స్ రాస్తే.. ప్రిలిమ్స్‌లోనే పోయింది. ఆ సమయంలో దీనికీ పనికిరానా అని బాధపడ్డారట ఆష్నా. ఇంట్లోవాళ్లూ దీన్ని వదిలేస్తారనే అనుకున్నారు. కానీ ఒక్క ప్రయత్నానికే ఎందుకు వెనుదిరగాలి అనుకుని రెండోసారి రాస్తే 2.5 మార్కులతో ప్రిలిమ్స్‌లోనే మళ్లీ చేజారింది. ఈసారామె దిగులుపడలేదు. తక్కువ మార్కులతో పోయిందంటే నేను సరైన మార్గంలో పోతున్నట్టేగా అనుకుని ఉత్సాహంగా ప్రయత్నించి 2022లో ఏకంగా 116వ ర్యాంకు తెచ్చుకున్నారు. ఓవైపు ఇంటర్నేషనల్ రిలేషన్స్‌లో మాస్టర్స్ చేస్తేనే సివిల్స్‌కి సన్నద్ధమయ్యారు. అదీ ఎలాంటి కోచింగ్ లేకుండా! అలాగని ఆ సమయంలో తన అభిరుచి అయిన విహారాలను పక్కన పెట్టలేదు. సన్నద్ధత మధ్యలో విరామాలు తీసుకుని మరీ వెళ్లిచ్చేవారు. ఆ వివరాలతోపాటు స్ఫూర్తినింపే అంశాలనూ ఇన్‌స్టాలో పంచుకునేవారు. అలా ఫాలోవర్లు పెరిగారు.

**తిరస్కరించిన చోటే...** ఉద్యోగం కోసమని జోష్ టాక్స్‌కి వెళితే తిరస్కరించారు. ఉద్యోగానికి వెళ్లిన అదే చోటుకి అతిథిగా వెళ్లి నా కథ ద్వారా ఇతరుల్లో స్ఫూర్తిని నింపా. అందుకే ఓటమికి ఎప్పుడూ భయపడొద్దు. దాన్నో సవాలుగా తీసకోండి. పొరపాట్ల నుంచే పాఠాలు నేర్చుకుని తిరిగి ప్రయత్నించండి. గెలుపు తప్పక అనుసరిస్తుంది. అనే ఆష్నా తన సివిల్స్ ప్రయాణం, సన్నద్ధత, అనుసరించిన వ్యూహాల వివరాలను ఇన్‌స్టా, యూట్యూబ్‌ల్లో పంచుకుంటూ ఉంటారు. స్ఫూర్తి కలిగించే మాటలతో హాళ్లలో ధైర్యాన్నీ నింపుతుంటారు. అందుకే ఆవిడ ఇన్‌స్టాకి 2.7 లక్షలకుపైగా ఫాలోవర్లున్నారు. చిన్న పట్టణం నుంచి వచ్చిన అమ్మాయి.. వరుస వైఫల్యాలను దాటింది. సవాళ్లను ఇష్టంగా దాటి కష్టమనుకున్న ప్రయాణంలో గెలిచి చూపింది. మరి అలాంటి కథ స్ఫూర్తిదాయకమే కదా.. అందుకే ఆమె ప్రయాణం ఎంతోమందిని ఆకర్షిస్తోంది.

# ముత్యాలు యాంటిలుక్‌లో..









ముత్యాల మెరుపూ, దానితో రెట్టింపయ్యే సొగసూ చూసి మురిసిపోని మగువలుండరంటే అతిశయోక్తి కాదేమో! అమ్మమ్మలూ, వారి అమ్మమ్మల కాలం నాటి నుంచే ముత్యాల నగల హవాఉన్నా.. ఏటికేడు యువతరాన్ని ఆకట్టుకోవడానికి కొత్తందాలను చుట్టుకుని వచ్చేస్తుంటాయివి. అందుకే, అవి అంతగా ఆడపిల్లలకు దగ్గరైపోయాయి. మరి ఇప్పుడేంటి ప్రత్యేకత అంటారా? ఇప్పుడివి బూడిదరంగులో మెరిసిపోతూ యాంటిలుక్‌లో అదరగొట్టేస్తున్నాయి. సాధారనంగా ముత్యాలంటే పాల మీగడ రంగులో ఉంటాయనుకునేవారే ఎక్కువ. కానీ, వీటిల్లోనూ ఎ న్నెన్నో ఛాయలుంటాయి.కానీ, అంతా వాటిని అరుదుగానే వాడుతుంటారు.కానీ, ఈ గ్రేమూన్‌షైన్ పెరల్స్‌ని ఇండియన్ యాంటికన పెండెంట్స్, గోల్డెన్ డిజైన్‌తో ఇవిడ్చిన గొలుసులు, హారాల్ని మాత్రం తెగ ఇష్టపడుతున్నారు. కుందన్లు, పచ్చలు, పోల్కీలతో రూపొందించిన కొన్ని డిజైన్లు ఇవి..ఓ సారి ఇటు చూడండి. మీకూ నచ్చేయొచ్చు.













# అల్పాహారంతోనే ఆనందమట !




పిల్లలు పొద్దున్నే కడుపునిండా తిని బడికెళ్లాలని అందరం కోరుకుంటాం. కానీ ఆలస్యంగా నిద్రలేవడమో, సమయానికి వంట పూర్తికాకపోవడమో.. ఇలా పలు కారణాల వల్ల అది అన్ని రోజులూ సాధ్యంకాకపోవచ్చు. పిల్లలు తినలేదని యువదంపతులు బాధపడుతుంటే కొందరు పెద్దవాళ్లు మా చిన్నప్పుడు టిఫిన్ తినే అలవాట్లు లేవు. సూర్యుడు నడినెత్తికొచ్చాకే ఓ ముద్ద తినేవాళ్లం అంటారు. ఇంకొందరేమో అసలు చాలా దేశాల్లో టిఫిన్ తినే అలవాటే లేదు. తెలుసా! అనేస్తారు. ఇలాంటి అపోహలపైనే సరికొత్త పరిశోధన చేశారు ఇంగ్లండు ఆంగ్లియా రస్కిన్ యూనివర్సిటీ, మెక్సికో యూనివర్సిదాద్ ది లాస్ అమెరికాస్ సంస్థల శాస్త్రవేత్తలు, ఇందుకోసం 42 దేశాల్లోని, లక్షన్నర మంది 10–17 ఏళ్ల మధ్య ఉన్న విద్యార్థుల ఆహారపుటలవాట్లనీ వాళ్ల మానసికస్థితుల్నీ పరిశీలించారు. అందర్నీ చూశాక బ్రేక్‌ఫాస్ట్ తినకున్నా అన్ని పనులూ చురుగ్గా చేసే పిల్లలున్నారు. కానీ వాళ్లలో మానసికానందం లేదు. సదా చిరునవ్వు చిందించే తత్వం కనిపించదు. అదే అల్పాహారం తినేవాళ్లలో ఆ ఆనందంపాలు ఎక్కువ. సహనం కూడా మెండుగా ఉంటోంది. బ్రేక్‌ఫాస్ట్ తిననివాళ్లతో పోలిస్తే వీళ్లు మానవ సంబంధాల్లోనూ రాణిస్తున్నారు అని తేల్చారు శాస్త్రవేత్తలు. కాబట్టి, పక్కవాళ్ల మాటలు పట్టించుకోకుండా పిల్లలు అల్పాహారం తినడం తప్పనిసరి చేయమంటున్నారు.

## చెలి చిట్కా

**పసి పిల్లలకు అజీర్తిచేసి కడుపు ఉబ్బరంగ బాధపడుతుంటే తమల పాకులను (1 నుంచి 10) వెచ్చచేసి ఉదరం మీద వేస్తే సాఫీగా విరోచనం అవుతుంది.**

# ఒత్తిడిని తగ్గించుకోండి..



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న:** నేను ఒక మల్టీనేషనల్ కంపెనీలో మేనేజరుగా పని చేస్తున్నాను. నెలకు రెండు లక్షల జీతం వస్తోంది నా వయస్సు 35 సంవత్సరాలు. బిటెక్, ఎంబిఎ, చదివాను. మావారు కూడ మరొక కంపెనీలో సాఫ్ట్‌వేరు. ఇంజనీరుగా ఉన్నారు. మాకు ఒక బాబు, పాప ఉన్నారు. మా బంధువులు అందరూ మమ్మల్ని అదృష్ట వంతులంటూ ప్రశంసిస్తుంటారు. అయితే నన్ను ఆకలి సమస్య వెంటాడుతోంది. పేదవారికి అన్నం దొరక్క ఆకలి వేస్తుంది. అంటే అర్థం ఉంది. అన్ని సౌకర్యాలు ఉండి, కోరింది తినగలిగిన స్థితిలో ఉన్నా నాకు అతిగా ఆకలివేయడం ఆశ్చర్యంగా ఉంది. కడుపు నిండాతిన్నప్పటికి తిన్న అర్థగంటకే ఆకలివేస్తుంది. ఏదో ఒకటి తినాలనిపిస్తుంది. ఇంటిలో ఉన్న సమయంలో ఫ్రిజ్‌లో ఉన్న ఏదో ఒకటి తీసుకుని తింటుంటాను. ఆఫీసుకు వెళ్లే సమయంలో కూడా తినడానికి చిరుతిళ్లు స్వీట్లు తీసుకుని వెళుతుంటాను. గత ఆరు నెలల్లో 10 కిలోల బరువు పెరిగాను. దీనివల్ల మెట్లు ఎక్కే సమయంలో ఆయాసం వస్తోంది. రాత్రుల్లో సరిగా నిద్రపట్టడం లేదు. ఆఫీసులో బద్ధకంగా ఉంటోంది. నా పనితనంకూడా మందగిస్తోంది. ఈ పరిస్థితి నుంచి బయటపడే మార్గం చెప్పండి. **- ఒక సోదరి, బెంగళూరు.**



**జవాబు :** అమ్మా అతిగా ఆకలి వేయడానికి కొన్ని మానసిక శారీరక ఆరోగ్య సమస్యలు కారణం నిద్రలేమి మానసిక ఒత్తిడి, డిప్రెషన్ వల్ల కొందరిలో ఆకలి ఎక్కువగా ఉంటుంది. అలాగే బులీమియా అన్న మానసిక రుగ్మత ఉన్న వారు అతిగా తింటుంటారు. మధుమేహం ఉన్నావారు స్టెరాయిడ్లు వాడే వారిలోను ఆకలి ఎక్కువగా ఉంటే అవకాశాలు ఉన్నాయి. సెక్స్ హార్మోన్లలో మార్పులు, ఈస్ట్రోజెన్ తగ్గడం వల్ల కూడ ఈ సమస్య తలెత్తుతుంది. ఒత్తిడి వల్ల విడుదల అయ్యే కార్టిసాల్ ఎక్కువ అయినా తినాలన్న తపన పెరుగుతుంది. అయితే మీ వయస్సు 35 సంవత్సరాలు కాబట్టి శారీరక రుగ్మతలు ఉండక పోవచ్చు. మేనేజరుగా పని చేస్తున్నందున ఒత్తిడి పెరిగి ఈ సమస్య ఉత్పన్నం అయి ఉంటుంది. కాబట్టి సైకాలజిస్టును కలిసి కౌన్సెలింగ్ తీసుకోండి. ఒత్తిళ్ళ నిర్వహణపై దృష్టిపెట్టండి. సమతుల ఆహారం సరైన వ్యాయామం సరిపడా నిద్రపోయేందుకు ప్రయత్నించండి.

**వ్యథ**

# కొంచెం తీపి.. కొంచెం కారం

కొందరికి తీపి ఇష్టం. ఇంకొందరికి కారం ఇష్టం రెండూ కాకుండా కాస్త తియ్యగా కాస్త కారంగా ఉంటే పిల్లలకు బాగా నచ్చుతాయి. ముఖ్యంగా వేసవి సెలవుల్లో ఖాళీ దొరికి.. చిరుతిళ్ల మీదికి ధ్యాసపోతుంటుంది కదా! అలాంటప్పుడు చేయడానికి 'మష్రుమ్ లాలిపాప్స్' చాలా బాగుంటాయి. ఒకసారి ప్రయత్నించి చూడండి.



**కావలసినవి :** పుట్టగొడుగులు-15, మైదా-కప్పు, ధనియాల పొడి-చెంచా, పసుపు-పావు చెంచా, ఛాట్ మసాలా, అల్లం వెల్లుల్లి పేస్ట్-టేబుల్‌స్పూన్ చొప్పున, మిరియాలపొడి-అర టేబుల్ స్పూన్, మొక్కజొన్నపిండి-2 టేబుల్‌స్పూన్లు, బ్రెడ్ పొడి, ఓట్స్ పౌడర్-అర కప్పు చొప్పున, ఉప్పు-రుచికి తగినంత, నూనె-వేయించేందుకు సరిపడా.

**తయారీ :** ముందుగా పుట్టగొడుగులను కడిగి, 5 నిమిషాలు వేడి నీళ్లలో ఉంచి, ఆ నీళ్ల తీసేసి పక్కనుంచాలి. ఓ వెడల్పాటి గిన్నెలో మైదా, అల్లం వెల్లుల్లి పేస్ట్, ఉప్పు, ఛాట్ మసాలా, ధనియాల పొడి, పసుపు, మిరియాల పొడి వేసి, తగినన్ని నీళ్లతో పేస్ట్‌లా కలపాలి. ఇది మరీ చిక్కగా, మరీ జారుగా ఉండకూడదు. ఇలా మైదా మ్యారినేషన్ సిద్ధం చేసుకోవాలి. మరో గిన్నెలో మొక్కజొన్నపిండి, బ్రెడ్ పౌడర్, ఓట్స్ పొడి వేసి కలపాలి. కడాయిలో నూనె కాగనిచ్చి.. ఒక్కో పుట్టగొడుగును పుల్లకు (టూత్ పిక్ వంటిది) గుచ్చి.. మైదాపిండిలో ముంచి తీసి, బ్రెడ్‌పొడి మిశ్రమంలో పొర్లించిన తర్వాత నూనెలో వేయించాలి. అంతే పుట్టగొడుగుల లాలిపాప్స్ రెడీ. వేడివేడిగా టొమాటో సాస్ లేదా చిల్లీసాస్‌తో తిని ఆనందించండి.

# భక్తుని కోరిక



ఆధ్యాత్మికం



**సాయిబాబా మహా సమాధి** చెందక పూర్వము తనకును, నాందేడ్ మౌలానాకును అభేదమని నాందేడ్‌కు చెందిన తరంజీ వాడియాకు నిదర్శన పూర్వకముగా తెలిపారు. సాయిమహా సమాధి చెందారు. అయితే సాయికి ఇతర సత్పురుషులకును అభేదము అట్లేయుండునా? భిన్నముగా ఉండునా? అన్న ప్రశ్న ఉదయించును. దీనిని తనకు జరిగిన అనుభవ పూర్వకముగా రేగే జూన్ 11, 1936న వెల్లడించాడు. ఈ సంఘటన 1928వ సంవత్సరములో రేగేకు జరిగినది.

రేగే తీర్థ యాత్రలు చేయుచూ దక్షిణేశ్వరమునకు వెళ్లాడు. అది రామకృష్ణ ధ్యాస భూమి. ఆయన పరమహంసగా రూపొందిన స్థలము. రేగేకు అక్కడున్న రాంలాలా విగ్రహాన్ని చూద్దామని కోరిక మిక్కుటముగా నున్నది. రాంలాలా లేదా బాల రామచంద్రుడు అనేది ముద్దులొలుకు నొక చిన్న లోహ విగ్రహము. జటాధారి అనువారు రాంలాలాను పసిబిడ్డ వలె సాకుతూ రామ దర్శనాన్ని పొందిన భాగ్యశాలి. ఆ జటాధారి ఆ రాంలాలాను రామకృష్ణులకు అప్పగించారు. ఇక రామకృష్ణులకు రాంలాలా తోటే లోకము. ఉపాసనా దైవమును. ఒక రోజు రూంలాలా ఏదో తినాలని మొండికేశాడు. రామకృష్ణులు పొట్టుతీయని అటుకులను ఇచ్చాడు. ఆ అటుకులు తిని రాంలాలా నాలుక గీరుకు పోయింది.

అది చూచి రామకృష్ణులు పడిన బాధ వర్ణనాతీతం. అయో! తల్లి కౌసల్య వెన్న, మీగడలను పెట్టే నీ నోటిలోనికి మోటు పదార్థాన్ని పెట్టాను గదా! తండ్రీ ! అని రామకృష్ణులు విల విలలాడి పోయాడు. రాంలాలా ఒక చిన్న లోహ విగ్రహమా? చూచు వారలకదియే. కాని సజీవ చిన్ని రాముడే రామకృష్ణులకు, అట్టి రాంలాలాను తనివితీరా చూద్దామని రేగే కోరిక. రాంలాలా విగ్రహమును చూపమని గైడును కోరగా ఒక పెద్ద విగ్రహమును చూపి అదే రాంలాలా అని వాదించెను. రేగే మనస్సు బాధ పడెను. అంతలోని ఒక పూజారి వచ్చి దక్కను ప్రాంతము నుండి వచ్చినది ఎవరు? అని అడిగి రేగేకు రాంలాలాను చూపెను. తనకు అంతకు ముందు రాత్రి స్వప్నములో దక్కను ప్రాంతము నుండి వచ్చినతనికి అన్నీ దగ్గర ఉండి చూపమని ఆదేశము వచ్చినదని తెలిపి రేగేకు అన్నీ దగ్గర ఉండి చూపించెను. స్వప్నములో ఆదేశించినది రామకృష్ణ పరమహంసా? కావచ్చును. సాయిబాబానా?కావచ్చును. ఎవరైనను ఒకటియే గదా! భక్తుని కోరిక మహనీయులకు సంతసము గదా!

**- యం.పి.సాయినాథ్**

# భారత్, బంగ్లా టెస్ట్‌కు బ్రేక్?



## 27 నుండి రెండో టెస్ట్ మ్యాచ్

### ఐదు రోజుల పాటు వర్ష హెచ్చరిక

**ఢిల్లీ:** భారత్, బంగ్లాదేశ్ మధ్య జరగాల్సిన రెండో టెస్ట్ మ్యాచ్ సిరీస్‌పై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఈ మ్యాచ్ జరుగుతుందా లేదా అనేది పెద్ద ప్రశ్న అయింది. రెండో టెస్ట్ మ్యాచ్ కాన్పూర్ వేదికగా జరగనున్న నేపథ్యంలో అక్కడ ఐదు రోజుల పాటు వర్షం కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ కీలక అప్‌డేట్ ఇచ్చింది. టీమిండియా, బంగ్లాదేశ్ జట్ల మధ్య ప్రస్తుతం రెండు టెస్ట్ మ్యాచ్‌ల క్రికెట్ సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లో భాగంగా చెన్నైలోని చెపాక్ మైదానంలో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో 280 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి సిరీస్‌లో టీమిండియా 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు ఇరు జట్ల మధ్య తదుపరి రెండో టెస్ట్ మ్యాచ్ ఈ నెల 27వ తేదీన కాన్పూర్‌లోని గ్రీన్ పార్క్ స్టేడియం వేదికగా జరగనుంది. వచ్చే ఏడాది 2025లో జరగనున్న ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ నిర్వహిస్తున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పరంగా ఈ సిరీస్‌లోని ఈ మ్యాచ్ టీమిండియాకు చాలా కీలకమైంది. కానీ భారత్, బంగ్లాదేశ్ మధ్య జరగాల్సిన రెండో టెస్ట్‌లో వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. రెండో టెస్ట్ తొలి రోజు ఈ నెల 27వ తేదీ వర్షం కురిసే ఛాన్స్ ఎక్కువగా ఉన్నాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఈ క్రమంలో మొదటి రోజు వర్షం పడే అవకాశం 92 శాతం ఉందని, ఇది టెస్ట్ మ్యాచ్ మొదటి రోజు ఆటపై ప్రభావం చూపుతుందని వెల్లడించింది. దీంతో పాటు, రెండో రోజు కూడా వర్షం కురిసే వీలుందని తెలిపింది. ఇలా ఈ రెండో టెస్ట్ సిరీస్ జరగబోయే ఐదు రోజుల వరకూ వర్ష సూచనలను ప్రకటించింది. దీని ప్రకారం మ్యాచ్ మొదటి రోజు 27వ తేదీన 92 శాతం వర్షం పడే ఛాన్స్ ఉండగా, రెండో రోజు 28న 49 శాతం, మూడో రోజు 29న 65 శాతం, నాల్గవ రోజు 30వ తేదీన 56 శాతం, ఐదవ రోజు అక్టోబరు 1వ తేదీన 3 శాతం వర్షం కురిసే అవకాశాలు ఉన్నాయని వివరించింది. దీంతో మ్యాచ్ నిర్వహకులు ఒక వేళ వర్షం కురిసినట్లయితే మ్యాచ్‌కు అంతరాయం లేకుండా చూసేందుకు ఏర్పాట్లు చేసే దిశగా దృష్టి సారించారు. ఈ విధంగానే ఇటీవల గ్రేటర్ నోయిడాలో ఆఫ్ఘనిస్తాన్, న్యూజిలాండ్ క్రికెట్ జట్ల మధ్య ఐదు రోజుల పాటు జరగాల్సిన ఏకైక టెస్ట్ మ్యాచ్ వర్షం కారణంగా ఒక్క రోజు కూడా టాస్ పడ లేదు. ఐదో రోజు కూడా ఒక్క బంతి కూడా ఆడే పరిస్థితి లేకపోవడంతో ఈ టెస్ట్ మ్యాచ్‌ను రద్దు చేశారు. ఇప్పుడు మళ్లీ ఇదే పరిస్థితి కన్పూర్‌లో ఎదురయ్యే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

రెండో టెస్టు మ్యాచ్‌కు టీమిండియాలో రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషబ్ పంత్, ధృవ్ జురెల్ (వికెటన కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్, జస్ప్రిత్ బుమ్రా, యష్ దయాల్ ఉన్నారు. ఇక బంగ్లాదేశ్ జట్టులో నజ్ముల్ హసన్ శాంటో (కెప్టెన్), మహ్మదుల్ హసన్ జాయ్, జకీర్ హసన్, షద్మాన్ ఇస్లాం, మోమినుల్ హక్, ముష్ఫికర్ రహీమ్, షకీబ్ అల్ హసన్, లిటన్ దాస్, మెహందీ హసన్ మిరాజ్, తైజులన ఇస్లాం, నయీమ్ హసన్, నహిద్ రాణా, హసన్ మహమూద్, తస్కిన్, సయ్యద్ ఖలీద్ అహ్మద్, జాకీర్ అలీ ఉన్నారు.

## ప్రపంచకప్ రేసింగ్‌లో హైదరాబాద్‌కు కాంస్యం

**ఢిల్లీ:** స్విట్జర్లాండ్‌లో జరిగిన రేసింగ్‌లో భారత్‌కు కాంస్య పతకం లభించింది. భారత్ తొలి ఎలక్ట్రిక్ బైక్ రేసింగ్‌లో హైదరాబాద్‌కు చెందిన టీమ్ కాంస్య పతకాన్ని సాధించింది. భారత్ ఫస్ట్ ఎలక్ట్రిక్ బైక్ రేసింగ్ జట్టు అయిన ఇండీ రేసింగ్ అరంగేట్రం సీజన్‌లోనే కాంస్య పతకం సాధించి సంచలనం సృష్టించింది. హైదరాబాద్‌కు చెందిన ఇండీ రేసింగ్ టీమ్ స్విట్జర్లాండ్‌లోని క్రాన్స్ మోంటానాలో జరిగినఎఫ్ఐఎం-ఈ ప్రపంచ కప్‌లో 479పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. నార్వేకు చెందిన బొనెల్ రేసింగ్ జట్టు విజేతగా నిలిచి స్వర్ణ పతకాన్ని కైవలసం చేసుకోగా, జపాన్‌హోండా జట్టు రెండోస్థానం దక్కించుకుని రజత పతాక్ని సొంతం చేసుకుంది.



## టెస్టు ర్యాంకింగ్స్‌లో దిగజారిన రోహిత్, కోహ్లీ స్థానాలు

**ఢిల్లీ:** టెస్టు ర్యాంకింగ్స్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ర్యాంకులు భారీగా పడిపోయాయి. ర్యాంకింగ్స్ జాబితాలో ఈ ఇరువురు తలో ఐదు స్థానాలను కోల్పోయారు. ఇదే సమయంలో యశస్వి, గిల్ ర్యాంకులు మెరుగుపడ్డాయి. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ బుధవారం విడుదల చేసిన టెస్టు ర్యాంకింగ్స్‌లో టీమిండియా బ్యాటర్లకు మిశ్రమ ఫలితాలు వచ్చాయి. బంగ్లాదేశ్ తొలి టెస్టు మ్యాచ్‌లో చెలరేగిన శుభ్‌మన్ గిల్, రవిచంద్రన్ అశ్విన్ భారీగా ర్యాంకులు మెరుగుపర్చుకుని పాయింట్ల పట్టికలో 14, 72 స్థానాలకు చేరుకున్నారు. రిషబ్ పంత్ కూడా తన రేటింగ్ పాయింట్లను మెరుగుపరుచకుని ఆరో స్థానాన్ని కాపాడుకున్నాడు. మరోపక్క రోహిత్, కోహ్లీ గత ర్యాంకింగ్‌లను అధిక మించ లేదు సరికదా, కనీసం వాటిని నిలబెట్టు కోలేకపోయారు. మరింత దారుణంగా ర్యాంకులు దిగజార్చుకున్నారు. గత వారం ర్యాంకింగ్స్‌లో టాప్-10లో ఉన్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఈ వారం ర్యాంకింగ్స్‌లో తలో ఐదు స్థానాలు కోల్పోయి 10, 12 స్థానాలకు దిగజారారు. జో రూట్, కేన్ విలియమ్సన్, డారిల్ మిచెల్, స్టీవ్ స్మిత్, యశస్వీ జైస్వాల్ టాప్-5 బ్యాటర్లుగా కొనసాగుతున్నారు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్ విషయానికి వస్తే న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టులో 9 వికెట్లు తీసిన లంక స్పిన్నర్ ప్రభాత్ జయసూర్య ఐదు స్థానాలు మెరుగుపర్చుకుని ఎనిమిదో స్థానానికి చేరాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్టులో 5 వికెట్లు తీసిన రవీంద్ర జడేజా ఓ స్థానం మెరుగుపర్చుకుని ఆరో స్థానానికి ఎగబాకగా, శ్విన్, బుమ్రా మొదటి రెండు స్థానాలను పదిలం చేసుకున్నారు. లంకతో టెస్టులో రాణించిన న్యూజిలాండ్ స్పిన్నర్ అజాజ్ పటేల్ 10 స్థానాలు మెరుగుపర్చుకున 25వ స్థానానికి చేరుకోగా, అదే టెస్టులో రాణించిన కివీస్ పేసర్ విలియమ్స్ ఒరూర్కే 10 స్థానాలు మెరుగుపర్చుకుని 41 ప్లేస్‌కు చేరాడు. టెస్టు ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ టాప్-2గా కొనసాగుతుండగా, అక్షర్ పటేల్ ఆరో స్థానంలో నిలిచాడు.



## హాంగ్జౌ ఓపెన్ టోర్నీ టైటిల్ భారత్ సొంతం

**ఢిల్లీ:** హాంగ్జౌ ఓపెన్ టెన్నిస్ టోర్నీ టైటల్ భారత్ సొంతం అయింది. దీంతో భారత్ టెన్నిస్ ప్లేయర్ విజయ్ సుందర్ ప్రశాంత్ తన కెరీర్‌లో గొప్ప విజయాన్ని అందుకున్నట్లుయింది. 19 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెర దించుతూ తన కెరీర్‌లో తొలి అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) టూర్ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు.చైనాలో ముగిసిన హాంగ్జౌ ఓపెన్ టోర్నమెంట్‌లో భారత్‌లో తమిళనాడుకు చెందిన ప్లేయర్ 37 ఏళ్ల జీవన్ నెడుం జెళియన్‌తో కలసి విజయ్ సుందర్ ప్రశాంత్ పురుషుల డబుల్స్ విభాగంలో టైటిల్‌ను దక్కించుకున్నాడు. ఒక గంటా 49 నిముషాల పాటు జరిగిన ఫైనల్లో విజయ్-జీవన్ ద్వయం 4-6, 7-6 (7/5), 10-7తో సూపర్ టైబ్రేక్‌లో జర్మనీకి చెందిన కాన్‌స్టన్‌టిన్ ఫ్రాంట్‌జెన్-హెండ్రిక్ జెబెన్స్ జోడీని ఓడించింది. టైటిల్ దక్కించుకున్న నేపథ్యంలో విజయ్-జీవన్‌లకు 52,880 డాలర్లు (44 లక్షల 22 వేల రూపాయాలు) ప్రైజ్‌మనీతో పాటు, 250 ర్యాకింగ్ పాయింట్లు లభిచాయి. టైటిల్ గెలిచే క్రమంలో రెండో సీడ్, మూడో సీడ్ జోడీలను విజయ్-జీవన్ జోడీ పరాజయం పాల్చేయడం గమనార్హం. 35 ఏళ్ల జీవన్‌కు ఇది రెండో అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ డబుల్స్ టైటిల్ కావడం విశేషం. 2017లో రోహన్ బోపన్నతో కలిసి జవన్ చెన్నై ఓపెన్ టైటిల్‌ను సాధించాడు.

## ఆసీస్‌పై ఇంగ్లండ్ విక్టరీ

### 46 పరుగులతో విజయం



**ఢిల్లీ:** ఆస్ట్రేలియాతో జరిగిన మూడవ వన్డేలో ఇంగ్లండ్ 6 పరుగుల తేడాతో విజయం సాదించింది. డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఈ గెలుపును రిఫరీ ప్రకటించాడు. దీంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆస్ట్రేలియా ఆధిక్యాన్ని 2-1కి ఇంగ్లండ్ తగ్గించినట్లయింది. మూడవ వన్డేలో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 304 పరుగులు చేసింది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో స్టీవ్ స్మిత్ 60 పరుగులు, గ్రీన్ 42 పరుగులు, అలెక్స్ క్యారీ 77 పరుగులు, మ్యాక్స్‌వెల్ 30 పరుగులు, హార్డీ 44 పరుగులు చేశారు. ఆ తర్వాత భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ ఓ దశలో 11 పరుగులకే 2 వికెట్లను కోల్పోయింది. అయితే ఆ సమయంలో క్రీజ్‌లోకి దిగిన ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ సూపర్ ఇన్నింగ్స్ ఆడాడు. 94 బంతుల్లోనే సెంచరీ కొట్టాడు. అతని ఇన్నింగ్స్‌లో 13 ఫోర్లు, 2 సిక్సర్లు ఉన్నాయి. అయితే వర్షం కారణంగా ఆట నిలిచిపోయింది. కానీ అప్పటికే డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఇంగ్లండ్ విక్టరీ ఖాయమైంది. 37.4 ఓవర్లలో 4 వికెట్లు నస్టానికి 254 పరుగులు చేసిన ఇంగ్లండ్ 46 పరుగుల తేడాతో విజయం సాధించింది. బ్రూక్స్ 110 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇంగ్లండ్ బ్యాటర్లలో విల్ జాక్స్ 84 పరుగులు, లివింగ్‌స్టోన్ 33 పరుగులు చేశారు.

# వాణిజ్యం

## 'మేకిన్ ఇండియా'కు పదేళ్లు..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:** భారత్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మేకిన్ ఇండియా కార్యక్రమం ప్రారంభించి పదేళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ఈ కార్యక్రమం అమలు కారణంగా విదేశాల నుంచి మొబైల్ దిగుమతులు 85శాతం తగ్గాయని వెల్లడించారు. దీంతో పాటు తయారీ ఉద్యోగాలు పుంజుకున్నాయని తెలిపారు. మేకిన్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించక ముందు అంటే 2024-15లో మొబైల్ దిగుమతులు రూ.48,609 కోట్లుగా ఉండేవి. 2023-24 నాటికి ఆ విలువ రూ.7,665 కోట్లకు తగ్గాయని కేంద్ర మంత్రి తెలిపారు. 2022-24 మధ్య కాలంలో తయారీ రంగంలో ఉద్యోగాలు 200శాతం పెరిగాయన్నారు. దేశంలో ఉన్న మొబైల్స్‌లో 99శాతం భారత్‌లో తయారు చేసినవే అని ఆయన అన్నారు. 2024లో నరేంద్ర మోడీ మేకిన్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశీయ తయారీరంగంలో ఇది విప్లవమైన మార్పుల్ని తీసుకొచ్చింది. ఆర్థిక వృద్ధిని బలోపేతం చేసింది. భారత్, గ్లోబల్ మాన్యుప్యాక్చరింగ్ హబ్‌గా అవతరించేందుకు మార్గాన్ని సుగమం చేసింది అని ఎక్స్ వేదికగా సుదీర్ఘ పోస్ట్ చేశారు. దేశీయంగా తయారీ రంగాన్ని మరింత వృద్ధి చేసేందుకు ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పిఎల్ఐ) పథకాన్ని మోడీ తీసుకొచ్చారు. దీంతో పాటు కీలక రంగాలన్నింటిలో అనేక సంస్కరణల్ని గత దశబ్ద కాలంలోనే ప్రవేశ పెట్టారని గోయల్ తెలిపారు. వ్యాపార రంగాన్ని మెరుగు పరచడంలో, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లను ఆకర్షించడంలో ప్రభుత్వం పురోగతి సాధించిందన్నారు. అంకుర సంస్థల్ని బలోపేతం చేసి, ఉపాధి అవకాశాలను సృష్టించిందని ఆయన కొనియాడారు. 2047 నాటికి వికసిత భారత్‌గా మారేందుకు మేకిన్ ఇండియా బలమైన పునాది వేసిందన్నారు.



## కెఆర్ఎన్ హీట్ ఎక్ఛేంజర్ నిమిషాల్లోనే సబ్‌స్క్రిప్షన్ పూర్తి

**ముంబై, సెప్టెంబర్ 25:** కెఆర్ఎన్ హీట్ ఎక్ఛేంజర్ అండ్ రిఫ్రిజిరేషన్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్‌కు వచ్చిన మొదటి రోజే అనూహ్య స్పందన లభించింది. బుధవారం ఉదయం దీని సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కాగా, కొన్ని నిమిషాల్లోనే పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. మార్కెట్ నుంచి రూ.342 కోట్లు సమీకరించేందుకు ఐపిఒకు రాగా, తొలిరోజు కొన్ని గంటల్లోనే దాదాపు 3.10 రెట్ల సబ్‌స్క్రిప్షన్ సొంతం చేసుకుంది. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటాలో 6.29 రెట్లు సబ్‌స్క్రిప్షన్‌ను అందుకోగా, రిటైల్ పోర్షన్‌లో 3.46 రెట్ల బిడ్లు వచ్చాయి. ఇష్యూలో భాగంగా 1,09,93,000 షేర్లను ఆఫర్ చేయగా, 3,40,48,105 షేర్లకు బిడ్లు నమోదయ్యాయి. ఐపిఒలో భాగంగా రూ.343 కోట్లు సమీకరించాలని కెఆర్ఎన్ హీట్ ఎక్ఛేంజర్ నిర్ణయించింది. ధరల శ్రేణిని రూ.209-220గా నిర్ణయించింది. సెప్టెంబర్ 25న ప్రారంభమైన ఐపిఒ సెప్టెంబర్ 27న ముగియనుంది. ఐపిఒలోభాగంగా 1,55,43,000 తాజా షేర్లను జారీ చేయనుంది. ఐపిఒ ద్వారా సమీకరించనున్న నిధుల్లో రూ.242.5 కోట్లను




రాజస్థాన్‌లోని నీమ్రానా, అల్వార్‌లో కొత్త తయారీ కేంద్రం కోసం ఉపయోగించనున్నట్లు కంపెనీ వివరించింది. మిగిలిన నిధుల్ని సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించనుంది. రాజస్థాన్‌కు చెందిన కెఆర్ఎన్ సంస్థ రిఫ్రిజిరేటర్లు, ఎసి కోసం హీట్ వెంటిలేషన్లను తయారు చేస్తుంది. హోలాని కన్సల్టెంట్స్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు.

## హ్యుండాయ్ ఐపిఒకు సెబి అనుమతి!

**ముంబై, సెప్టెంబరు 25:** దక్షిణ కొరియా వాహన దిగ్గజం హ్యుండాయ్ మోటార్ అనుబంధ సంస్థ హ్యుండాయ్ మోటార్ ఇండియా 3 బిలియన్ డాలర్ల పబ్లిక్ ఇష్యూ ప్రతిపాదనకు మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి అనుమతి ఇచ్చిందని సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. అక్టోబరులోనే ఈ మెగా ఇష్యూ ఉండొచ్చని సమాచారం. 2022లో నమోదైన ఎల్ఐసి 2.7 బిలియన్ డాలర్ల ఇష్యూ ఇప్పటి వరకు దేశీయంగా అతిపెద్ద ఐపిఒగా ఉండగా, హ్యుండాయ్ ఇకపై అతిపెద్ద ఐపిఒగా నిలవనుంది. ఈ ఇష్యూ కోసం హ్యుండాయ్ మోటార్ ఇండియా విలువను 18-20 బిలియన్ డాలర్లుగా పరిగణించనున్నారు. హ్యుండాయ్ ఐపిఒ మొత్తం ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిలో జరగనుంది. ఐపిఒలో భాగంగా 142,197,700 ఈక్విటీ షేర్లను విక్రయించనున్నారు. ఫ్రెష్ షేర్ల జారీ ఉండదు. 1996లో భారత్‌లో కార్యకలాపాలు మొదలుపెట్టిన ఈ సంస్థ, ప్రస్తుతం 13 మోడళ్లను విక్రయిస్తోంది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత స్టాక్ మార్కెట్లలోకి వస్తున్న తొలి వాహన కంపెనీ కూడా ఇదే అవుతుంది. 2003లో జపాన్ వాహన దిగ్గజం మారుతి సుజుకి ఎక్స్ఛేంజీల్లో నమోదైన విషయం విదితమే. ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ ఐపిఒకు సెబి ఆమోదం తెలిపినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నారు. ఈ ఐపిఒ ద్వారా రూ.10,414 కోట్లు సమీకరించాలని స్విగ్గీ భావిస్తోంది. ఇందులో రూ.3,750 కోట్లు తాజా షేర్ల జారీ ద్వారా, రూ.6,664 కోట్లు ఆఫర్ సేల్ పద్ధతిన విక్రయించనున్నారు. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.750 కోట్లు సమీకరించాలని చూస్తోంది. ఏప్రిల్ 30న కాన్ఫిడెన్షియల్ మార్గం ద్వారా సెబికి ముసాయిదా పత్రాలను సమర్పించిన విషయం విదితమే.





## తేలిక వాణిజ్య వాహన విభాగంలోకి యూలర్ మోటార్స్

**ముంబై, సెప్టెంబర్ 25:** ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ యూలర్ మోటార్స్ బుధవారం బహుళ అవసరాలకు ఉపయోగపడే రెండు ఎలక్ట్రిక్ ఫోర్-వీలర్లతో తేలికపాటి వాణిజ్య వాహనాల విభాగంలోకి ప్రవేశించింది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లను విక్రయిస్తున్న సంస్థ, ఇంటర్/ఇంట్రా సిటీ అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన రెండు స్టార్మ్ ఎలక్ట్రిక్ వాహనాలను పరిచయం చేసింది. కంపెనీ ఎలక్ట్రిక్ చిన్న వాణిజ్య వాహనాల సెగ్మెంట్ వాటాను ఎలక్ట్రిక్ త్రీ-వీలర్ విభాగంలో ఉన్నటువంటి మార్కెట్ వాటాకు సమానంగా తీసుకెళ్లాలని యోచిస్తోందని యూలర్ మోటార్స్ సిఇఒ సౌరవ్ కుమార్ తెలిపారు. యూలర్ సంస్థ ఈ రెండు కొత్త మోడళ్లను ఢిల్లీ, చెన్నై, ముంబై, హైదరాబాద్ వంటి ఏడు ప్రధాన నగరాల్లో మొదట పరిచయం చేయనుందని, ఆ తర్వాత ప్రస్తుతం కార్యకలాపాలు నిర్వహిస్తోన్న అనేక ఇతర నగరాల్లో ఈ వాహన ఉత్పత్తులను ప్రవేశపెడతామని సౌరవ్ కుమార్‌తెలిపారు. యూలర్ సంస్థ ప్రస్తుతం కంపెనీ యజమాన్యంలోని, ఫ్రాంచైజీ డీలర్ షిప్‌ల కలయికతో దాదాపు 48టచ్ పాయింట్లను నిర్వహిస్తోంది. రూ.8.99 లక్షల ఎక్స్‌షోరూం ధరతో వస్తున్న స్టార్మ్ 'ఇవి' 1,250 కిలోల పేలోడ్ సామర్థ్యంతో ఒక్కసారి ఛార్జ్ చేస్తే దాదాపు 140 కి.మీ. ప్రయాణిస్తుంది.



## నయా బిజినెస్‌లోకి అదానీ గ్రూప్..


**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:** అదానీ గ్రూప్ వ్యవస్థాపకుడు గౌతమ్ అదానీ దేశంలోని అనేక విమానాశ్రయాలను కొనుగోలు చేసి వాటిని నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ రంగంఒ ఇప్పటికే పెద్ద ఆగడిగా అవతరించిన ఆయన ఇతర దేశాల్లోని విమానాశ్రయాల నిర్వహణకు వెళ్లగా బెడిసికొట్టిన విషయం విదితమే. ఈ క్రమంలో విమానయాన రంగంలో మరింతగా వ్యాపారాన్ని విస్తరించేందుకు చర్చలు ప్రారంభించారు. ఈ క్రమంలో తన విమానయాన పరిశ్రమలో తన సేవా సామర్థ్యాలను పెంచుకోవడానికి అదానీ గ్రూప్ కొత్త కూటమిని ఏర్పాటుచేయడానికి బొంబార్డియర్ సిఇఒ ఎరిక్ మార్టెల్‌తో ఒక ప్రధాన సమావేశాన్ని నిర్వహించింది. ఎయిర్‌క్రాఫ్ట్ సర్వీసులు, ఎంఆర్ఒ,డిఫెన్స్‌లో భాగస్వామ్యాన్ని చర్చించినట్లు అదానీ తన ట్విట్టర్ ఖాతాద్వారా వెల్లడించారు. ఏవియేషన్ కంపెనీ ప్రధాన వాటాదారుడు పుంజ్ లాయిడ్ గ్రూప్ లిక్విడేషన్‌లోకి వెళ్లడంతో గ్రూప్ గత సంవత్సరం నిర్వహణ మరమ్మత్తు ఓవర్‌హాల్ కంపెనీ ఎయిర్ వర్క్స్ ప్రతిపాదిత రూ.400 కోట్ల కొనుగోలును నిలిపివేసిన తర్వాత ఇది జరిగింది. దీని ఫలితంగా 2022లో అదానీ ప్రతిపాదించిన ఒప్పందం క్లోజ్ చేయలేకపోయింది. బొంబార్డియర్ కెనడా ప్రముఖ వ్యాపార జెట్ తయారీదారు. విమానాల ఉత్పత్తి, రక్షణలో ప్రత్యేకత కలిగిన వాణిజ్య సామ్రాజ్యం కలిగి ఉంది. బాంబార్డియర్ విమానాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న మిలిటరీలు, ప్రభుత్వాలు అలాగే సూపర్ ధనవంతులు ఉపయోగిస్తున్నారు. అదానీ గ్రూప్ కేవలం విమానాశ్రయ సేవలను మాత్రమే అందచేస్తుండగా, విమానాలకు కూడా అనుబంధ సేవలను అందించేందుకు సన్నాహాలు చేస్తోం ది.



వాస్తవానికి ఈ సేవల కోసం ప్రస్తుతం అన్ని విమా నయాన సంస్థలు విదేశీ కంపెనీలపై ప్రధానంగా ఆధార పడుతున్న విషయం విదితమే. ఈక్రమంలో ఎంఆర్ఒ సేవల్లో ఆత్మ నిర్భర భారత్‌సాధించడానికి ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా అదానీ గ్రూప్ వేగంగా అడుగులువేస్తోంది. ఎరిక్ మార్టెల్ గౌతమ్ అదానీ సమా వేశం భారతదేశ విమానయాన పరిశ్రమలో కీలక పరిణామంగా చెప్పుకోవచ్చు. విదేశీ ఎంఆర్ఒ సేవలపై ఆధారపడడాన్ని తగ్గించే లక్ష్యంతో, స్థానిక ఎంఆర్ఒ రంగాన్ని సృష్టించి ఆధిపత్యాన్ని సాధించాలని అదానీ ప్రయత్నిస్తోంది. వాస్తవానికి ఈ కూటమి ఏర్పాటు ఎయిర్‌లైన్ కార్యకలాపాలలో అదనపు ఖర్చులను తగ్గించడంలో తోడ్పడుతుందని తెలుస్తోంది. ఇది విజయవంతమైన విమానాల మెయింటెనెన్స్ అండ్ సర్వీస్ రంగంలో భారత్ కొత్త హబ్‌గా అవతరించడానికి చక్కటి అవకాశాలు లభిస్తాయని ఏవియేషన్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అదానీ గ్రూప్ అనుబంధ సంస్థ అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ భారతదేశ రక్షణ ఏరోస్పేస్ రంగాల్లో తన పాదముద్రను విస్తరిస్తూనే ఉంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబర్ 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలతో బుధవారం ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు, దాదాపు రోజంతా స్తబ్ధుగానే కదలాడాయి. ఆఖరి అరగంటలో బ్యాంకింగ్, పవర్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు సరికొత్త గరిష్టాల వద్ద ముగిశాయి. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి వంటి షేర్లు సూచీలకు అండగా నిలిచాయి. మంగళవారం నాటి ట్రేడింగ్‌లో సూచీలు సరికొత్త గరిష్టాలను అందుకున్నప్పటికీ, బుధవారం నాటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 85వేలు, నిఫ్టీ 26వేల ఎగువన ముగియడం విశేషం. ఇంట్రాడేలో 84,743.04 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరిన సూచి, చివరికి 255.83 పాయింట్లు పెరిగి 85,169.87 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 63.75 పాయింట్లు పెరిగి 26,004.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.60గా ఉంది. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టెక్‌మహీంద్రా, టాటామోటార్స్, టైటాన్ కంపెనీ, కోటాక్ మహీంద్రా బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.66 డాలర్లు వద్ద, బంగారం ఔన్సు 2681 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.